VISALAANDHRA Phone No 75301 ఉదయం *** Regd No H/VJ 47

విశాలాంధ్ర

704885

సంపుటి 26 సంచిక 193 | విజయవాడ 8—11—76 సోమవారం | 6 పేజీలు 30 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంట్లుద్వారా	పోస్టుద్వారా
నెల చందా	9_20	9_80
మూడు నెలలు	27_60	29_40
ఆరు నెలలు	55_20	58_80
సంవత్సరం	110_40	117_60

ఈ రేటు అడ్వాన్సుగా చందా చెల్లించినవారికి మాత్రమే వర్తించును

తైవాన్, చైనాల "శాంతిసంభాషణలు" వార్త: తైవాన్ ప్రభుత్వ తిరస్కృతి

తైపే, నవంబరు 7

అమెరికా విదేశాంగమంత్రి కిసింగర్ మధ్యవర్తిత్వం ద్వారా తైవాన్, చైనాలు శాంతి సంభాషణలు జరుపుతున్నాయన్న టోక్యో వార్తలను తైవాన్ ప్రభుత్వం ఖండించింది.

అమెరికా విదేశాంగవిధానంలో దీర్ఘకాలికలక్ష్యాలకు ప్రాధాన్యత

—అధ్యక్షుడుగా ఎన్నికైన జిమ్మీ కార్టర్ వివరణ

వాషింగ్టన్, నవంబరు 7

విదేశాంగ విధానంలో తాను ప్రథమంగా తీసుకొనే చర్య అమెరికా దీర్ఘకాలిక లక్ష్యాలను నిర్వచించడం అని అమెరికా అధ్యక్షుడుగా ఎన్నికైన జిమ్మీకార్టర్ అన్నారు.

అమెరికా న్యూస్ అండ్ వరల్డ్ రిపోర్టు కిచ్చిన యింటర్వ్యూలో యీ విషయం చెప్పారు.

పార్లమెంటులోని డెమొక్రటిక్, రిపబ్లికన్ నాయకులతోనూ, తన స్వంత సలహాదారులతోనూ, దౌత్య వ్యవహారాలలోని యితర నిపుణులతోనూ చర్చించి యీ నిర్వచనాలను రూపొందించగలనని ఆయన చెప్పారు.

అమెరికా 39 వ అధ్యక్షుడిగా వచ్చే జనవరి 20 న కార్టర్ పదవీ స్వీకారం చేయనున్నారు. విదేశాంగ విధానంలో ద్విముఖ దృక్పథాన్ని అవలంబించాలని అనుకొంటున్నానని ఆయన చెప్పారు.

"ఈ దేశంపట్ల మనకున్న ప్రత్యేక సక్తులు, యీదేశ ప్రజలసంక్షేమం_తర్వాతనే పార్టీల ప్రమేయాలు అన్న సత్యాన్ని నేనెన్నడూ మరువను." అని కార్టర్ చెప్పారు.

తన పరిపాలనా యంత్రాంగంలోని బాధ్యతాయుతమైన పదవుల్లో రిపబ్లికన్ పార్టీల వారిని నియమించాలని అనుకొంటున్నానని ఆయన వివరించారు.

డెమొక్రాట్ పార్టీ లక్ష్యాలను, కార్యక్రమాలను బలపరిచేవారు ప్రతిపక్షపార్టీల్లో అనేకమంది వుంటారన్న ఆశాభావంతో పార్లమెంటులోనూ, యితర వ్యాపారంలోవున్న రిపబ్లికన్ పార్టీల వారిని సంప్రతిస్తానని కార్టర్ చెప్పారు.

"సమూలమైన మార్పులు కావాలని మన ప్రజలు కోరుతున్నారని నేను అనుకోవడం లేదు. ప్రజలు అర్థం చేసుకొనే వివేకవంతమైన, బాధ్యతాయుతమైన, ఊహాత్మకమైన నైపుణ్యంగల కార్యక్రమాలను, మనం ఎదుర్కొంటూన్న తీవ్ర సాంఘిక, ఆర్థిక సమస్యలు శక్తివంతంగా పరిష్కరించే కార్యక్రమాలను వారు కోరుకొంటున్నారు.

ఆర్థిక సమస్యల తీవ్రత ఉన్నప్పటికీ తమ అధ్యక్ష పదవి స్వీకరించిన మొదటి వారాల్లో పార్లమెంటుతో ముసాయిదాతీర్మానాలను గుప్పించే అభిప్రాయం లేదని ఆయన సూచించారు.

మానవాళి పురోగతికి దేశాలమధ్య సహకారం

కేవల్ సింగ్ ప్రసంగం

వాషింగ్టన్, నవంబరు 6

మానవాళి పురోగతికి, మనగడకు చిన్న, పెద్ద దేశాలన్నీసహా అన్ని దేశాలమధ్య సహకారం అవసరమని భారత రాయబారి శ్రీ కేవల్‌సింగ్ నేడు చెప్పారు.

సాంఘిక అధ్యయనాల వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు. ఈ సదస్సులో పాల్గొన్నవారికి నేడు విందు చేశారు.

సద్భావ వాతావరణం-భారత్ - అమెరికా సంబంధాలు అనేఅంశంపై నేడుదయంగోష్ఠి జరిగింది. భారత రాయబార కార్యాలయ సహకారంతో ఈ గోష్ఠి జరిగింది.

వర్గీకృత నాగరికత, సంస్కృతులపట్ల తమకున్న దృక్పథంలో అధికాధికంగాలోటుపాట్లు కనపడుతున్నాయన్న అభిప్రాయాన్ని విద్యావేత్తలు రోజు రోజుకు గుర్తిస్తున్నారన్నారు.

ఆసియా సంస్కృతిని గురించి అమెరికా యువకులలో అవగాహనను పెంపొందించేందుకు అమెరికాలోని భారత పార్శ్వ గ్రంథాలను నవరించి వలసిన అవసరాలతో వుందని న్యూయార్క్‌లోని ఆసియా సొసైటీ వెలిబుచ్చిన అభిప్రాయాన్ని ఆయన ప్రస్తావించారు.

భారత ప్రజల ప్రాముఖ్య చర్యలవెనుక గల కారణాలను అవగాహన చేసుకునేందుకు ప్రయత్నించవలసిందిగా ప్రొఫెసర్ నార్మన్‌ఫాల్మర్ విజ్ఞప్తి చేశారు.

ఈ నెల 28న విజయవాడలో ప్రప్రథమంగా చలనచిత్రాలకు అవార్డు ప్రదానం: మంత్రి శ్రీ రంగారెడ్డి వెల్లడి

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, నవంబరు 7

1975 సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వ బహుమతులు పొందిన చలనచిత్రాలకు అవార్డు ప్రదానోత్సవం ఈ నెల 28 న విజయవాడలో జరుగుతుంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తమతెలుగు చిత్రాల ప్రోత్సాహార్థం 1964 లో ప్రవేశపెట్టిన పథకం మేరకు ఏటేటా జరిగే ఈ అవార్డు ప్రదానోత్సవం ఈసారి రాజధాని హైదరాబాద్‌లో కాక ప్రప్రథమంగా విజయవాడలో జరుగుతుంది.

విజయవాడ మున్సిపల్ స్టేడియంలో జరిగే ఈ ఉత్సవాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు అధ్యక్షత వహిస్తారు. గవర్నర్ శ్రీ ఆర్. డి. బండారే బహుమతి ప్రదానం చేస్తారు.

రాష్ట్ర సమాచారశాఖ మంత్రి శ్రీ విడతల రంగారెడ్డి నేడొక పత్రికా గోష్ఠిలో పై విషయాలు తెలియజేశారు.

1975 లో ఉత్తమ కథాచిత్రంగా జీవన జ్యోతి, రెండవదిగా ముత్యాలముగ్గు, మూడవ చిత్రంగా స్వర్గం - నరకం ఎన్నికైనట్లు యిదివరకే ప్రకటింపబడిన విషయం పాఠకులకు విదితమే.

ఉత్తమ కథకు జీవనజ్యోతి కథా రచయిత, రెండవ బహుమతి మాపూరి గంగ రచయిత్రికి వచ్చాయి.

చిత్రనిర్మాణంపై డిసెంబర్‌లో సెమినార్

సామాజిక ప్రయోజనంకల ప్రయోగాత్మక, ప్రమాణాలతోకూడిన చలనచిత్రాల నిర్మాణానికి ప్రభుత్వ ప్రోత్సాహం విషయమై అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబు చెపుతూ ఇందుకై సబ్సిడీ, రుణపథకంలో చేయదగు మార్పులతోబాటు యితర విషయాలను చర్చించేందుకు డిసెంబర్‌లో సెమినార్ నిర్వహిస్తామన్నారు.

ఇటీవలే ఎగ్జిబిషన్లలో రామానాయుడు సోదరులకు స్టూడియో నిమిత్తం స్థలం కేటాయింపు జరిగినట్లు శ్రీ రంగారెడ్డి చెప్పారు.

గోష్ఠికి సమాచారశాఖ డైరెక్టర్ శ్రీమతి శ్రీ రాజ్యం సిన్హా హాజరయ్యారు.

ఫిలిం సొసైటీలకు పన్ను మినహాయింపు ?

ప్రయోగాత్మక చిత్రాల ప్రదర్శనకు సభ్యులకు మాత్రమే ప్రవేశమిస్తూ నిర్వహించబడుతున్న రిజిస్టర్డు ఫిలిం సొసైటీలకు పన్ను మినహాయింపు రద్దు విషయం రాష్ట్ర ప్రభుత్వ పరిశీలనలో వుందని మంత్రి వెల్లడించారు.

వ్యవసాయ వస్తు బోర్డు పరిశోధనలు

కొచ్చిన్, నవంబర్ 7

ప్రస్తుతం వ్యవసాయ వస్తువులబోర్డు నిర్వహిస్తున్న టీ, కాఫీ, రబ్బరు, యాలకులకు సంబంధించిన పరిశోధనా కార్యక్రమాలను వాణిజ్యమంత్రిత్వ శాఖనుండి భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలికి బదిలీ చేయాలనే వ్యవసాయ జాతీయ కమిషన్ సిఫార్సులను ఇక్కడ జరిగిన సీనియర్ శాస్త్రవేత్తల అధికారుల సమావేశం ధృవీకరించింది.

20 తరుణ దేశాల్లో సమాచార్ విలేకరులు త్వరలో నియామకం

ఇండోర్, నవంబరు 7

సమీప భవిష్యత్‌లో సమాచార్ 20 వర్ధమాన దేశాలలో విలేకరులను నియమించాలని నిర్ణయించినట్లు రేడియో, సమాచార శాఖ మంత్రి శ్రీ వి. సి. శుక్ల నేడిక్కడ తెలియచేశారు. ఉజ్జయినికి బయలుదేరే ముందు ఇక్కడ విలేకరులతో హాట్లాడుతూ విలేకరులను నియమించే దేశాలను ప్రభుత్వంతో సంప్రదించి "సమాచార్ నిర్ణయించగలదని ఆయన అన్నారు.

అతిన దేశాలలో బహుళార్థసాధక సంస్థ సాధించిన ప్రగతిని గురించి ప్రశ్నించగా ప్రస్తుత బడ్జెట్ సెషన్ అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తర్వాత బహుళార్థసాధక సంస్థను సందర్శించిన అంతర్ - ప్రభుత్వ కమిటీ సమావేశం జరగవచ్చునని ఆయన అన్నారు.

అతిన దేశాలమధ్య వార్తల మార్పిడికిగాను టెలికమ్యూనికేషన్ వ్యవస్థను మెరుగుపర్చేందుకు సూచనలు చేయడానికి సాంకేతిక కమిటీని ఏర్పాటుచేసినట్లు చెప్పారు.

అతిన దేశాలలోని 22 వార్తాసంస్థలకు 'సమాచార్'తో ద్వైపాక్షిక సంబంధాలున్నాయని, మరికొన్ని వార్తాసంస్థలతో బహుళపక్ష సంబంధాలున్నాయని అన్నారు.

సాంకేతిక ఇబ్బందులకారణంగా హిందీ సర్వీస్ విషయంలో ఆశించిన మేరకు పురోగతి సాధించలేకపోయిందని అన్నారు.

అతిన దేశాలమధ్య వార్తల మార్పిడికిగాను టెలికమ్యూనికేషన్ వ్యవస్థను మెరుగుపర్చేందుకు సూచనలు చేయడానికి సాంకేతిక కమిటీ ఏర్పాటుచేసినట్లు చెప్పారు.

వర్షాభావంవల్ల ఉభయగోదావరుల్లో పరిపంటకు విశేషనష్టం

ఏలూరు, నవంబరు 7

ప్రస్తుత పంటల కాలంలో వర్షాభావం, నీటి సరఫరా కొరతల కారణంగా తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో మొత్తం లక్ష నన్నర ఎకరాల మేరకు పరిపంట పూర్తిగా నష్టమైనట్లు వ్యవసాయ శాఖ సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.

గోదావరి తూర్పు డెల్టాలో 2 లక్షల 30 వేల ఎకరాలను పూడ్చాయి. దవళేశ్వరం వద్ద ఆనకట్టకు గండిపడటం ఈ ప్రాంతంలో సంభవించిన నష్టానికి ప్రధాన కారణమని తెలుస్తున్నది.

ఆరుగాలం, గొర్రుకు బావుల సౌకర్యంగల సుమారు 80 వేల ఎకరాలు ఈ నష్టంనుంచి తప్పించుకో గలిగాయి.

గోదావరి తూర్పుకాల్వలనుంచి మొత్తం తొమ్మిది పంపుసెట్లద్వారా దాదాపు వెయ్యి క్యూసెక్కుల నీటిని సరఫరా చేయడంవల్ల మరో 30 వేల ఎకరాలు, కాల్వలనుంచి, బావులనుంచి, ఇతరత్రా విధానాలలో నీటిని తోడుకోగలిగిన రైతులు మరో 25 వేల ఎకరాలవరకు పూర్తిగా నష్టపోకుండా రక్షించారు.

ఇంత చేసినప్పటికి మిగిలిన లక్ష ఎకరాల మేరకు నీటి సరఫరా లేకపోవడం, వర్షాలు లేకపోవడం కారణంగా అక్కడ ఇంచుమించు పూర్తిగా నష్టపోయినట్టేనని తెలుస్తున్నది.

గోదావరి సెంట్రల్ డెల్టాలో 10 శాతం కంటే ఎక్కువనష్టం వుండదని కూడా తెలుస్తున్నది.

పశ్చిమ గోదావరిలో మొత్తం 6.5 లక్షల ఎకరాలు సాగుచేశారు. ఇందులో 2 లక్షల ఎకరాలు మెట్ట ప్రాంతంగా వుంది.

డెల్టా ప్రాంతంలో మొగల్తూరు సమితి ప్రాంతంలోని గోదావరి కాల్వలకు చివరి భాగానున్న సుమారు 15 వేల ఎకరాలలో నీటి కొరతవల్ల పరిపంట దెబ్బతినటం జరిగింది.

మెట్ట ప్రాంతంలో సుమారు లక్షన్నర ఎకరాలలో చెరువుల నీటివల్ల, గొట్టపు బావుల నీటివల్ల పంటలకు చెప్పుకోతగినంత నష్టం వాటిల్లలేదని చెబుతున్నారు. మిగిలిన 50 వేల ఎకరాలు పూర్తిగా నష్టపోయినట్లుగా కనబడుతుంది.

వర్షాభావంవల్ల ప్రధానంగా పొగాకుసాగు నిలిచిపోయాయి. ఈ జిల్లాలో కొంతభాగంలో ఇటీవల వర్షాలవల్ల కొంత మేరకు నాట్లు జరిగాయి.

త్వరలో అల్జీరియాలో పార్లమెంటరీ అధ్యక్ష ఎన్నికలు

అల్జీర్స్, నవంబరు 7

వచ్చే 2 మాసాలలో అల్జీరియాలో పార్లమెంటరీ, అధ్యక్ష ఎన్నికలు జరుగనున్నట్లు అధ్యక్షుడు బౌమెడిన్ గత రాత్రి యిక్కడ వెల్లడించారు.

దేశంలో చట్టబద్ధమైన పార్టీ "జాతీయ విముక్తి సంఘటన" జాతీయ సమావేశంలో ఆయన పై వివరణ చేశారు.

అధ్యక్ష ఎన్నికలలో పార్లమెంటానికి ఏకైక అభ్యర్థిగా పంకుటను ఆయనను ఎన్నుకుంది.

సామాన్య ప్రజలకందుబాటులో వైద్యసౌకర్యాలు

విజయవాడలో జనతా హాస్పిటల్ ప్రారంభోత్సవసభలో ప్రముఖుల ఉద్బోధ

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, నవంబర్ 7

సామాన్య ప్రజలకు వైద్య సౌకర్యం చౌకగా కలిగించే ఉన్నతాశయంతో నెలకొల్పబడిన 'జనతా హాస్పిటల్'కు నేటి ఉదయం ఇక్కడ ప్రారంభోత్సవం జరిగింది. ఇది దినదినాభివృద్ధి చెందాలని సభలో పలువురు ప్రముఖులు ఉద్ఘాటించారు.

సూర్యారావుపేటలోని ప్రకాశం రోడ్ - డోర్నకల్ మిషన్‌రోడ్ జంక్షన్‌లో నెలకొల్పబడిన ఈ జనతాహాస్పిటల్‌ను నేడు ఉదయం గుంటూరు మెడికల్ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ కె. రామచంద్రారెడ్డి ప్రారంభించారు. ప్రారంభోత్సవ సభకు డాక్టర్ పిన్నమనేని వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించగా, రాష్ట్ర కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ ముఖ్య అతిథిగా విచ్చేశారు.

డాక్టర్ పిన్నమనేని వెంకటేశ్వరరావు తమ తొలిపలుకులలో కేవలం ధనవంతులకే కాక, మామూలు ప్రజలకు అందుబాటులో వైద్యసౌకర్యం పుంచేఉన్నతాశయంతో ఈ హాస్పటల్‌ను ప్రారంభించడంవల్ల ముదావహం ప్రకటించారు. కేవలం వివిధ మందులు వ్రాసి యివ్వకుండా, జబ్బును అధ్యయనం చేసిన తర్వాతనే మందులు యివ్వాలని, ఆ విధమైన ప్రాథమిక ఆరుగుళం ఈ ఇరువురు యువ డాక్టర్లకుందని పేర్కొన్నారు. రోగులను పరీక్షించేడాక్టర్లకు ఓర్పు, నేర్పు చాలా అవసరం అని ఉద్బోధించారు.

హాస్పిటల్‌ను ప్రారంభించిన డాక్టర్ రామచంద్రారెడ్డి తమ ప్రారంభోపన్యాసంలో డాక్టర్లకు ఓర్పు, నేర్పు అవశ్యకతను వక్కాణిస్తూ, అదర్శ ప్రాయంగా ఈ హాస్పటల్‌ను నెలకొల్పినందుకు డాక్టర్లను అభినందించారు. వృత్తిరీత్యా అవసరమైన సమయాల్లో తాను చేతనైనంత సహాయం ఉచితంగా చేయగలనని హర్షధ్వానాల మధ్య ప్రకటించారు.

శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ ప్రసంగిస్తూ ఈ రోజులలో వైద్యం చాలా ఖరీదైపోయిందని, ప్రభుత్వ ఆస్పత్రులలో అవకతవకలవల్ల సామాన్య ప్రజలకు వైద్యం అందుబాటులో లేకుండా పోయిందని మంచి ఆశయాలతో నెలకొల్పబడిన ఈ జనతా హాస్పిటల్ దిన దినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

సభకు హాజరైన డాక్టర్ బి.వి.ఎల్.ఎన్. రాజు కూడా ఇరువురు డాక్టర్లు తమ ఆశయాలు సాధించేందుకు కృషి చేస్తారని శుభాకాంక్షలు తెలిపారు.

ప్రారంభంలో హాస్పిటల్‌ను నిర్వహిస్తున్న ఇరువురు డాక్టర్లలో ఒకరైన డాక్టర్ బి. వి. ఎన్. రాజు స్వాగతం పలుకగా, రెండవ డాక్టర్ శ్రీ రాంప్రసాద్ కృతజ్ఞతలు తెలియజేస్తూ ప్రజా సేవలో పరమావధిగా హాస్పిటల్ నెలకొల్పబడిందనీ, ఈ ఆశయ సాధనకు కృషి చేస్తామని వాగ్దానం చేశారు.

వివిధ రంగాలకు చెందిన పురప్రముఖులు ఈ హాస్పిటల్ ప్రారంభోత్సవానికి హాజరయ్యారు.

దేశంలో ఆర్థిక సాంఘిక విప్లవం

మంత్రి శంకర్ ఘోష్ వివరణ

బరోడా, నవంబర్ 7

మూడు పెద్ద ఆర్థిక, సాంఘిక విప్లవాలతో దేశం ముందుకు సాగుతున్నదని, అవి 5 వ ప్రణాళికకు పదిరూపం ఇవ్వడం, 20 అంశాల కార్యక్రమం అమలు, సంజయ్ గాంధీ 5 అంశాల కార్యక్రమాలని కేంద్ర ప్రణాళిక శాఖ స్టేట్‌మంత్రి శ్రీ శంకర్ ఘోష్ నేడిక్కడ అన్నారు.

బరోడా నిటి యూనిట్ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ 5 వ ప్రణాళిక పదిరూపం ఇవ్వడం అనేది నైతికంగా మరింత బలాన్ని చేకూర్చిందని ఆయన అన్నారు.

అత్యవసర పరిస్థితి ప్రకటించిన అనంతరం దేశంలో ద్రవ్యోల్బణాన్ని అరికట్టడం, అభివృద్ధిని వేగిరపరచడంద్వారా ఆర్థిక వ్యవస్థలో తగినంత కుదుపును సాధించడం జరిగిందని అన్నారు.

ప్రధాని 20 అంశాల కార్యక్రమం దేశ ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించిందని ఆయనన్నారు.

ఒక్క సంవత్సరంలోనే అభివృద్ధి రేటు 2.5 శాతం నుండి 4.5 శాతంవరకు పెరిగిందని, పారిశ్రామికాభివృద్ధి అదే కాలంలో 13 శాతంకు పెరిగిందని తెలిపారు.

సంజయ్‌గాంధి 5 అంశాల కార్యక్రమం యువకుల్లో నూతనోత్తేజాన్ని కలిగించిందని అన్నారు.

రాష్ట్రపతి రాజధాని రాక

న్యూఢిల్లీ, నవంబరు 7

లక్నోలో ఒక రోజు పర్యటన ముగించుకొన్న రాష్ట్రపతి పక్కద్దీన్ అలీ అహ్మద్ నేడు తిరిగి రాజధానికి చేరుకున్నారు.

అంతకు ముందు లక్నోలో ఉత్తర ప్రదేశ్ గవర్నర్ శ్రీ చెన్నారెడ్డి, ముఖ్యమంత్రి శ్రీ తివారీ ప్రభృతులు వీడ్కోలు చెప్పారు.

పరిశోధన, అభివృద్ధి సంస్థల మధ్య అధికతరసమన్వయం

న్యూఢిల్లీ, నవంబర్ 7

ప్రయోగశాల నుండి వ్యవసాయ క్షేత్రాలకు సాంకేతిక పరిజ్ఞానాన్ని సులభంగా తరలించేందుకు వీలుగా పరిశోధన అభివృద్ధి సంస్థల మధ్య అధికతర సమన్వయం అవశ్యకత ఎంతైనా వుందని వ్యవసాయ పరిశోధన డైరెక్టర్లు నొక్కి చెప్పారు.

భారత వ్యవసాయ, పరిశోధన మండలి డైరెక్టరు, సీనియర్ శాస్త్రవేత్తలు, అధికారులు కొచ్చిన్‌లో జరిగిన 3 రోజుల సమావేశంలో పాల్గొన్నారు.

వివిధసామాజికార్థిక, వ్యవసాయార్థికపరిస్థితుల క్రింద ప్రయోగశాల నుండి, పొలాలకు సాంకేతిక పరిజ్ఞానాన్ని బదిలీ చేయడంలో ఎదురవుతున్న ప్రధాన అడ్డంకులను గుర్తించేందుబాను ఈ మండలి అఖిల భారత సమన్వయ కార్యక్రమాన్ని ప్రారంభించాలని సమావేశం సిఫార్సు చేసింది.

ఈలాంటి విశ్లేషణవల్ల పొలాలకు సత్వరంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని బదిలీ చేయడానికి వీలవుతుంది. అంతేగాక, అభివృద్ధి ఏజెన్సీలకు మరింత నిర్దిష్ట సలహాను ఇవ్వడానికి పరిశోధన సంస్థలకు, వ్యవసాయ యూనివర్శిటీలకు వీలు కలుగుతుందని వారు పేర్కొన్నారు.

సున్న ముగిసిన ఈ సమావేశానికి మండలి డైరెక్టర్ జనరల్ శ్రీస్వామినాథన్ అధ్యక్షతవహించారు.

చైనా క్రీడాకారులకు ఆసియా షటిల్ బాడ్మింటన్ ఛాంపియన్‌షిప్

(మా ప్రత్యేక విలేకరి)

హైదరాబాద్, నవంబర్ 7

నాల్గవ ఆసియా షటిల్ బాడ్మింటన్ పోటీలలో పురుషుల, స్త్రీల వ్యక్తిగత ఛాంపియన్‌ను నేడిక్కడ చైనా సాధించింది.

చైనా నేడు బాలుర, బాలికల ఛాంపియన్‌షిప్‌ను కూడా సాధించింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో కూడా విజయం సాధించింది.

మొట్టమొదటి సారిగా అంతర్జాతీయస్థాయి పోటీలలో పాల్గొంటున్న చైనా వ్యక్తిగత ఛాంపియన్‌షిప్‌లో సంపూర్ణ ఆధిక్యతను చూపించి, షటిల్ క్రీడాభిమానులకు దిగ్భ్రాంతి కలిగించింది.

పురుషుల సింగిల్స్ ఫైనల్సులో చైనాకు చెందిన హోలియాంగ్, ఇండోనేషియాకు చెందిన లోసికింగ్ లా మాత్రం 45 నిమిషాల సేపు జరిగిన పోటీ వర్ణనాతీతం. మొదటి గేమ్‌లో విజృంభించిన కింగ్ చిట్టచివరి పాయింట్‌లో చేసిన పొరపాటు ఫలితంగా 16.17 స్కోరుతో ఓడిపోయారు. రెండవ గేమ్‌లో చాంగ్ పూర్తి ఆధిక్యతను చూపిస్తూ ఒక్క పోటీలో కూడా పొరపాటు చేయలేదు. కింగ్ పదేపదే 'బాట్' చేస్తూ తన ప్రత్యేక షాట్‌లోకూడా విఫలమయ్యారు. చాంగ్ 15-9 స్కోరుతో గెలిచి ఆసియా బాడ్మింటన్ ఛాంపియన్ షిప్‌ను సాధించుకొన్నారు.

స్త్రీల ఫైనల్స్‌లో ఇద్దరూ చైనావారు కావడంతో నిరాసక్తిగా జరిగింది.

డబుల్స్‌లో ఆడవలసిన లియాంగ్‌చియాకు వీనియా గట్టి పోటీ ఇవ్వలేదు. సియా 11_6. 11_6 స్కోరుతో ఆసియా స్త్రీల ఛాంపియన్ షిప్‌ను సాధించింది.

బాలుర సింగిల్స్ ఫైనల్స్‌లో చైనాకు చెందిన చిట్‌లుంగ్ 15_2, 15_7 స్కోరుతో ఇండోనేషియాకు చెందిన రూడీడిన్ డింగ్‌ను సునాయాసంగా ఓడించారు.

మహిళల డబుల్స్‌లో ఇండోనేషియాకు చెందిన థేరీనియా, రజీనాలు చైనాకు చెందిన లియాంగ్‌చిన్ - చియా, హోసిలింగ్‌లను 13_18, 18_17, 15_6 స్కోరుతో ఓడించారు. ఈ పోటీ గంటకు పైగా ప్రతి నిముషం ఎంతో ఆసక్తి కలుగజేస్తూ జరిగింది. రెండవ గేమ్ నేడు జరిగిన అన్ని పోటీలకల్లా గొప్పదని చెప్పవచ్చు.

పురుషుల డబుల్స్‌లో చైనా వాన్-ఓవర్ ఇవ్వడంతో ఇండోనేషియాకు చెందిన జున్-జున్, అడ్‌చంద్రలు ఛాంపియన్‌షిప్ సాధించారు.

కేంద్ర క్రీడల డిప్యూటీ శాఖ మంత్రి అరవిందనీతం బహుమతులు అందజేశారు.

ఆహ్వాన సంఘ అధ్యక్షులు శ్రీ జి. రాజారాం స్వాగతం పలికారు.

ఆసియా బాడ్మింటన్‌షిప్ ఫెడరేషన్ పోటీలను నిర్వహించిన, ప్రోత్సహించిన ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అభినందనలు అందజేసింది.

తొలి వార్తలు

హైదరాబాద్, నవంబరు 7

ఇక్కడ జరుగుతున్న నాల్గవ ఆసియా బ్యాడ్‌మింటన్ కాన్‌ఫెడరేషన్ ఛాంపియన్‌షిప్ పోటీలలో చైనా మూడు ఓపెన్ ఈవెంట్స్‌లోనూ, ఇండోనేషియా ఒక ఓపెన్ ఈవెంట్‌లోనూ విజయంసాధించాయి.

చైనాకు చెందిన 16 సంవత్సరాల బాలిక జూనియర్ బాలికల సింగిల్స్ ఫైనల్స్‌లో చైనాకు చెందిన హెన్ యి - పింగను 11_9. 11_8, స్కోరుతో ఓడించి కృష్ణలాల్ కప్‌ను గెలుచుకున్నారు.

జూనియర్ బాలికల డబుల్స్ ఫైనల్‌లో చైనాకు చెందిన లీటింగ్‌ఇన్-హానయిపింగ్‌లు ఇండోనేషియాకు చెందిన జూనిన్, ఆగాటి నేలను 15_5, 15_6 స్కోరుతో ఓడించి ఫిలిప్పైన్స్ బ్యాడ్‌మింటన్ అసోసియేషన్ కప్‌ను గెల్చుకున్నారు.

మిక్స్‌డ్ డబుల్స్ ఫైనల్స్‌లో చైనాకు చెందిన హాసుయ్‌లింగ్, హింగ్‌కె సియాంగ్‌లు జపాన్‌కు చెందిన అమ్సుకో, షోషిటోగోలను 15_12, 15_12 స్కోరుతో ఓడించి అమృత దేవన్ కప్‌ను గెల్చుకున్నారు.

జూనియర్ బాయస్ డబుల్స్‌లో ఇండోనేషియాకు చెందిన బాలి ఎర్రతో, రుడిదేంగ్‌లు థాయ్‌లాండ్‌కు చెందిన యస్.యస్. పినుదేబైకుల్, యస్. బైస్‌పోరశ్మిలను 8_15, 15_11, 15_13 స్కోరుతో ఓడించారు.

1971 లో జరిగిన బ్యాడ్ మింటన్ పోటీలలో మూడు ఈవెంట్స్‌లో ఇండోనేషియా గెలుపొందింది. షటిల్‌లో అగ్రస్థానంలో వున్న ఇండోనేషియా స్థానాన్ని ఈ పోటీలలో వ్యత్యాసమంగా పాల్గొంటున్న చైనా నేడు పొందింది.

అధికార స్థాయిలో ప్రపంచ బ్యాడ్ మింటన్ పోటీలు

ప్రపంచ బ్యాడ్ మింటన్ పోటీలను అధికారయుతంగా నిర్వహించాలని నిర్ణయించినట్లు ఆసియా బ్యాడ్‌మింటన్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు శ్రీ యస్.ఆర్. చెడ్డ నేడిక్కడ ప్రకటించారు.

1977లో పోటీలు జరుగుతాయని ఆయన ప్రకటించారు.

వ్యక్తిగత ఛాంపియన్ షిప్‌లను అధికార స్థాయిలో షటిల్ పోటీలను నిర్వహించటం ఇదే ప్రథమం కాగలదు.

అంతర్జాతీయ బ్యాడ్ మింటన్ సమావేశమై తీసుకున్న నిర్ణయాలను శ్రీ చెడ్డ నేటి ఉదయం పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రకటించారు.

కంప్యూటర్‌ద్వారా వన మూలికల పరిశోధన

న్యూఢిల్లీ, నవంబరు 7

ఇకనుండి ఔషధ ప్రాశస్త్యం కల, వాసన వేసే మొక్కలపై పరిశోధన జరిపే వారికి కంప్యూటర్ సహాయ పడుతుంది. వారికి కావలసిన అన్ని వివరాలు ఈ కంప్యూటర్ అందచేస్తుంది.

మూలికలపై పరిశోధనలు జరిపే వారికి ముఖ్యంగా ఆయుర్వేద, యునాని పద్ధతుల్లో జరిపే వారికి ప్రపంచమంతటా సేకరించిన ఔషధ ప్రాశస్త్యం కల వాసనలు ఇచ్చే మొక్కలకు సంబంధించిన సమాచారం అభిస్తుంది.

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్

నవలల పోటీ

తెలుగు వారి సమకాలీన జీవితాన్ని, అందులో వస్తున్నమార్పులను ప్రతిబింబించే నవలా రచనను ప్రోత్సహించే లక్ష్యంతో యీ పోటీలను నిర్వహిస్తున్నాము.

గ్రామీణ, పట్టణ పీడిత ప్రజల జీవితంలో ఆర్థిక, సామాజిక, రాజకీయ, సాంస్కృతిక రంగాల్లో వస్తున్నమార్పులు, అవి కలిగిస్తున్న ప్రభావాలు కథా వస్తువుగా వుండాలి. ఆశావహమైన భవిష్యత్తుకై అర్రులు చాస్తున్న శ్రామిక, మధ్యతరగతివర్గాల ఆకాంక్షలు, ఆలోచనలు, ఆరాటాలను కళాత్మకంగా ప్రతిబింబించే నవలలను ఆహ్వానిస్తున్నాము.

నవలలు మాకు 31 మార్చి 1977 లోగా చేరాలి, ఫలితాలను 1 మే 1977 న ప్రకటిస్తాము.

మొదటి బహుమతి	రు. 4000/-
రెండవ బహుమతి	3000/-
మూడవ బహుమతి	2000/-

నిబంధనలు

1. అరటాపు సైజులో, ప్రాతప్రతి 250 పేజీలకు తగ్గకుండా, 300 పేజీలకు మించకుండా వుండాలి.
2. కాగితానికి ఒకే పైపున, కనీసం ఒక అంగుళం మార్జిను విడిచి స్పష్టంగా నీరాతో రాసిగాని, టైపుచేసిగాని పంపాలి.
3. విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ నవలల పోటీకి అని కవరుపై రాసి సంపాదకుడు, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, చంద్రం బిల్డింగ్స్ విజయవాడ_520004 చిరునామాకు పంపాలి.
4. అనువాదమూ, అనుసరణకాదని, అముద్రిత స్వతంత్ర రచన అని ప్రాథమికంగా తెలియజెయ్యాలి.
5. ప్రచురణకు ఏ కలంపేరు ఉపయోగించినా తమ అసలు పూర్తి పేరు చిరునామా, విధిగా రాయాలి.
6. బహుమతి పొందిన నవలలు తిరిగి పంపడానికి తగు పోస్టేజి జతపర్చాలి.
7. నవల వ్యావహారిక భాషలోనే ఉండాలి.
8. బహుమతుల నిర్ణయంలో జడ్జీలుగా నియమించబడినవారిదే తుది తీర్పు.
9. నీదిని గురించి ఏ విధమైన ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు
10. బహుమతి పొందిన నవలలను ఎడిట్ చేసే హక్కు మాకు ఉంటుంది.
11. బహుమతి పొందిన నవలలపై అయ సంవత్సరాలవరకు మాకు ప్రచురణ హక్కులుంటాయి.

మే నేజరు,

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్.

నవంబరు 15 వరకు

సాహిత్యవారోత్సవం కొనసాగింపు

రాష్ట్ర కమ్యూనిస్టుసమితి కార్యదర్శి

కామ్రేడ్ తమ్మారెడ్డిసత్యనారాయణవిజ్ఞప్తి

కామ్రేడ్స్ !

నవంబరు 1 వ తేదీ నుండి సాహిత్య వారోత్సవం ప్రారంభం కావాలని చేసిన విజ్ఞప

గ్రంథ సమీక్ష

సిద్ధార్థుడు, ఎందుకు పరివ్రాజకుడైనాడు

అంగ్లమూలం - డా॥ అంబేద్కర్
అనువాదం - బి. హెచ్. తిరుపతి
వెల 1-50
డా॥ అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ, 22, అంబేద్కర్‌నగర్, హైదరాబాద్- 500287.

గౌతమ సిద్ధార్థుడు సన్యసించటానికి గల కారణాలను అత్యధిక బౌద్ధగ్రంథాలు ఒక కథగా ఇలా చెబుతుంటాయి.

ఒక మృత శరీరాన్ని, రోగగ్రస్తుణ్ణి వృద్ధుణ్ణి, పిమ్మట ఒక పరివ్రాజకుణ్ణి చూచినమీదట గౌతముడు సన్యాసించాడనే, ఆ కథ. ఈ వర్ణనలో కొంతఅతిశయోక్తి నాటకీయత ఉండవచ్చు. కాని ఒక మౌలికాంశం ఉంది. అదేమనగా, గౌతముని విరక్తికి ప్రాథమిక కారణం వైయక్తికం. దుఃఖభరితమయిన జీవిత పరిసరాలనుండి విముక్తి ఉన్నదా ?లేదా ? ఈ సమస్య ఆనాడు వేలసంఖ్యలో చింతనాశీలురను బాధించిన సమస్య.

గౌతముని ప్రత్యేకత ఏమిటి వైయక్తికమయిన దుఃఖనివారణ. మార్గాన్వేషణలో చాలా దూరం ప్రయాణించాడు. కఠిన తపస్సు చేశాడు. ప్రాణాపాయస్థుడయినాడు. సుజాత యిచ్చిన పాలుతాగి జీవించాడు.

దాంతో సాంప్రదాయ మార్గంపై ఆతనికి విరక్తి కలిగింది. దుఃఖం వైయక్తికం మాత్రమే కాదని, ప్రధానంగా సాంఘికమని గుర్తించాడు. ఈ గుర్తింపే ఇతర ఉపనిషత్కర్తల నుండి బుద్ధుని వేరుచేసి, ఒక నూతన పథనిర్దేశకునిగా రూపొందించింది. పిమ్మట కార్యకారణ ప్రతిపాదితమైన ప్రతీత్య సముత్పాద వాదాన్ని, తదితర తాత్వికాంశాలను రూపొందించాడు.

వైయక్తిక పార్శ్వం వల్ల విరక్తితో ప్రారంభమైన గౌతముడు, సంబుద్ధుడై నాడు లోకంలో అందరికీ మోక్షం పంచిన తర్వాతనే తనకు మోక్షమన్నాడు. బహుజనహితాయ, బహుజన సుఖాయ అను నది నాటినుండి బౌద్ధుల నినాదం బయ్యింది.

ఈ క్రమంలో చూచినట్లయితే బుద్ధుని పరివ్రాజకత్వానికి, సాంప్రదాయంగా బౌద్ధ గ్రంథాలు చెప్పేకారణం సహేతుకంగానే కనిపిస్తుంది. సరిగ్గా మృత శరీరాన్ని చూసేనె విరక్తికలిగింది, 28 సంవత్సరాల వరకు మృత శరీరం చూచకుండానే ఉన్నాడా అను ప్రశ్నలు రానక్కరలేదు.

అంతకుముందు అనేక మృత శరీరాలు తప్పకుండా సేవుంటాయి. కాని అప్పటికి,28వ ఏట, అతని మనస్సు, అనేకానేక కారణాల వలన విరక్తివైపు మళ్ళుతూ సాగింది అప్పుడే మృత శరీర సందర్శన, అకస్మాత్తు కారణం అయి ఉండవచ్చు.

ఈ అనేకానేక కారణాలేవో ఇక్కడ చర్చించనక్కరలేదు. శాక్యగణ జీవితంలోని సమస్యలూ ఉన్నవి, ధనిక కుటుంబాల ఏలాస జీవితంపట్ల ఏహ్యభావమూ ఉన్నది. శుద్ధోదన అంతఃపురంలో జరిగిన అనేక ఘటనలూ కావచ్చు. శుద్ధోదనుడు, అనేక మంది ఉప భార్యలతో, ఒంటరాడే సాధారణ గణపతి.

దీనస్థితిమీద విరక్తి, గౌతముని పరివ్రాజకత్వంలోకి నెట్టిందని భావించడంలో అసందర్భమేమీలేదు.

కాగా డాక్టర్ అంబేద్కర్‌గారు మరొక కారణం చెబుతున్నారు. శాక్యులు, కోలియులు నీటి పంచాయితీ తగాదా పెరిగి,యుద్ధం వరకు రాగా, యుద్ధానికి విముఖుడైన గౌతముడు. తనకుతాత్కాలికంగా, దేశాంతర జీవితం, పరివ్రాజకత్వం వరించాడు అని.

మూడవరకుకు ఈ కథను ఆమోదించినా, ఒక్కసారిగా గౌతమునికి యుద్ధవిముఖత్వం ఏలకలుగవలెను. అందుకేదో పూర్వరంగం, బలీయమైనవి ఉండవలెగదా !

శాక్యకోలియుల ఘర్షణ గాథలన్ని బౌద్ధ గ్రంథాలలోనూ ఉన్నది. కాని అది ఎప్పుడు జరిగిందనేదే సమస్య.

గౌతముడు, బుద్ధుడై మహా ప్రవక్తగా దేశాటనచేస్తుండగా, ఈ ఘర్షణ జరిగినట్లు, ఆ వార్త విని బుద్ధుడు ఆ ప్రాంతానికి వెళ్ళి ఉభయ సేనలమధ్య నిలిచి ముందు తనపై దాణం వేసి వంచి ఆ పిమ్మట యుద్ధం చేయండి అని చెప్పినట్లు అప్పటికే ప్రసిద్ధతగా ప్రసిద్ధుడయిన గౌతమునిపై దాణంవేయలేక శాక్యులు యుద్ధం విరమించినట్లు అత్యధిక బౌద్ధ గ్రంథాలు తెలియచేస్తున్నాయి

ఇందులోనూ కొంత నాటకీయ కల్పన ఉండవచ్చు. కాని బుద్ధుడు ప్రవక్తగా రూపొందిన మీదట ఈ ఘర్షణ జరగగా, తన శక్తి యుక్తులన్నిటినీ వినియోగించి బుద్ధుడు ఆ ఘర్షణను నివారించాడనేది సారాంశం. బుద్ధుడు దాదాపు అవసాన దశలో ఉండగా జరిగిన ఘటన యిది.

లిచ్ఛావీలపై అజాత శత్రువు దండయాత్రను బుద్ధుడు నివారించలేక పోయాడు. దాంతో విరక్తి చెంది, రాజగ్రిహాన్ని వదలి, ఉత్తర ప్రదేశ్‌లో సంచరిస్తుండగా ఈ ఘర్షణ వార్త వచ్చింది. బుద్ధుని జీవితంలో రెండు తెగలమధ్య వాయుధ ఘర్షణను నివారించ గలిగిన ఉదంతం ఇది ఒక్కటే.

కనుక ఈ ఘటనను, బుద్ధుని 28 వ ఏటికి, సాగదీసి, ఒక కొత్త వ్యాఖ్యను, చేయటం సమంజసమూ కాదు,సహేతుకమూ కాదు.

బౌద్ధ మతంపట్ల డాక్టర్ అంబేద్కర్ అభిమానం జగద్విదితం. తన అనుచరులందరిలో, అంబేద్కర్ బౌద్ధ మతాన్ని స్వీకరించారు. కులవిభేదాలను నిశ్శేషంగా నిరాకరించే మతం అదొక్కటే అని అంబేద్కర్‌గారి అవగాహన సత్యసదే.

కాగా ఎంత చేసినా బౌద్ధమూ ఒక మతమే.కాలక్రమేణాబుద్ధుని మరణానంతరం అది ఎంతో పతనమైంది. తాత్వికంగా, దిగజారింది. ఈదిగజారుడుకుమీకాలుబుద్ధునికాలం లోనే, ఆయన బోధలలోనే ఉన్నాయి.

వైయక్తిక పార్శ్వంతో ప్రారంభమైన దుఃఖనివారణ అన్వేషణ, బుద్ధుని క్రమంగా సాంఘిక పార్శ్వంవైపు మళ్ళించింది. ఆ పార్శ్వం వైపు కొంతసాగి, సాగి తిరిగి నిర్వాణ భావంలో బుద్ధుడు వైయక్తిక మోక్ష మార్గంవైపు పునడిడాడు.చక్రాకారంలో సడిచిన ఈ యాత్రి గౌతముని జీవితం పరిశీలించిన ఎవ్వరికైనా బోధపడగలదు.

అంబేద్కర్ రచనలను తెలుగులో ప్రచురిస్తున్న మెమోరియల్ సొసైటీ వారు బౌద్ధంపట్ల విశిష్టతాపరమైన పరిశీలనను బోధిస్తూహించే గ్రంథాలు మరింతగా ప్రచురించగలరని ఆశించుదాం.

— బలరామమూర్తి

ఇరవై అంశాల ఆశల ప్రతిబింబంగా 'చందమామ వచ్చింది'

విజయవాణి కళాసమితి, నృత్య శిక్షణ కేంద్రం వార్షికోత్సవంలో చోటుచేసుకున్న శాస్త్రీయ జానపద నృత్యాల కూర్పు

పొలాలు - హలాలు - ఇళ్ళస్థలాలు 'ఇంకేముంది వచ్చాయన్నంత' ఆశగా అతుకులు గతుకులునిండి, చిమ్మచీకట్లుకమ్ముకున్న పేదోళ్ళ గుడిసెల్లోకి "చందమామ వచ్చింది."

నిజానికి ఆ వెలుగింకా ఆ బతుకుల్లోకి నూటిగా, స్పృటంగా రాకపోయినా ఆశలను మాత్రం రగిలిస్తోంది.

ఆ ఆశల ప్రతిబింబం శ్రీ రావూరి వెంకట సత్యనారాయణరావు రచించిన "చందమామ వచ్చింది" గేయరూపకం.

సంగీతం నాటక అకాడమీ దివ్యతేజ బహుమతి నందుకున్న యీ రూపకానికి విజయవాడకళ' 26 వ వార్షికోత్సవం జరుపుకున్న విజయవాణి కళాసమితి తన ఏడాది వయసున్న నృత్య శిక్షణా విభాగం ప్రత్యేక కృషికి ప్రత్యక్ష నిదర్శనంగా రూపకల్పన చేసింది.

శాంతికోసం ప్రగతికోసం ప్రపంచ భారతి స్వాగతంతో ప్రారంభమై, పొలాలు, ఇళ్ళస్థలాలు వచ్చి, గుడిసెల్లోకి చందమామ వచ్చినంత ఆనందంతో పేదోళ్ళ గుండెలు చల్లబడిస్తున్నట్లు — స్వార్థం. సోమరితనం లేక జాతికి బతుకిస్తానంటూ వచ్చిన కర్షకుడు — కుతంత్రాలు లేక యంత్రాల్లో తానూ ఒక యంత్రమైనమానానికే రూపరిపోనే కార్మికుడు ఒకే కుల మంటూ సమతా, సమానత్వమే తమధ్యేయమంటూ "కొత్త యుగాన్నే" సృష్టిస్తామన్నప్పుడు — ప్రక్కనే పరిపరించిపడుతూ గానూరింది - గువ్వలను - పిట్టలను "కొత్త పాట" పాడమని పిలుస్తుంది. "రైతైతే రాజైతే" షరో ప్రపంచమే అవతరిస్తుందంటూ యువత "నవయుగ వీధుల్లో"నాట్యం చేస్తుంది. యుగయుగాలుగా మారని దురాలకు చలమగీతం అభ్యుదయ "మహిళా గీతం" పాడాలని — మహిళ సైతం సమత కోసం నిలబడాలని, అస్పృశ్యత పేరుతో అంటరానితనం పేరుతో అడుగంటిపోతున్న కోటాను కోట్ల హరిజన, గిరిజన గూడాల్లో చైతన్యజ్యోతులు వెలగాలని, అప్పుడే భారతి నవభారతిగా — జయభారతిగా అందుకొంటుంది నివాదలని — కాగడాలతో యువకదం రొక్కుతుండగా కలగాని, కళగాని యిది జరుగుతున్న భారత జాతిప్రగతి చరిత్ర అంటూ వ్యాఖ్యాత గొంతు ఖంగుమంటుంది.

కొన్ని అంశాలనైనా గుదిగుచ్చిన యీ రూపం-పూర్వాపర పరిస్థితులు - పరికాలకోపాటు ఆ అంశంపై శ్రీ రెంటాల, జీవి రాసిన వ్యాఖ్యానాలతో పాఠం పోసుకుంది.

యువకులకు అంతగా చోటు యివ్వని యీ రూపంలో యువతులుగా, పల్లెపిల్లలుగా ఎస్. అనిలక్ష్మి, జి. రాజ్యలక్ష్మి, నహీదా. మహిళలుగా టి. ఉషారాణి, జె. మల్లేశ్వరి, కార్మికులుగా కె. ఎస్. చలం, రంగారావు, దస్తగిరి, రైతుగా శ్రీ రావు నృత్యాభినయం చేశారు.

వి. వి. వి. ఆనంద్ కూర్చిన నృత్యాలు అందంగా - చూడముచ్చటగా మాత్రమే వున్నా - అదిలక్ష్మి, రాజ్యలక్ష్మి, నహీదా; శ్రీ రావు, చలంల అభినయం కొంత నిండు నిచ్చినా, హావభావ ప్రకటనా సామర్థ్యం ప్రదర్శితమైనా, వ్యాఖ్యానం భావస్ఫూర్తికి విషయ స్పష్టతని - రూపం పట్టని గుట్టగా కాపాడిందని చెప్పాలి.

ఏమైనా శ్రీమతి బాలాత్రిపురసుందరి భారతి, కుమారి పద్మావతి, శ్రీ ఆంథోని విశ్వేశ్వర మృదు మధుర, గంభీర స్వరాలతో-క్లారినెట్, ఫ్లూట్‌లు పలికించటం ఆకట్టేశాయి శ్రీ అప్పారావు, తబలాను దరువాయించటంలో అందవేసిన శ్రీ నిరంజన్‌ల పోటా పోటీ సహకారంతో, శాస్త్రీయ, జానపద సరిగమల సోయగాల హోయలొలికించిన యీ రూపానికే మరో ప్రాణంగా నిల్చి, సంగీతంతో పాటు మొత్తం యీరూపకల్పనకే పారధ్యం వహించిన శ్రీ రాజారామ్ ఓర్పు, నేర్పు - పట్టుదల అభినందనీయం.

అయితే జాతి భవితవ్యానికి, పునర్నిర్మాణానికి పూతమిచ్చే ఇరవై అంశాల ప్రతిబింబమైన ఈరూపానికి జనత కదంతొక్కితే అమలు జరగవస్సు వాస్తవాన్ని గుర్తించే స్పష్టత, జీవముండే సంఘటనల నిశ్చిష్టత, విప్లవధ్వనులూ, భావస్ఫూర్తి కలిగించే కూర్పు రూపంలోనూ లేకపోతే యిది కేవలం 'పొగడ్తల మయం'గానే మిగిలిపోతుందని గమనించటం మంచిది.

అలాగే యిలాంటి కళా రూపాల తయారీకై ప్రోత్సహించేవి అకాడమీ గాని, సమాచార శాఖగాని, ముందుగానే ప్రతిపథం ఆశించకుండా అవరణలో వట్టుకుని చూపిన యిలాంటి ప్రయత్నాలను ప్రోత్సహించటం విజ్ఞత-సముచితం.

ప్రముఖుల అభినందన

ఈవార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమి అధ్యక్షులు శ్రీగోపాలస్వామి నాయుడు,ఆంధ్రాయూనివర్శిటీవైస్‌చాన్సలర్ శ్రీ ఎం. ఆర్. అప్పారావు యీ సమితి కృషి, ప్రయోగంపట్ల మన్నన పూర్వక అభినందనలు తెలిపారు.

ఇలాంటి కళా రూపాలు తయారు చేసేందుకు, శిక్షణ యిచ్చేందుకు శిక్షణ కేంద్రాలకు ప్రోత్సాహమిచ్చే ప్రయత్నం చేస్తామన్నారు. ఎన్నో వ్యయ ప్రయాసకోర్చి తయారుచేసిన యీ రూపం బాగాప్రాచుర్యం పొందాలన్నారు.

ఈ సందర్భంగా యీ సమితి అధ్యక్షులు శ్రీ సుంకర కనకరావు, ఉపాధ్యక్షులలో ఒక నృత్య శిక్షణా విభాగం యిచ్చిన శిక్షణకు రైన శ్రీ యు. వి. లక్ష్మీపతిరావులకు కార్యదర్శి శ్రీ రాజారామ్ నూతన వస్త్రాలికా సన్మానించారు. ముందుగా శ్రీ ఎం. ఎస్. మూర్తి స్వాగతం చెప్పారు. శ్రీ పి. రామచంద్రి కాశ్య తదితరులు మాట్లాడారు.

అనంతరం అదిలక్ష్మి, నహీదా, రాజలక్ష్మి "శివుని పర్యాటకం" నృత్య రూపకాన్ని చక్కని నాటకీయతతో ప్రదర్శించారు.

చిన్నారి బాలికల చిరు అందెల రవళులు

సాంప్రదాయ సిద్ధము. శాస్త్రబద్ధము బహు సంగీతం-భావానుగుణమైన అభినయం, వర్ణానుగుణమైన భంగిమ-తాళానుగుణమైన లయతో కూడిన నృత్త-నృత్య రీతులను చిరంజీవులు భవాని, ప్రపూర్ణ, స్వాతి, పద్మ, వరలక్ష్మి, జయంతి, కళ్యాణలక్ష్మిలు సయానాందకరంగా ప్రదర్శించటం యీ రంగస్థలి

లక్ష్మి "శివుని పర్యాటకం" నృత్య రూపకాన్ని చక్కని నాటకీయతతో ప్రదర్శించారు.

చిన్నారి బాలికల చిరు అందెల రవళులు

సాంప్రదాయ సిద్ధము. శాస్త్రబద్ధము బహు సంగీతం-భావానుగుణమైన అభినయం, వర్ణానుగుణమైన భంగిమ-తాళానుగుణమైన లయతో కూడిన నృత్త-నృత్య రీతులను చిరంజీవులు భవాని, ప్రపూర్ణ, స్వాతి, పద్మ, వరలక్ష్మి, జయంతి, కళ్యాణలక్ష్మిలు సయానాందకరంగా ప్రదర్శించటం యీ రూపకానికే మరో ప్రాణంగా నిల్చి, సంగీతంతో పాటు మొత్తం యీరూపకల్పనకే పారధ్యం వహించిన శ్రీ రాజారామ్ ఓర్పు, నేర్పు - పట్టుదల అభినందనీయం.

అయితే జాతి భవితవ్యానికి, పునర్నిర్మాణానికి పూతమిచ్చే ఇరవై అంశాల ప్రతిబింబమైన ఈరూపానికి జనత కదంతొక్కితే అమలు జరగవస్సు వాస్తవాన్ని గుర్తించే స్పష్టత, జీవముండే సంఘటనల నిశ్చిష్టత, విప్లవధ్వనులూ, భావస్ఫూర్తి కలిగించే కూర్పు రూపంలోనూ లేకపోతే యిది కేవలం 'పొగడ్తల మయం'గానే మిగిలిపోతుందని గమనించటం మంచిది.

అలాగే యిలాంటి కళా రూపాల తయారీకై ప్రోత్సహించేవి అకాడమీ గాని, సమాచార శాఖగాని, ముందుగానే ప్రతిపథం ఆశించకుండా అవరణలో వట్టుకుని చూపిన యిలాంటి ప్రయత్నాలను ప్రోత్సహించటం విజ్ఞత-సముచితం.

ప్రముఖుల అభినందన

ఈవార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమి అధ్యక్షులు శ్రీగోపాలస్వామి నాయుడు,ఆంధ్రాయూనివర్శిటీవైస్‌చాన్సలర్ శ్రీ ఎం. ఆర్. అప్పారావు యీ సమితి కృషి, ప్రయోగంపట్ల మన్నన పూర్వక అభినందనలు తెలిపారు.

ఇలాంటి కళా రూపాలు తయారు చేసేందుకు, శిక్షణ యిచ్చేందుకు శిక్షణ కేంద్రాలకు ప్రోత్సాహమిచ్చే ప్రయత్నం చేస్తామన్నారు. ఎన్నో వ్యయ ప్రయాసకోర్చి తయారుచేసిన యీ రూపం బాగాప్రాచుర్యం పొందాలన్నారు.

ఈ సందర్భంగా యీ సమితి అధ్యక్షులు శ్రీ సుంకర కనకరావు, ఉపాధ్యక్షులలో ఒక నృత్య శిక్షణా విభాగం యిచ్చిన శిక్షణకు రైన శ్రీ యు. వి. లక్ష్మీపతిరావులకు కార్యదర్శి శ్రీ రాజారామ్ నూతన వస్త్రాలికా సన్మానించారు. ముందుగా శ్రీ ఎం. ఎస్. మూర్తి స్వాగతం చెప్పారు. శ్రీ పి. రామచంద్రి కాశ్య తదితరులు మాట్లాడారు.

అనంతరం అదిలక్ష్మి, నహీదా, రాజలక్ష్మి "శివుని పర్యాటకం" నృత్య రూపకాన్ని చక్కని నాటకీయతతో ప్రదర్శించారు.

ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమి అధ్యక్షులు శ్రీ గోపాలస్వామి నాయుడు, ఆంధ్ర యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ శ్రీ ఎం. ఆర్. అప్పారావులతో విజయవాణి కళాసమితి బృందంలో కొందరు

జనవరిలో తూ॥ గో॥ జిల్లా ప్రజానాట్యమండలి ఉత్సవాలు

ఈ నెల 1 వ తేదీన రామచంద్రపురంలో జరిగిన తూర్పు గోదావరిజిల్లా ప్రజానాట్యమండలి, ముఖ్య కార్యకర్తల సమావేశానికి డా॥ ఆర్. సూర్యనారాయణ అధ్యక్షత వహించారు.

జనవరి మొదటి వారంలో జిల్లా ప్రజానాట్యమండలి సాంస్కృతికోత్సవాలు రామచంద్రపురంలో జరపాలని, శ్రీయుతులు నల్లూరి, నాగభూషణంగార్లను ఆహ్వానించాలని సమావేశం తీర్మానించింది.

ఈ లోపులో జిల్లాలోని పలు ప్రాంతాల్లో కొత్త శాఖలను ఏర్పాటుచేసి, సభ్యత్వం చేర్పించే బాధ్యతను అధ్యక్షుడిపక్, స్వామి, రాము, బుల్లెమ్మాయి స్వీకరించారు.

ఆర్థిక విజయాలు, నిర్వహణ మొదలయిన అంశాలమీద డా॥ సి. స్టాలిన్, పెదపాటి వెంకట్రాయుడు సూచనలు చేశారు.

రాష్ట్ర 'మిమిక్రీ' కళాకారులసంఘ అధ్యక్షులుగా శ్రీ రాజశేఖర్‌పాండే ఎన్నిక

విజయవాడ బార్ అసోసియేషన్ హాలులో రాష్ట్ర మిమిక్రీ కళాకారులసంఘం ద్వితీయ వార్షిక సమావేశం జరిగింది. సూచన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

గౌరవాధ్యక్షులుగా,శ్రీ నోరెళ్ళ వేణుమాధవ్ అధ్యక్షులుగా శ్రీ రాజశేఖరపాండే. ఉపాధ్యక్షులుగా, శ్రీయుతులు సిలివిస్టర్, కె. గోపాలకృష్ణ, సుధాకర్,కార్యదర్శిగా, శ్రీ చందూ, సహాయ కార్యదర్శిగా శ్రీ ప్రసాదులింగం ఎన్నికయ్యారు.

ఈ సమావేశం ప్రధాని ఇరవైసూత్రాల పథకానికి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించింది.

అనుకరణ కళల అకాడమీని స్థాపించి ఆ అకాడమీ ఆధ్వర్యాన వర్ధమాన కళాకారులకు శిక్షణ యివ్వాలని, సమాజంలో లోపాలను ఎత్తిచూపే వ్యంగ్య ధోరణిలో మిమిక్రీ కళాకారులు హాస్య పూరిత కార్యక్రమాలు ఇవ్వాలని తీర్మానించింది.

మిమిక్రీకళాన్ని పరిశోధనజరిపి కళకుపై సాహిత్యం ప్రచురించాలని ఈ సమావేశం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేసింది.

మరపురానిమణిదీపం

స్త్రీలు కుటుంబ ఏ కారణంగానైనా స్టేజి మీద కనిపించడం తమ గౌరవానికి భంగంగా భావిస్తుంటారు. ముఖ్యంగా తెలుగువారు. నాటకాల్లో వేషాలు వెయ్యడమంటే మరీ యిష్టపడరు. అందుకే మన నాటకరంగానికి కిరాయి నటీమణులే శరణ్యం అయ్యారు. ఆంధ్రదేశంనుండి ఓకరంగస్థల నటిని యిక్కడికి (ఖర్గపూర్) రప్పించాలంటే ఒక నా(టి)టకాని కయ్యే ఖర్చు రెండు మూడు వందలు అదనం అవుతుంది. ఈ కారణంచేత స్త్రీ పాత్రలున్న నాటక, నాటికల్ని ముట్టుకోవడానికే భయపడుతుంటారు యిక్కడ. యిటువంటి అందకారమయ వాతావరణంలో కాంతి రేఖలా వెలిగి యిటీవల కన్నుమూసిన శ్రీమతి అజీజున్నిసాబేగం హైద్రాబాద్‌లో ఎల్.సి.ఇ

రాజ్యాంగ సవరణ బిల్లుపట్ల శ్రీ బారువా హర్షం

లక్నో, నవంబర్ 7

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ డి. కె. బారువా నిన్న 44 వ రాజ్యాంగ సవరణ బిల్లును హర్షించారు. దేశంలో వాంఛనీయమైన సామాజిక మార్పులను తేవడానికి ఇది ఎంతైనా అవసరమని పేర్కొన్నారు.

నగర కాంగ్రెస్ కమిటీ కార్యకర్తల సమావేశానుద్దేశించి ప్రసంగిస్తూరాజ్యాంగాన్ని సవరించడం ద్వారా పార్లమెంటు తన చారిత్రాత్మక విధిని నిర్వర్తిస్తున్నదని, పాలక పార్టీకి ప్రజలిచ్చిన ఆదేశాన్ని అది గౌరవిస్తున్నదని ఆయన అన్నారు.

ఈ 44 వ సవరణ ప్రజల అభీష్టాన్ని నెరవేరుస్తున్నదని, ప్రధాని అంచనేసిన అభివృద్ధి కార్యక్రమం వేగాన్ని త్వరితపరిచేందుకు ఇది అత్యంతావశ్యకమని ఆయన తెలిపారు.

అహింసాయుత సత్యంనుండి పైదొలగకుండా ధైర్యంతో, కృతనిశ్చయంతోమనతన సమాజాన్ని పునర్నిర్మించవలసిందిగా ఆయన కాంగ్రెస్ కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు.

దేశంలోని వివిధ ప్రాంతాలలో శిక్షణా శిబిరాలు నిర్వహించబడు తున్నాయి. పార్టీ కేడరు బలహీనంగా వున్నట్లయితే దాని ప్రభావం ఉన్నత స్థాయిలోకూడా ప్రతిబింబించే అవకాశముందని తాను భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. అందువల్లనే ఈ శిక్షణా శిబిరాలు అవసరమన్నారు.

ఉత్తరప్రదేశ్‌లో దాదాపు 60 చేలమంది సేవాదళ వాలంటీర్లు శిక్షణపొందుతున్నారు. వచ్చే జూన్‌నాటికి ఆ సంఖ్య లక్షకు చేరుతుందనే అవకాశముందని పేర్కొన్నారు.

రేడియో రీడింగు రూమునందు పంచాయతీ వారు సామూహిక రేడియో ఏర్పాటు చేశారు. సర్పంచ్ శ్రీ వానిరెడ్డి నరసింహారావు రేడియో స్విచ్ ఆన్ చేశారు.

శ్రీ దొప్పలపూడి రామయ్య తమ వార్డు అవసరాలు తెలిపారు.

పాలకొండలో

రాష్ట్రావతరణ దినోత్సవం సందర్భంగా పాలకొండ పంచాయతీ సమితి కార్యాలయంలో శాసన సభ్యులు శ్రీ పైడి శ్రీరామమూర్తి పతాకాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు శ్రీ కె. సత్యనారాయణ అధ్యక్షత వహించారు. తాసిల్దార్ శ్రీ బి. రత్నారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

శ్రీయుతులు గరిమెళ్ళ కామేశ్వరరావు, బి. అప్పలనాయుడు, మజ్జి జగునాయుడు యు. మురళీ మోహన్, వై. మురళీ మోహనరావు, శ్రీమతి రాణీ మోహనరావు, బి. డి. వో శ్రీమతి బి. కామాక్షమ్మ తదితరులు మాట్లాడారు. శ్రీ టి. హయగ్రీవారావు వందన సమర్పణ చేశారు. శ్రీ బి. వెంకటరావు మిఠాయిలు పంచిపెట్టారు.

సోలవరంలో

పశ్చిమ గోదావరి జిల్లా పోలవరంపంచాయతీ సమితిలో ఈ నెల 1 న రాష్ట్రావతరణ దినోత్సవాలు జరిగాయి

ఈ సందర్భంగా జరిగిన సభకు తహశీల్దారు శ్రీ బి. రామారావు పడియార్ అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు యస్. ఎ. అజాద్, పులవర్తి నారాయణరావు, పి. వీరభద్రరావు, కె. నరసంహారావు తదితరులు మాట్లాడారు.

కె. కొత్తపాలెములో

రాష్ట్రావతరణ దినోత్సవం ఈ నెల 1 న కె. కొత్తపాలె ప్రాథమికోన్నత పాఠశాలలో జరుపబడింది. శ్రీ అర్. వి. సుబ్బారావు పర్యవేక్షణలో విద్యార్థులచే పూరేగింపు జరుపబడినది. కె. రేణుకయ్య జెండా ఆవిష్కరించారు.

సభలో వి. కాసులు, బి రుక్మిణీదేవి, ఘంటసాల లక్ష్మీనరసమ్మలు మాట్లాడారు కె. వి. రమణకుమారి వందన సమర్పణతో సభ ముగిసింది.

పత్రికలు

ఆయుర్వేద కళాశాల ఉద్యోగుల అవస్థలు

మహాశయా !

గుంటూరు ఆయుర్వేద కళాశాలను 1975 అక్టోబరు 18 న ప్రభుత్వం తిరిగి మేనేజ్‌మెంటుకు స్వాధీనపర్చింది.

కాని అనేక సంవత్సరాలుగా యితర ఉద్యోగావకాశాలను సైతం వదులుకొని దేశీయ వైద్య సేవకు యీ కళాశాలనే నమ్ముకొనివున్న ఉద్యోగులను గూర్చి ఏ మాత్రం పట్టించుకొనక, ప్రభుత్వంలో ఏమాత్రం సంప్రదించకయే, భవనాలు మాత్రంగైకొని కళాశాలను మూసివేశారు.

హుంతాకులైన ఉద్యోగుల, ప్రజా ప్రతినిధుల విజ్ఞప్తిపై గత సంవత్సరం నవంబరు 18 న ఉద్యోగులను విలీనం చేయునట్లు ప్రభుత్వం ఉత్తర్వు లిచ్చింది. కాని సంవత్సరం నిండుతున్నా ఆ ఉత్తర్వు అమలులోనికిరాక, ఉద్యోగుల కుటుంబాలు అనేక దురవస్థలు పడుతున్నాయి.

కనుక ప్రభుత్వం గట్టిచర్య తీసుకొని యీ ఉద్యోగులపై ఆధారపడిన సామాన్య కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇట్లు,
ఒక ఉద్యోగి
గుంటూరు.

నిడదవోలు ఆర్. టి. సి డిపో నుండి ప్రయాణ సౌకర్యాలు

మహాశయా !

ఏలూరు ఆర్.టి.సి. డివిజన్‌లో బస్సుల నిర్వహణలో నర్సాపురం డిపో అగ్రస్థానం వహించింది. కాని కొన్ని యితర డిపోల బస్సులు సకాలంలో సరిగా రాకపోవటం కొన్ని రద్దుచేయబడటంవల్ల ఆ డిపోద్వారా ప్రయాణంచేసే ప్రయాణీకులు చాలా నష్టాలకు లోనుకావలసివస్తున్నది. అలాంటి వాటిలో నిడదవోలు డిపో ఒకటి.

నిడదవోలు డిపో నుండి యిటు నర్సాపురానికి, అటు పోలవరానికి నడుపుబస్సులు యీ చిక్కులు తెచ్చిపెడుతున్నాయి.

నర్సాపురం నుండి నిడదవోలు, పోలవరం సర్వీసులో వున్నగ్రామాలు-పాలకొల్లు మార్టేరు, పెనుగొండనుండి ధర్మవరం, వేగేశ్వరం, తాళ్ళపూడి,ప్రక్కిలంక,గ్రామాలకు బంధుత్వాలు, వర్తకరీత్యా అనేకమంది ప్రయాణం చేస్తున్నారు. నిడదవోలు డిపోనుండి సరైనసకనక్షత్రం లేదు.

కనుక నర్సాపురంనుండి పోలవరంకు 2 బస్సులు నడుపుటకు, నర్సాపురం - రాజమండ్రి (వయా) రావులపాలెం రూట్‌లో వున్న బస్సులను కొన్నిటిని (వయా) నిడదవోలు, విఘ్నేశ్వరం మీదుగా రాజమండ్రి నడుపుటవల్ల ప్రజలకు సౌకర్యం చేకూరగలదు.

రద్దీగావున్న బస్సుస్టాండులలో విధిగా ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు వుండి ప్రజలకు సహకరించడం అత్యవసరం.

ఇట్లు
వి. సత్యనారాయణ
విశాలాంధ్ర ఏజెంటు
పాలకొల్లు

పగలల్లా బస్సుల్లేవు

మహాశయా,

హుజూర్‌నగర్ తాలూకా నేరేడ్‌చర్ల నుండి కాసోహోడ్ రూట్‌లో అర్. టి. సి. వారు ఈమధ్య ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు మూడు బస్సులు, తిరిగి సాయంత్రం 6 గంటల నుండి రాత్రి రెండవ సినిమా వదిలే వరకూ మూడు బస్సులు చేశారు. కాని పగల్లా బస్సులు లేవు. ఈ బస్సులవల్ల సినిమాలకు వచ్చేవారికేతప్ప ప్రయాణీకులకు ఎలాంటి సౌకర్యంలేదు.

ఆ ఏరియాలో గ్రామాలకు ఆ రూటుతప్ప మరో బస్సు సౌకర్యం లేదు. గతంలో వ్యాపారస్తులు, యాత్రికులు చాలా దూర ప్రాంతాలనుండి వారి సకనక వచ్చేవారు. కాని బస్సు రూటు చాలా సౌకర్యం కలిగించింది.

కనుక ప్రతి అరగంటకు ఒక బస్సు చేసినా కానీ దొరకని యీ రూట్‌లో పగలు బస్సులేకుండా చేయక, తగిన చర్యలు తీసుకోవాలని అర్. టి. సి. అధికారులను కోరుచున్నాను.

ఇట్లు,
షేక్ యిమాం
తాలూకా కమ్యూనిస్టు సమితి
కార్యదర్శి సభ్యులు, హుజూర్‌నగర్.

వేసవి జీతాలు

మహాశయా!

విద్యా సంవత్సరంలో పని చేస్తున్న టీచర్లను ఫిబ్రవరి నెలలో అకస్మాత్తుగా తొలగించారు. అన్యాయమని ఎం. ఎల్.సులు మనవి చేశారు. అక్టోబరు 1 తర్వాత పని చేస్తున్న టీచర్లను విద్యాసంవత్సరం ఆఖరువరకు పొడిగించినట్లుపరిగణించవచ్చు అని 1976 ఏప్రిల్ 24 న విద్యా మంత్రి ప్రకటించారు.

ప్రత్యేక కేసుగా భావించి, విద్యా సంవత్సరం ఆఖరువరకు కంటిన్యూ చేయాలని, వేసవి సెలవులు యిచ్చిన తర్వాత అలస్యంగా మే నెలలో ఆ జి. ఓ. వచ్చింది. అధికారులు విభిన్న అర్థాలుతీసి' అనుమానంతో టీచర్లను యిబ్బందులు పెడుతున్నారు.

కనుక నిరాదరులైన టీచర్లకు వేసవి సెలవులు ఆఖరు వరకు జీతాలివ్వాలని ప్రభుత్వాన్ని కోరుచున్నాను.

ఇట్లు.
దొంతాడ సత్యనారాయణమూర్తి,
అధ్యక్షులు
పెద్దాపురం టీచర్స్ సర్వీస్ సెంటర్

వివిధ ప్రాంతాలలో

అనంతపురంజిల్లాలో శాశ్వత సహాయక చర్యలు

శాసనసభ ప్రతిపక్ష నాయకులు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ విజ్ఞప్తి

అనంతపురం, నవంబరు 7

అనంతపురంజిల్లాలోఅతీవ్రఅనావృష్టి వర్షాభావులనెలకొన్నందున శాశ్వత ప్రాతిపదికపైనకరువు నివారణచర్యలు తీసుకోవాల్సిందిగా శాసనసభలో కమ్యూనిస్టు పక్షనాయకులు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

జిల్లాలోని గుత్తి, ఉరవకొండ, రాయదుర్గం, కల్యాణదుర్గం తాలూకాలలో అనేక గ్రామాలు పర్యటించిన అనంతరం తనకు మెమొరాండాలు సమర్పించిన వారినుద్దేశించి మాట్లాడుతూ అయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఈ ప్రాంతాలలో ఎక్కడ చూచిన తీసుభూములు, ఎండిపోతున్న పైర్లు హత్తిమే కనిపిస్తున్నవని అయన పేర్కొన్నారు.

తాలూకా కేంద్రాలలో ఆకలి యాత్రలు జరిపిన కారణంగా ముఖ్యమంత్రి శీఘ్రమే పని పగిటించారు. వాణిజ్య పంటలపైపన్ను రద్దుచేస్తామని హామీ యిచ్చారు.

కరువుపనులనిమిత్తం 3కోట్లుమంజూరు చేసినట్లుగ్రకటించడం జరిగింది. పరింత మంజూరు చేసి శృతికల్పించాల్సినఅవసరం ఎంతైనా వుందని అయన నొక్కి చెప్పారు.

వెంటనే మైనర్, మేజర్ ఇరిగేషన్ పనులు, బావుల త్రవ్వకం, రోడ్లనిర్మాణం తదితర పనులను చేపట్టాలన్నారు.

ఇచేపుమయంలో, బ్యాంకులద్వారా రైతులకు అప్పులిప్పించి వారిని ఆదుకోవాలని, ప్రభుత్వ రంగపరిశ్రమలను అనంతపురం జిల్లాలో స్థాపించాలని అయన పేర్కొన్నారు.

వివిధ ప్రాంతాలలో పర్యటనలు

ఈ నెల 1 న శ్రీయుతులు వేములపల్లి శ్రీకృష్ణ, వి. కె. ఆదినారాయణరెడ్డి తదితరులు గుంతకల్లు నుండి ఉరవకొండకు వెళుతున్న సందర్భంగా మార్గ మధ్యంలోని ప్యాపిలి, గడేహోతూరు తదితర గ్రామాల ప్రజలు అనావృష్టి పరిస్థితులను వివరిస్తూ వినతి పత్రాలు సమర్పించారు. స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ ఓబుళే శప్ప నాయకత్వాన ఉరవకొండ తాశీల్దారు ఆఫీసుకు రాయబారం వెళ్ళనున్నట్లు వారు తెలిపారు.

అనంతరం, ఉరవకొండ చేరుకుని బస్టాండ్ వైపునంగా గుమికూడిన ప్రజలనుద్దేశించి శ్రీయుతులు శ్రీకృష్ణ, ఆదినారాయణరెడ్డిలు మాట్లాడారు.

మధ్యాహ్నం కల్యాణ దుర్గం చేరుకొనగానే తాలూకా కమ్యూనిస్టు సమితి నాయకులు శ్రీ బి. ఎర్రిస్వామి, శ్రీ యస్. యస్. శర్మ శ్రీ వెంకటరమణ తదితరులు వారికి స్వాగతం పలికారు.

అనంతరం, చెట్టూరు, అయ్యగారిపల్లి, ముత్తకలేడు, కనుపూడు, ఎర్రగుండ, తంబాలజల్లి, కుందుర్తి, మహంతపురం గ్రామాలలో పర్యటించినపుడు అనేకమంది రైతులు వారికి వినతి పత్రాలు సమర్పించారు.

రాత్రికి చెన్నరపల్లి చేరుకోగానే స్థానిక కమ్యూనిస్టు నాయకుడు శ్రీ తుమ్మల రామప్ప హుటాహుటిగా వారిని వేదిక వద్దకు తీసుకు వెళ్ళారు. శ్రీ శర్మ స్వాగతం చెప్పారు.

ఈ సందర్భంగా శ్రీ ఆదినారాయణరెడ్డి మాట్లాడుతూ 60 సంవత్సరాలలో ఇటువంటి తీవ్రమైన పరిస్థితి ఎన్నడూ దాపురించలేదన్నారు. వెనుకబడిన ఈ ప్రాంతంలో పరిశ్రమలను నెలకొల్పాల్సిన అవసరత వుందన్నారు. కంబళ్ళనేతకు ప్రసిద్ధిచెందిన కల్యాణదుర్గం తాలూకాలో నేత కార్మికులు వ్యవసాయ కూలీలుగా మారిపోతున్న దుస్థితి ఏర్పడిందన్నారు.

గత ఏడాది అధిక వర్షాలవల్ల పంటలు పాడైపోతే ఈ ఏడాది వర్షాలు లేక పంటలు దెబ్బతిన్నాయని తెలిపారు.

అంతేగాక, ఈ ప్రాంతంలో పెట్టిపాకిరి, కట్టు దానిని విధానం ప్రబలంగా వుందని అన్నారు.

పై అన్ని విషయాలు దృష్టికి తీసుకుని ముఖ్యమంత్రి వెంటనే తగువర్షాలు తీసుకోవాలని అయన విజ్ఞప్తి చేశారు.

బాపట్ల కాలేజీలో నూతన భవనం

ఎన్. జి. రంగా చే శంకుస్థాపన

బాపట్ల, నవంబరు 7

బాపట్ల ఆర్ట్సు అండ్ సైన్స్ కళాశాల ఆవరణలో యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్ వారి సహాయముతో నిర్మింపబడనున్న నూతన భవనానికి ఇటీవల శ్రీ ఆచార్యులు శంకుస్థాపన చేశారు.

కళాశాల పాలకవర్గ కార్యదర్శి శ్రీఆనంట రంగనాయకులు శంకుస్థాపన మహోత్సవానికి విచ్చేసిన అతిథులకు స్వాగతం పలికారు.

కళాశాల పాలకవర్గ అధ్యక్షులు డాక్టర్ శ్రీ వై. యస్. కృష్ణమూర్తి, కళాశాలకు ప్రస్తుతమున్న వసతి సౌకర్యాలను వివరించి ఈ నూతన భవన నిర్మాణానికి రు. 5 లక్షల వ్యయ మవుతుందని ఇందులో రు. 3 లక్షల 70 వేల రూపాయలు కళాశాలపాలకవర్గము, రు. 1 లక్ష 55 వేల రూపాయలు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ భరిస్తాయని, ఈ నూతన భవనానికి "యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నూతన బ్లాక్"గా నామకరణము చేయనుమైనదని తెలిపారు.

బాపట్ల వ్యవసాయ కళాశాల అధ్యాపకులు శ్రీసమితి కృష్ణమూర్తిపాడిన "మా తెలుగు తల్లికి మల్లెపూదండ" పాటతో సభ ప్రారంభింపబడినది.

సభకు అధ్యక్షత వహించిన ఉన్నత విద్యా విభాగ డైరెక్టర్ శ్రీ రామచంద్రన్ మాట్లాడుతూ నూతనభవననిర్మాణం చేయసంకల్పించి విద్యార్థులకు కనీస సౌకర్యాలు సమకూరుస్తున్నందుకు కళాశాల పాలకవర్గాన్ని అభినందించారు.

కళాశాల పాలకవర్గ మాజీ కోశాధికారి కీ॥ శే॥ గొల్లి ఆదిశేషు చిత్రపటాన్ని శ్రీ రంగా ఆవిష్కరించారు.

తదుపరి అధ్యాపకులు యస్. జి. రంగా. మాట్లాడుతూ విద్యాసంస్థలలో విద్యా ప్రమాణాలలో బాపట్ల పట్టణ ప్రాశస్త్యాన్ని వివరించి పూర్వ అధ్యాపకుల సమర్థతను స్మరించి వారికి నివాళులర్పించారు. సమర్థవంతంగా విద్య సర్వసంపదలానికి విద్యార్థులు పెంపుడు విద్యాలయాలలో విద్యార్థులకు శాస్త్ర పరిజ్ఞానము పెంచగలుగుతున్న దృష్ట్యా అధునిక అనేక సౌకర్యాలు కలిగించాలని అప్పుడే విద్యార్థులు పెరుగుదుకు అవకాశముంటుందని చెప్పారు.

ప్రస్తుత రాష్ట్రంలో నవరణలలో "సోషలిజం" రాష్ట్రంలోనే చేపట్టబడినందుకు సంతోషం వ్యక్తం చేశారు.

జగ్గయ్యపేటలో కొత్తగా ప్రెస్ క్లబ్

జగ్గయ్యపేట, నవంబరు 7

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ జి. ఉపేంద్ర బాబు ఇటీవల జగ్గయ్యపేటలో ప్రెస్ క్లబ్బుకు ప్రారంభోత్సవం చేశారు.

కృష్ణాజిల్లా వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ నాళిని రంజన్ ప్రసంగిస్తూ జర్నలిస్టుల సంక్షేమంకోసం వర్కింగ్ జర్నలిస్టుల జాతీయసంఘం ఫెడరేషన్ నిర్వహించిన పాత్రను వివరించారు. ఇంకా చానిరెడ్డి రాజ్యలక్ష్మమ్మ, స్వామినేని విశ్వనాథం, బండి తిరుపతయ్య, పై. వెంకటేశ్వరరావు, కె. జి. జి. ప్రసాద్, జి.నాగేశ్వరరావు, వి. విశ్వేశ్వరయ్య, డి. నరసింహాచార్యులు, ఎం. ఎస్. ఎస్. శాస్త్రి ప్రసంగించారు.

శ్రీ సత్యనారాయణ వందన సమర్పణ చేశారు. (ఎ.పి.)

సెప్టెంబర్ నెల జీవన వ్యయ సూచి

హైదరాబాద్, నవంబరు 6

సెప్టెంబరు నెలకు కార్మికవర్గ జీవన వ్యయ సూచి ఈ క్రింది విధంగా ఉంది: (బేస్ 1960-100) విశాఖపట్నం-153, రాజమండ్రి 156, ఆదోని 150, వరంగల్ 148, విజాయవాడ-తక్కెళ్ళపాడు-బోడపాడు 154, మంచిర్యాల-రామగుండం-పెద్దపల్లి 158 (బేస్ 1971-100)

లోయర్ గ్రేడ్ టైప్ పరీక్షలలో 46% ఉత్తీర్ణత

హైదరాబాద్, నవంబరు 6

గత జూలై - ఆగస్టులో రాష్ట్రంలో జరిగిన లోయర్ గ్రేడ్ టైప్ రైటింగ్ పరీక్షలలో 46% ఉత్తీర్ణులైనట్లు నేడిక్కడ విడుదల చేయబడిన ఫలితాలనుబట్టి వెల్లడయింది. పరీక్షకు మొత్తం 54,000 మంది హాజరయ్యారు. తదుపరి పరీక్ష 1977 జనవరి - ఫిబ్రవరి నెలల్లో జరుగుతుంది.

షార్టుహాండ్ హయ్యర్, గ్రేడ్ పరీక్షలు ఈనెల 11 న ప్రకటింపబడతాయి.

ఎకడమిక్ బోర్డు సభ్యులుగా శ్రీ పత్రి

హైదరాబాద్, నవంబర్ 7

హైదరాబాద్ ఇంజనీరింగ్ ఇండస్ట్రీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, శ్రీరాజు రత్నేశ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ డైరెక్టర్ శ్రీ ఆర్. ఎమ్. పత్రిను జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వ విద్యాలయం ఎకడమిక్ డెవలప్‌మెంట్‌బోర్డు సభ్యులుగా ఛాన్సలర్ నియమించారు.

గురునానక్ జన్మదినోత్సవం

హైదరాబాదు. నవంబరు 7

గురునానక్ 507వ జన్మదినోత్సవం జంట నగరాలలోని గురుద్వార్, సింధ్ దర్బార్ లలో సిక్, సింధి, పంజాబీలచే జరుపబడింది.

సెంట్రల్ జైలు అనధికార సందర్శకుడుగా డాక్టర్ అంజనేయులు

హైదరాబాదు, నవంబరు 6

ఉస్మానియా వైద్య కళాశాల మెడికల్ సైన్సెస్ ఇన్‌స్టిట్యూట్ (సోషల్ అండ్ పేషంట్ మెడిసిన్) విభాగపు అధిపతి డాక్టర్ అంజనేయులు హైదరాబాద్‌లోని సెంట్రల్ జైలు అనధికార సందర్శకుడుగా నియమింపబడ్డారు. శ్రీ వడేకర్ స్థానే ఈయన నియమింపబడ్డారు.

"గ్రామీణ పునర్నిర్మాణంకు యువజనులు"

హైదరాబాదు, నవంబరు 7

"గ్రామీణ పునర్నిర్మాణం కొరకు యువజనులు"అన్న ప్రధాన అంశంతో హైదరాబాద్‌లోని ఆంధ్ర మహిళా సభ వారి మహిళల అర్ట్సు అండ్ సైన్స్ కాలేజి విద్యార్థులు జాతీయ సేవా కార్యక్రమంక్రింద సికింద్రాబాద్‌కు 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న జీడిపల్లిలో 125 బాలల కాంప్ ప్రారంభించారు. 20 అంశాల ఆర్థిక కార్యక్రమం మొక్కల ప్రాముఖ్యతను, గ్రామాలవారికి ఆ అంశాలు ఏ విధంగా దోహదకారిగా ఉంటాయో వారికి ఈ కాంప్ సందర్భంలో వీరు వివరిస్తారు. ఈ కాంప్ ఈ నెల 3 న ప్రారంభమైంది.

మెదక్ జిల్లాలో 13 వేల కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు

కలెక్టర్ వెల్లడి

జహీరాబాద్, నవంబరు 7

మెదక్ జిల్లాలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లకు పెట్టుకున్న లక్ష్యం 20 వేలు ఈ సంవత్సరానికి సాధించే అవకాశం వుందని, యింతవరకు 13 వేల ఆపరేషన్లు జరిగాయని జిల్లాకలెక్టర్ శ్రీ వి. ఛాంప్స్ తెలిపారు.

జహీరాబాద్‌లో యిటీవల కుటుంబనియంత్రణ శిబిరం ముగింపు సందర్భంగా పత్రికల వారితో మాట్లాడుతూ అయనపైవిషయం వెల్లడించారు.

అక్టోబరు 25 న ప్రారంభించిన ఈ శిబిరంలో 1087 కుటుంబ నియంత్రణ ఆపరేషనులు చేశారని చెప్పారు. కుటుంబ నియంత్రణ కార్యక్రమంలో ఎనలేని సేవలు చేసిన శాశ్వతులు వి. డి. ఓ. డాక్టర్‌లకు ఒక ట్రాన్సిస్టర్, ఒక హెచ్. ఎం. టి. వాచీ బహూకరిస్తామని అయన చెప్పారు.

15 మందిలో ఆపరేషనులు చేయించుకోవడానికి అంగీకరింపజేస్తే సమితి పాఠశాలల ఉపాధ్యాయులను వారి స్వగ్రామాలు మినహా వారు కోరుకునే ఏ ఇతరగ్రామంలోనైనా నియమిస్తారని అయన చెప్పారు. ఆపరేషనులు చేయించుకొన్న వారిలో అధిక సంఖ్యలో మైనారిటీ వర్గాలవారున్నారని, మెదక్‌లోని ఆస్పత్రిలో 250 మంది కైదీలకు ఆపరేషనులు చేయించుకున్నారని అయన వివరించారు.

జిల్లాలోని సమితిలో నెలకు రెండు పెద్ద కుటుంబ నియంత్రణ శిబిరాలను నిర్వహిస్తారని ఈ శిబిరాలలో 8 వేల ఆపరేషనులు చేయవచ్చని చెప్పారు.

ఈ శిబిరాన్ని జహీరాబాద్‌కు చెందిన సివిల్ అసిస్టెంటు సర్జన్ డాక్టర్ కె. రామచంద్రన్ మరో 17 మంది డాక్టర్లు నిర్వహించారు. (ఎ. పి.)



నేపాల్ రాజకుమారులతో ఉపరాష్ట్రపతి శ్రీ బి. డి. జెట్టి

బంగ్లాదేశ్‌లో అవామీలీగ్ పార్టీ తిరిగి ఆవిర్భావం

ఢాకా, నవంబరు 7

రాజకీయపార్టీల మీద విధించబడ్డ నిషేధం ప్రభుత్వ అనుమతి అనంతరం అవామీలీగ్ రాజకీయ పార్టీగా తిరిగి ఆవిర్భవించింది.

దీనికి ప్రభుత్వం అనుమతించినమొత్తం రాజకీయ పార్టీల సంఖ్య 17 కు చేరింది.

మరో 40 పార్టీలు ప్రభుత్వ అనుమతి కోసం నిరీక్షిస్తున్నాయి.

కీ॥ శే॥ షేక్ ముజిబుర్ రహ్మాన్ నాయకత్వంలో 50 వ దశకంలో అవామీలీగ్ ఏర్పాటయింది. 1975 మే లో బంగ్లాదేశ్ కృషక్ శ్రామిక అవామీలీగ్ ఒక జాతీయ పార్టీగా ఏర్పాటయినట్లు మాజీ అధ్యక్షుడు షేక్ ముజిబుర్ దానిని రద్దు చేశారు.

అమెరికాతో సైనిక పొత్తు రద్దు

భుట్టో ప్రకటన

అమృతసర్, నవంబర్ 6

ప్రాస్ నుండి తమ దేశం అణుపరికరాలు కొనుగోలు చేయడానికి అమెరికా ఆటంకం కలిగించినట్లయితే అమెరికాతో సైనిక పొత్తును రద్దు చేసుకోవటం జరుగుతుందని పాకిస్తాన్ ప్రధానమంత్రి జుల్. ఎ. భుట్టో అన్నారు.

డే టెలిగ్రాఫ్ కిచ్చిన ఇంటర్వ్యూలో అయన పై విధంగా అన్నారు. పాకిస్తాన్‌ను అమెరికా మిత్ర దేశంగా పరిగణించటం లేదన్నారు.

పాకిస్తాన్, అమెరికాలు రెండూ సభ్య దేశాలైన విషయం పాఠశాలలు విదితమే.

అమెరికా నుండి రుణ ప్రాతిపదికపై అయుధాలను కొనుగోలు చేయని దేశం పాకిస్తాన్ మాత్రమే. అత్యంత వ్యయంతో కూడిన అయుధాలను మేము నగదు చెల్లించి కొనుగోలు చేయలేము అని అయనన్నారు.

పాకిస్తాన్‌కు అణువదార్థాలను తయారు చేసే పరికరాలను ఫ్రాంచి అమ్మేప్రతిపాదనకు అమెరికా వ్యతిరేకతను ప్రకటించింది. అణుబాంబులలో వినియోగించే ప్లూటోనియం విస్తరణకు ఈప్రతిపాదన దారితీయగలదని అమెరికా పేర్కొంది.

అణుసంపద్దాల విస్తృతికి వ్యతిరేకంగా పాకిస్తాన్‌తో కుదుర్చుకున్న ఒప్పందం తగిన రక్షణలు కల్పిస్తుందని ఫ్రాంచి వర్గాలు తెలిపాయి.

అమెరికా నూతన అధ్యక్షునిగా ఎన్నికైన జిమ్మీ కార్టర్ ఎన్నికల ప్రచారం సందర్భంగా చేసిన ప్రకటనలో, తాను అధ్యక్షునిగా ఎన్నికైతే పాకిస్తాన్‌కు ఫ్రెంచి అణు పరికరాల సరఫరా చేయకుండా చూడగలనని పేర్కొనటాన్ని భుట్టో తీవ్రంగా విమర్శించారు.

ఇజ్రాయిల్ చే అరబ్ ఓడ ముంచివేత

పెర్లమీద, నవంబరు 7

అరబ్ ఓడను ఒకదానిని తమ సైన్యాలు ముంచివేశాయని ఇజ్రాయిల్ నేడు ప్రకటించింది. అంతర్జాతీయ జలాలలో నిలిచివున్నపుడు తమ ఆదేశాలు పాటించడానికి తిరస్కరించినందువల్ల యీపని చేశామని కూడా ఇజ్రాయిల్ ప్రకటించింది. అరబ్ గెరిల్లాలను చేరవేస్తున్న మూడు పడవలలో యీ ఓడ ఒకటని ఇజ్రాయిల్ సైనిక అధికారి ఆరోపించారు. హెచ్చరికలు చేసిన అనంతరం కాల్పులు జరిపి, ముంచివేయబడినదని అయన తెలిపారు.

పాంస్తీనా గెరిల్లా ఒకరు దనిపోయాడనీ, ఓడపై వెంబడిన మరో యిద్దరిని బందీలుగా పట్టుకున్నామని ఆ ప్రతినిధి తెలిపారు.

10 సంవత్సరాల తర్వాత చేరిన ఉత్తరం

హైదరాబాద్, నవంబర్ 7

ఒక్క ప్రక్క తంతి-తపాలా శాఖ క్యూ. ఎమ్. ఎస్. పద్ధతి, అదేరోజు ఉత్తరాల బట్వాడా పద్ధతి ప్రవేశపెట్టినప్పటికీ మరో ప్రక్క ఉత్తరాల బట్వాడాలో విపరీతమైన జాప్యం చేస్తూనే ఉన్నది.

హైదరాబాద్‌లోని శ్రీ ఏ. ఆర్. దేవరాజ్‌కు 1966 ఫిబ్రవరి 23 న బెంగుళూరులో ఉత్తరం పోస్టు చేయబడగా, అది నవంబర్ 3, 1976న చేరింది.

అప్పటి రాజమండ్రి మున్సిపల్‌వర్కర్స్ యూనియన్ కార్యదర్శి శ్రీ ముత్యాల చిన అప్పలస్వామి బెంగుళూరు నుండి అప్పటి హైదరాబాద్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి శ్రీ ఎ. ఆర్. దేవరాజ్‌కు కొన్ని ప్రభుత్వపత్రాలు పోస్టు ద్వారా పంపారు. అయన మార్చి 1 న హైదరాబాద్ వచ్చారు. కాని ఆ ఉత్తరం 1976 నవంబర్ 3 న శ్రీ దేవరాజ్‌కు చేరింది. ఆ ఉత్తరం అసలు వ్యక్తికి చేరడానికిదాదాపు 10 సంవత్సరాల కాలంలో 650 కి. మీ. ప్రయాణం చేయవలసి వచ్చింది.

టెంగ్ సియావోపింగ్ భవితవ్యంపై వివరణ

పెకింగ్, నవంబరు 7

మాజీ ప్రధానిగా వొంగిగింపబడిన మాజీ ఉప ప్రధాని టెంగ్ సియావోపింగ్‌ను తిరిగి పాత పదవిలో నియమించడం జరగదని చైనా నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లూ చెన్-లిన్ తెలిపారు.

గత నవంబరు ఇక్కడకు వచ్చిన ఫిలిప్పీన్ పార్లమెంటు ప్రతినిధివర్గానికి అయన పై విషయం చెప్పినట్లు వార్తా సంస్థలు తెలిపాయి.

టెంగ్ సియావోపింగ్‌కు యిప్పుడుకూడా కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వ ముందని అయన తెలిపారు.

సాంస్కృతిక విప్లవానికి ముందు టెంగ్ సియావోపింగ్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా వున్నారు.

మిలటరీ వైఖరిపట్టిరో కూడుకున్న అయన వివరాలకు వ్యతిరేకంగా ఉద్యమం కొనసాగుతుందని చెప్పారు.

మావో సేతుంగ్ చియాంగ్‌చింగ్, అమె అనుచరులను వదలకోవడం, వారు తమ నేరాలను అంగీకరించవలసని పుందనిఅన్నారు.

టెంగ్ సియావోపింగ్‌పై మొదట దాడి చేసింది ప్రస్తుతం తొలగింపబడిన నలుగురు సభ్యుల ముఠాయే. మావో వివారాన్నిఅనుసరించకుండా సాంస్కృతిక విప్లవం సందర్భంగా తీసుకున్న కొన్ని నిర్ణయాలను అనుసరించనందున ఈ ముఠా అయనపై దాడిని ప్రారంభించిందని చెప్పారు.

జాచింగ్ ఆయర్ ఫీల్డుకు సంబంధించిన నిపుణిక్రో సరదైన వార్తాసంస్థ టెంగ్ సియావోపింగ్, అయన వివారాలపై నిర్దిష్ట విమర్శలను మినహాయించింది.

1971 లో మార్షల్ లిన్ పియావో తొలగింపుకు జరిగిన పోరాటం 10వ పెద్దపోరాటమని, నలుగురు ముఠా తొలగింపుకు జరిగిన పోరాటం 11 వ పెద్ద పోరాటమని వివరించింది.

సంవత్సరం క్రితం జాచింగ్ అయిర్ ఫీల్డుపై నిర్మించిన చిత్రాన్ని అధికార పత్రికలు నిన్న గట్టిగా సమర్థించాయి. ఈ ఫిల్డ్ పడుచుచేయడాన్ని మేడమ్ చియాంగ్‌చింగ్ వ్యతిరేకిస్తూ వచ్చారని తెలిపాయి. ఈ చిత్ర నిర్మాణాన్ని టెంగ్‌సియావోపింగ్ గట్టిగా సమర్థించారు.

చైనా నౌకా దళాధిపతిగా యాంగ్-కువా-యు

టోక్యో, నవంబరు 7

చైనానౌకాదళాధిపతిగాయాంగ్-కువా-యు నియమింపబడినట్లు సిన్హువా వార్తా సంస్థ తెలిపింది.

శ్రీ లంక నౌకా దళాధిపతి అడ్మిరల్ దోనాల్డ్‌సిన్‌గూన్‌సెకరాగౌరవార్థం చైనా ఉప రక్షణ మంత్రి సియావోపింగ్-కుయాంగ్ ఇచ్చిన విందు సందర్భంగా పై విషయం వెల్లడింపబడింది.

గూన్‌సెకరా చైనా పర్యటన రెండుదేశాల ప్రజల మధ్య, సైన్యంమధ్య ప్రత్యేకంగా నౌకా దళాల మధ్య స్నేహ సంబంధాలను మెరుగుపరచేందుకు దోహదం చేయగలదని సియావోపింగ్‌కుయాంగ్ అన్నారు.

సక్రమ నిర్వహణ లోపించిన చక్కెర ఫ్యాక్టరీల స్వాధీనం

చెరకు ఉత్పత్తిదార్ల మహాసభ తీర్మానం

విశాఖపట్టణం, నవంబర్ 7

రాష్ట్రంలో సక్రమ నిర్వహణ లోపించిన చక్కెర ఫ్యాక్టరీలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని శ్రీ రామా సూర్య అండ్ ఇండస్ట్రీస్ రిజర్వుడు పీరియా చెరకు ఉత్పత్తిదార్ల మహాసభ తీర్మానించింది.

బొబ్బిలిలో జరిగిన ఈ మహాసభకు శ్రీ వెంకట కృష్ణాచార్యులు అధ్యక్షత వహించారు. 2 వేల మంది ప్రతినిధులు మహాసభకు హాజరయ్యారు.

ప్రదేశ్ చెరకు ఉత్పత్తిదార్ల సంఘ కార్యదర్శి శ్రీ ఎం. బాబూరావు మహాసభను ప్రారంభిస్తూ బొబ్బిలి,శీతానగరం, చల్లపల్లి, సీతాపురం, ఈ నాలుగు ఫ్యాక్టరీలు కలిసి సుమారు రు. 2 కోట్ల చెరకు రైతులకు బకాయి పడడంతో రైతుల పరిస్థితి అస్తవ్యస్తమైనదని దానికి తోడు ఈ సంవత్సరం వర్షాభావంవల్ల బొబ్బిలి, శీతానగరం ప్రాంతంలో పంటలు పండని పరిస్థితి ఏర్పడిందని అన్నారు.

75-76 సంవత్సరానికి బొబ్బిలి, శీతానగరం సుగర్ ఫ్యాక్టరీలు రైతులకుచెల్లించాల్సిన సుమారు రు. 60 లక్షలు బకాయి చెల్లించాక, త్వరలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే త్రైపాక్షిక సమావేశం జరిగాక మాత్రమే ఆ ఫ్యాక్టరీలను చెరకు సరఫరా చేయాలని మహాసభ తీర్మానించింది.

బొబ్బిలి, సాలూరు ప్రాంతంలో దాదాపు 40 వేల ఎకరాలకు నీరు సరఫరా చేసే వెంగళరాయ రిజర్వాయర్ నిర్మాణాన్నిప్రారంభించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వెంగళ రావును, నీటియం ఇరిగేషన్ మంత్రి శ్రీ కృష్ణమూర్తినాయుడును అభినందిస్తూ తీర్మానించారు.

ఏటా 50 లక్షల టన్నుల ఆహార ధాన్యాల వృధా

గిడ్డంగి సౌకర్యాలు లేక

న్యూఢిల్లీ, నవంబరు 7 502 కోట్ల రూపాయలు విలువచేసే 50 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు వృధా అవుతున్నాయని శ్రీఆర్జిచెప్పారు. నిల్వచేయడంలో,పదిలపరచడంలో ఆధునికమైన పద్ధతులను అభివృద్ధి చేయడం ద్వారా, యీ నష్టాన్ని పూడ్చాలని అన్నారు.

ఆహారధాన్యాలు, ఎరువుల్లో స్వయం సమృద్ధి సాధిస్తే ప్రపంచంలో భారతదేశం బలోపేతం అయినదేశంగాఆవిర్భవించగలదని ఆర్జి అన్నారు.

ఆహార ధాన్యాలను నిల్వచేసి, పదిలపరచడంలో ఆధునికమైన పద్ధతుల అభివృద్ధి చేయాల్సిన అవసరాన్ని కేంద్ర పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ ఏ. సి. ఆర్జి యిక్కడ పత్రికాగోష్ఠి చేస్తూ తెలిపారు.

కేంద్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన బహుమతి ప్రదాన పుత్సవంలో ఆయన ప్రసంగించారు.

నిల్వచేసే సౌకర్యాలు తగినంతగాలేని కారణంగా ప్రతి సంవత్సరం భారతదేశంలో

లెటర్ నం. డి. డి. డి 3/ 6430 ఎమ్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

నీటి పారుదల & విద్యుచ్ఛక్తి శాఖ

మధ్యతరహా నీటిపారుదల పథకాలు

టెండరు నోటీసు నెం. 18/76-77

1 నుండి III తరగతులకు చెందిన రిజిస్టర్డైన కాంట్రాక్టర్ల నుండి 28.11.76 మధ్యాహ్నం 3 గంటలవరకు సూపరింటెండింగ్ ఇంజనీర్, నీటిపారుదల అండ్ ఎడ్యుక్యుకేషన్, నీటిపారుదల విభాగం, ఏలూరు, వ.గో. జిల్లా సీలుచేయబడిన టెండర్లను స్వీకరిస్తారు. టెండరుదారుల లేదా వారి అధికార పూర్వక ప్రతినిధుల సమక్షంలో అదే రోజు సాయంత్రం 4 గంటలకు టెండర్లు తెరవబడతాయి.

ఇ.ఎం.డి.

క్రమ సంఖ్య	పనివివరం	బ్యాంక్ డిపాజిట్ రూపంలో	బ్యాంకు గ్యారంటీ రూపంలో	కాంట్రాక్టు వ్యవధి	నిర్మాణం	పూర్తయిన తేదీ
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)
	కొంగువారి గూడెంవద్ద ఎర్రకాల్వ రిజర్వాయరు పథకం					
సబ్ వర్కు; 1.	ఏలూరు జంగారెడ్డి గూడెం రోడ్డులో 48 20 కి. మీ. నుండి కొంగువారి గూడెంకు అప్రోచ్ రోడ్డు చేయుట.	రు. 3,300/-	రు. 2,200/-	రు. 9నెలలు	రు. 2,00,000	30.11.76

1. సీలుచేయబడిన కవరులో టెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీర్, నీటిపారుదల విభాగం. ఏలూరు. వ. గో. జిల్లాకు పంపాలి. కవరుపై టెండరుదారుల పేర్లు, చేపట్టదలచిన పని స్పష్టంగా వ్రాయాలి.

2. టెండర్ షెడ్యూల్‌కై దరఖాస్తు చేరవలసిన ఆఖరుతేదీ 17.11.76.

3. టెండర్ షెడ్యూల్ మరీదును ట్రెజరీలో "882 పి. డబ్ల్యు. రెమిటెన్సెస్, పి. డబ్ల్యు. iii అండర్ రెమిటెన్సెస్ పేరు క్రింద ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డి. ఎన్. డివిజన్, ఏలూరు. వ. గో. జిల్లాకు జమచేయాలి. టెండర్ షెడ్యూల్‌కై పంపే దరఖాస్తులో ఈ చలానా జతచేయాలి.

4. 19-11-76 నుండి ఆఫీసు పనివేళలలో సూపరింటెండింగ్ ఇంజనీర్, నీటిపారుదల విభాగం ఏలూరు వారి కార్యాలయం నుండి షెడ్యూళ్లు పొందవచ్చు.

5. సూపరింటెండింగ్ ఇంజనీర్, నీటి పారుదల విభాగం, ఏలూరు, ఏ కారణం తెలుపకుండా ఏ ఒక్క లేదా అన్ని దరఖాస్తులు తిరస్కరించే హక్కు కలిగి యున్నారు.

(సం.) ఎస్. వి. లక్ష్మీపతిరావు

సూపరింటెండింగ్ ఇంజనీర్

నీటిపారుదల విభాగం, ఏలూరు

Dipr 1776/76 28-10-76

ఎ.డి.యం.కె కు హండే రాజీనామా

మద్రాసు, నవంబరు 7

అఖిలభారత అన్నా డి.యం.కె. కేంద్ర కార్యాలయం కార్యదర్శి శ్రీ హెచ్. వి. హండే పార్టీకి రాజీనామా చేశారు.

పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. జి. రామచంద్రన్‌కు ప్రాసిన రాజీనామా లేఖను శ్రీ హండే నేడిక్కడ పత్రికలకు విడుదల చేశారు.

యూకోబ్యాంక్ వ్యక్తుల చరిత్ర నం. 2

హర్‌బిందర్ సింగ్.
తన తండ్రి పదిలి వెళ్లినదాన్ని 5 రెట్లు ఎలా వృద్ధి చేసాడో చూడండి.



కుటుంబ ఆస్తి పంపకాలు అయిపోయాక, హర్‌బిందర్ సింగ్‌కు కొంత ఆస్తి కల్పివచ్చింది. యీ బాబాదేవిలాల్ హర్తి దేవిగారి లాయర్ యూకోబ్యాంక్ మిత్రుడు. ఇతడ్వారా హర్‌బిందర్‌కు కల్పి. అతనికి స్వంత వ్యాపారం ప్రారంభిద్దామనే వుద్దేశం వున్నట్లు తెల్పింది.

యూకోబ్యాంక్ ఫిక్సెడ్ డిపాజిట్‌లో డోడింబిన రెకరింగ్ డిపాజిట్ స్కీమ్ హర్‌బిందర్‌కు పుక్తమైందని చెప్పాము. తను కనీ కలలన్నీ సఫలమయ్యే పథకం....నేను చేయబోయే పెద్ద పరిశ్రమలకు అనుబంధంగా వుపయోగపడగలదని చెప్పుకోతగ్గ యుక్తమాని.

మరో 5 లాభాలే పథకాలు యీ దిగువ తెలిపాను. వీటిలో ఏదోఒకటి మీకు పనికిరావచ్చును. అందువేత మీరు దాచుకున్న సొమ్ము ఎలా పెరుగుతుందో చూడాలంటే యూకోబ్యాంక్ వారి 6 వివిధ పథకాలున్నాయి. వేగే దయచే

మచిలీపట్టణంలో గత నాల్గవ తేదీ రాత్రి తుపాను బీభత్సానికి గురైన ఒకవీధిదృశ్యం.

మచిలీపట్నం ప్రాంతంలో తుపాను బీభత్సం

మచిలిపట్నం, నవంబర్ 6

నాల్గవతేదీ రాత్రి వీచిన పెనుగాలులు, తుపాను మూలంగా మచిలీపట్నం, పరిసర ప్రాంతాలలో ప్రజాజీవనం స్తంభించిపోయింది. అనేక భవనాలు నష్టం వాటిల్లింది. ముఖ్యంగా పేదలు నివసించేచోటల్లో నష్టం ఎక్కువగా వుంది. సర్కారుకోటలో ఒక వ్యక్తి మృతిచెందాడని అధికారయుతంగా గాను, మరో అనధికారంగా మరో ఐదుగురు మృతిచెందినట్లు తెలుస్తోంది.

వరి తదితర పంటలకు విపరీతంగా నష్టం వాటిల్లింది. ముఖ్యంగా మసూరి దెబ్బ తింది. తరకటూరు, గూడూరు, ఆకుల మన్నాడు గ్రామాల్లో ముగురు, పల్లకోటలో వసిపాన, ఒక పెద్దు కూలడం మూలంగా రెండు గేదెలు మృతిచెందాయి.

పట్టణంలోని అనేక పేటలు జలమయమయ్యాయి. చిన్నాపురంవద్ద చేగంకోడు, నెల్లి తిప్పవద్ద ముచుగుకాలువకు గండ్లుపడి పొలాలు జలమయమయ్యాయి.

పోలాటి తిప్పవద్ద గొర్రెలు వద్ద కాపాలా వుంటున్న వ్యక్తి చలికి దిగుసుకు పోయాడు. మచూరు 400 గొర్రెలు నష్టం జరిగింది. మంగినపూడివద్ద వేటకు వెళ్ళిన 13 మంది జాలర్లు గల్లంతయ్యారు. తుమ్మలపాలెంలో 170 ఇండ్లు కూలిపోయాయి. చేపాయిపేట గోసంఘం వెనుక పాలాల్లో నివసిస్తున్న 40 హరిజనుల ఇండ్లు నేలమట్ట మయ్యాయి.

పెడన కప్పలదొడ్డి, నాయనవరం, పల్లకోట ప్రాంతాల్లో చేనేత కార్మికులకు అపారనష్టం. పోలవరం గ్రామ కమ్యూనిస్టు శాఖ అధ్వర్యాన ఆర్. డి. ఓ కు కలసి సహాయానికై విజ్ఞప్తి చేశారు. తగు చర్యలు గైకొంటానని ఆర్. డి. ఓ. వాగ్దానం చేశాడు.

తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి విజ్ఞప్తి

తుపానువల్ల సంభవించిన నష్టం అతి కంగావుంది. ఒక్క పెడన గ్రామంలోనే దాదాపు రు. 35 లక్షలు నష్టం కల్గిందని అంచనా. 90 శాతం పాకలుకూలిపోయాయి. వీటి నిర్మాణానికి కనీసం 20 రోజులు పడుతుంది. అన్నరకాల పశువులు ప్రజలు ముఖ్యంగా రైతాంగం ఏవరీత నష్టానికి గురయ్యారు.

కనుక ప్రభుత్వం వెంటనే విచారించి తాలూకాలో పరిస్థితిని సమీక్షించి తగు సహాయ చర్యలు గైకొనాలని తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ మెట్ల వీరయ్య ఒక ప్రకటనద్వారా విజ్ఞప్తి చేశారు.

విజయవాడ, సోరంకి

ఫిర్కాలలో నష్టం

తుపాను వల్ల విజయవాడ, పోరంకి తమలపాకు రోటులు, అరటి, చెరకు, పత్తి, పసుపు తదితర వాణిజ్య పంటలకు అపార నష్టం కల్గింది. నష్టం కోట్లలో ఉంటుందని అంచనా.

ఫిర్కాలలో నష్టం

తుపాను వల్ల విజయవాడ, పోరంకి తమలపాకు రోటులు, అరటి, చెరకు, పత్తి, పసుపు తదితర వాణిజ్య పంటలకు అపార నష్టం కల్గింది. నష్టం కోట్లలో ఉంటుందని అంచనా. 90 శాతం పాకలుకూలిపోయాయి. వీటి నిర్మాణానికి కనీసం 20 రోజులు పడుతుంది. అన్నరకాల పశువులు ప్రజలు ముఖ్యంగా రైతాంగం ఏవరీత నష్టానికి గురయ్యారు.

కనుక ప్రభుత్వం వెంటనే విచారించి తాలూకాలో పరిస్థితిని సమీక్షించి తగు సహాయ చర్యలు గైకొనాలని తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ మెట్ల వీరయ్య ఒక ప్రకటనద్వారా విజ్ఞప్తి చేశారు.

విజయవాడ, సోరంకి

ఫిర్కాలలో నష్టం

తుపాను వల్ల విజయవాడ, పోరంకి తమలపాకు రోటులు, అరటి, చెరకు, పత్తి, పసుపు తదితర వాణిజ్య పంటలకు అపార నష్టం కల్గింది. నష్టం కోట్లలో ఉంటుందని అంచనా. 90 శాతం పాకలుకూలిపోయాయి. వీటి నిర్మాణానికి కనీసం 20 రోజులు పడుతుంది. అన్నరకాల పశువులు ప్రజలు ముఖ్యంగా రైతాంగం ఏవరీత నష్టానికి గురయ్యారు.

కనుక ప్రభుత్వం వెంటనే విచారించి తాలూకాలో పరిస్థితిని సమీక్షించి తగు సహాయ చర్యలు గైకొనాలని తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ మెట్ల వీరయ్య ఒక ప్రకటనద్వారా విజ్ఞప్తి చేశారు.

తిరువూరు, విస్సన్నపేట, పైలవరం కంచకచర్ల భూములకు సాగర్ నీరు

1981 నాటికి సరఫరా చేయడం జరుగుతుందని మంత్రి శ్రీ చనుమోలు వెంకటరావు వెల్లడి

పైలవరం, నవంబర్ 7

1981 నాటికి తిరువూరు, విస్సన్నపేట, పైలవరం, కంచకచర్ల బ్లాక్‌లోని భూములకు నాగార్జునసాగర్ కాలువల నీరు వస్తుందని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి శ్రీ చనుమోలు వెంకటరావు యిక్కడ చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ అవతరణ వినోత్సవాల సందర్భంగా పైలవరం సమితిలోని కోదూరు గ్రామంలో యువక మండలి సభ్యులు శ్రమదానం ద్వారా వేసిన 2 వర్షాంగుల రోడ్డు ప్రారంభోత్సవంచేస్తూ ఆయన పై విషయం వెల్లడించారు.

కోదూరు, గణపవరం, వెల్లటూరు, వెలగలేరు గ్రామాలలోని కార్మికుల సహకార సొసైటీల సభ్యులకు వారికి మంజూరు చేసిన ఇందిరమ్మ భూమికి పట్టాలిచ్చే కార్యక్రమం జరుగుతుందని, పైలవరం సమితిలోని రోలుకోడు గ్రామంలో మూడు బోరులు వేయడంద్వారా 165 ఎకరాలను నాగార్జునసాగర్ కాలువద్వారా కృష్ణాజిల్లా షెడ్యూలు కులాల సహకార సంఘం లిమిటెడ్‌కి రు. 1.10 లక్షలు మంజూరు చేసిందని కూడ ఆయన వివరించారు.

విస్సన్నపేట సమితిలో రు. 5 వేల బడ్జెట్‌లో నిర్మించిన పెద్దవుడి అస్పత్రి భవనానికి ఆయన ప్రారంభోత్సవం చేశారు. ఈ మొత్తాన్ని అదే గ్రామానికి చెందిన శ్రీ గూడవల్లి బసవయ్య వితరణగా యిచ్చారు.

పైలవరం సమితిలోని రోలుకోడులో పంచాయితీ భవనానికి ప్రాథమిక సహకార సంఘాలవారు 1975 తరువాత 30 వేల మంది రైల్వే ఉద్యోగులకు కుటుంబ నియంత్రణ అవసరేషన్లు చేశామని అన్నారు.

తలుపులుపడ్డ 13 మంది జాలర్లు గల్లంతు

మచిలీపట్నం, నవంబర్ 6

మచిలీపట్నం సమీపంలోగల తల్లపోలు గ్రామానికి చెందిన 13 మంది జాలరు మొన్న రాత్రి సముద్రంలోకి వెళ్ళి తుపానులో చిక్కుకు పోయారు.

సముద్రంలో పడిన కొన్ని ఖాళీ నావ అదే ఒడ్డుకు చేర్చేందుకు ఈ జాలర్ల మొన్న రాత్రి సముద్రం ఏవరలో సముద్రంలోకి వెళ్ళారు. దీని ఆధారం తెలియ వలేదు.

నీరోపంచిన పడవ మధ్యాహ్నం అస్వీకరులు సముద్రంలోకి వెళ్ళారు.

తమిళనాడులో బియ్యం ధరల తగ్గుదల

మద్రాసు, నవంబర్ 6

అంధ్రప్రదేశ్ నుండి తమిళనాడుకు బియ్యం రవాణావల్ల తమిళనాడులోని కొనుగోలుకేంద్రాలలోని బియ్యం ధర కొద్దిగా తగ్గినట్టు ఇక్కడికి సమాచారం అందింది.

మద్రాసు, కోయంబత్తూరు, సేలం, తిరుచరాపల్లి, నాగర్‌కోయిల్‌లలో కిలోకు 15 పైసలు 30 పైసల వరకు తగ్గినట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు.

దక్షిణ మధురలం ఏర్పాటు తరువాత అంధ్రప్రదేశ్‌నుండి 10 వేల టన్నులు, కర్నాటక నుండి 600 టన్నుల బియ్యం ఇది మరి రాష్ట్రానికి చేరుతున్నాయని అయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ నుండి మరో 14,500 టన్నుల బియ్యం రవాణాలో వున్నాయని ఈ వారాంతానికి 2,000 టన్నుల బియ్యం రాష్ట్రానికి అందవచ్చు నని అయన అన్నారు.

ఒక నెల కాలంలో మరో 21,000 టన్నుల బియ్యం అందించవచ్చు నని ప్రస్తుత ఎంబర్గో తెలియ చేస్తున్నదన్నారు.

మున్సిపల్ కార్మికులకు ఎంప్లాయ్‌మెంట్ నిబంధనల సడలింపు

హైదరాబాద్, నవంబర్ 6

మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లలో స్వీపర్లు, డ్రైవర్ క్లీనర్లు, స్కావెంజర్లు తదితర ఉద్యోగాలను ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజి చట్టం ప్రకారం భర్తీ చెయ్యాలనే నిబంధనలను సడలిస్తూ రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

ఇలాంటి ఉద్యోగాలను ఎస్సీలు, ఎస్టీ వ్యక్తులు వెనుకబడిన అణగారిన కులాలకు చెందిన వ్యక్తులైనందున సుదూరంలోవున్న ఎంప్లాయ్‌మెంట్ ఆఫీసులలో తమ పేర్లు నమోదు చేసుకోవడం కష్టమైన పని. ఈ ఉద్యోగాలను సామాన్యంగా ఏ యితర వర్గాల ప్రజలు స్వీకరించడానికి సంసిద్ధ పడరు.

దీనిని దృష్టిలో పెట్టుకుని వారికి ఈ ఉద్యోగాలు వారసత్వంగా కొనసాగుతున్న దృష్ట్యా ఎంప్లాయ్‌మెంట్ చట్ట పరిధి నుండి తొలగించాలని ఆంధ్ర ప్రదేశ్ మున్సిపల్, పంచాయతీ కార్మికుల ఫెడరేషన్ (గుంటూరు) ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌లు చేసిన విజ్ఞప్తుల మేరకు ప్రభుత్వం ఈ నిర్ణయం చేసింది.

ఈ ఉత్తర్వు ప్రకారం పై కేటగిరీలకు చెందిన వ్యక్తులు ఉద్యోగములో వుంటూ తనిపోతే వారి కుమారుడు, కుమార్తె లేదా భర్త లేదా భార్య ఆ ఉద్యోగంలో నియమించబడాలి.

ఈ ఉత్తర్వులు 1976 డిసెంబరు 27 కు అయిదు సంవత్సరాల పూర్వం తనిపోయిన వారికి కూడా వర్తిస్తాయి. (వి. వి.)

కవర్థి హర్షం

హైదరాబాదు, నవంబరు 6

ఎ. పి. టి. యు. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. వి. ఎస్. కవర్థి మున్సిపల్ కార్మికులకు సంబంధించిన కార్యక్రమంతో చేసిన ప్రకటనపట్ల హర్షం వెలిబుచ్చుతూ ఈ క్రింది ప్రకటన చేశాడు.

ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ కార్మికుల ఫెడరేషన్, ఎ. పి. టి. యు. సి. లు దీర్ఘ కాలంగా మున్సిపల్ కార్మికులకు ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజి పరిధినుండి మినహాయించాలని ఆందోళన చేస్తున్నాయి.

ఈ సమస్యపై కార్మికులలోగల తీవ్ర ఆందోళనను గుర్తించి 18-10-76 తేదీ గల నెం. 941 ప్రభుత్వ ఉత్తర్వు జారీ చెయ్యడాన్ని హర్షిస్తున్నాను.

ఈ జి. ఓ మున్సిపల్ కార్మికుల అనేక సమస్యలపరిష్కారానికి సంతృప్తి పరుస్తుంది. ఈ ప్రభుత్వ ఉత్తర్వులు పరికటించినందుకు కార్మికశాఖ మంత్రి శ్రీ అంజయ్యను ఎ. పి. టి. యు. సి తరపున అభినందించాను.

(వి. వి.)

హైదరాబాద్‌లో మెకనమారా కార్యక్రమం

హైదరాబాదు, నవంబరు 6

భారతదేశంలో వారం రోజుల పర్యటనకు వస్తున్న ప్రపంచ బ్యాంక్ అధ్యక్షులు రాబర్ట్ మెక్‌నమారా కలకత్తానుండి హైదరాబాద్‌కు యీనెల 8 వ తేదీ ఉదయం 8.15 గంటలకు వస్తారు.

హైదరాబాద్‌లో ఆయన పటంచెరువు, ఇక్రిసాట్, బి.హెచ్.ఇ.ఎల్ లను సందర్శిస్తారు. రాష్ట్ర గవర్నర్ విశ్రాంతులేక్కడో పార్లాంటాడు. ఆర్. ఆర్. ఎల్‌లో సి. ఎస్. ఐ. ఆర్. డైరెక్టర్ జనరల్ శ్రీ నాయుడమ్మ కరీంనగర్ గ్రామీణ అభివృద్ధి ప్రాజెక్టును గురించి మెక్‌నమారాకు వివరిస్తారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి, యితర అధికారులతో చర్చలు జరుపుతారు. అనంతరం ఆయన జి. ఎ. ఎఫ్. విమానంలో ఢిల్లీకి బయలుదేరి వెళతారు.

కుటుంబ నియంత్రణ రైలు

కలకత్తా, నవంబరు 6

"పరిమిత కుటుంబం" సందేశం ప్రాధాన్యతను తన ఉద్యోగులకు వివరించే నిమిత్తం తూర్పు రైల్వే "ప్రత్యేక కుటుంబ నియంత్రణ రైలు" ప్రవేశపెట్టింది.

ఈ రైలులో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లకు అవసరమగు సౌకర్యాలతో పాటు కుటుంబ నియంత్రణపై పోస్టర్ ప్రదర్శనను కూడా ఏర్పాటు చేశారు. తూర్పు రైల్వే జనరల్ మేనేజరు శ్రీ జె. సిహెచ్ హోల్డ్ సెప్టెంబర్‌లో ఈ రైలును నిన్న వంటలాది ప్రధానోద్యోగుల హర్షధ్వానాలమధ్య ప్రారంభోత్సవం చేశారు.

తూర్పు రైల్వే చీఫ్ మెడికల్ ఆఫీసరు శ్రీ ఎవి.జల్వ్. కోరెలో ఏలేకరులతో మాట్లాడుతూ 1975 తరువాత 30 వేల మంది రైల్వే ఉద్యోగులు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేశామని అన్నారు.

గ్లాస్ కుంభకోణంలో కరుణానిధికి 30 వేలు లంచం

మద్రాసు, నవంబర్ 6

మద్రాసులోని గ్లాస్ థియేటర్ యజమాని పరదరాజ పిళ్లైకి ప్రయోజనం కలిగించే విధంగా నగర రాజధాని రక్షణ చట్టాన్ని సవరించి నందుకు ఆనాటి ముఖ్యమంత్రి కరుణానిధికి రూ. 30 వేలు లంచం ముట్టిందని సర్కారియా కమిషన్ ముందు సాక్షి నేడు చెప్పాడు.

చక్కెర కుంభకోణంపై సాక్ష్యం తీసుకుంటున్న కమిషన్ నేడు భోజన సమయం అనంతరం దీనిపై సాక్ష్యం విన్నది.

కీ॥ శే॥ పరదరాజ పిళ్లై కుమారుడు శివరామ సుబ్రహ్మణ్యం సాక్ష్యమిచ్చారు.

కేసులో ఆరోపణ మేరకు - మద్రాస్ మౌంట్‌రోడ్‌లో ఒక భూభాగాన్ని 1938 లో మంకలదాస్ కుటుంబంనుండి పరదరాజపిళ్లై 15 ఏళ్ళ లీజుకు తీసుకున్నారు. తిరిగి దానిని 1964 వరకూ ఏడేళ్ళపాటు పొడిగించారు. లీజు ఒప్పందం మేరకు అభివృద్ధిలో రు. 60 వేల విలువచేసే భవనాన్ని పిళ్లై నిర్మిస్తారు.

లీజు గడువు ముగిసిన తర్వాత ఏడాదికి 3 శాతం మినహా రు. 5 వేలకు భూమిని యజమాని చెల్లించి భవనాన్ని తీసుకుంటాడు. కాని 1964 లో లీజు ముగిసే సమయానికి యీ ఆస్తి విలువ రు. 25 లక్షలకు పెరిగింది. కనుక దానిని అప్పగించడం పిళ్లైకు ఇష్టం లేదు. తర్వాత కేసు మద్రాసుహైకోర్టుకు, సుప్రీం కోర్టుకు వెళ్ళి.

హైకోర్టులో పిళ్లై కేసు గెలిచాడు. గాని సుప్రీం కోర్టులో ఓడిపోయాడు. అరు నెలల లోగా ఆస్తిని అప్పగించాలని సుప్రీంకోర్టు పిళ్లైను ఆదేశించింది. ఈ ఉత్తర్వును రద్దు చేయడానికి పిళ్లై రాష్ట్ర ప్రభుత్వానికి పిటిషన్ పెట్టి దాన్ని సాధించుకోవడానికి కరుణానిధికి రు. 30 వేలిచ్చాడు.

ఈ విషయంలో తన తండ్రి పిళ్లైకు ఇద్దరు మిత్రులు కోదండ్రారని శివరామ సుబ్రహ్మణ్యం చెప్పారు. 1971 సంవత్సరం నుండి 1972 ఫిబ్రవరివరకూ పిళ్లై జబ్బులో అస్పత్రిలోవున్నారుకనుక సవరించేందుకై శాసనసభ్యుల సంతకాలు సేకరించడానికి న్యాయవాది శాసన సభ్యులైన శ్రీ పతి ఆనంద నాయకి, సుందరం లను కలుసుకో వలసిందిగా 1972 జనవరిలో తండ్రి తనను కోరారన్నారు.

పై శాసనసభ్యులిద్దరూ నాటి అధ్యక్ష కాంగ్రెస్ పార్టీకి చెందిన వారని తెలిపారు. శ్రీపతి ఆనందనాయకి, శ్రీ సుందరం, మరికొందరు శాసనసభ్యులను కలుసుకొని తాను పిటిషన్ లిచ్చినట్లు చెప్పారు.

ఒకరోజు తండ్రి తనను పిలిచి ఇరవైవేల రూపాయలు 30 వేలను కరుణానిధికి అందజేయవలసి ఈ విషయమై ఏర్పాట్లుచేశానన్నారని సాక్షి చెప్పాడు.

అనంతరం కరుణానిధి ఇంటికివెళ్ళి ఆ డబ్బు అందజేసినట్టానన్నాడు.

రు. 13 లక్షల చక్కెర లంచం

మద్రాసు, నవంబరు 6

స్వేచ్ఛా విపణిలో లెవీ చక్కెర అమ్మకానికి 1970-71 లో అనుమతినిచ్చినందుకు ప్రత్యేకంగా మాజీముఖ్యమంత్రి శ్రీ కరుణానిధికి రు. 13.23 లక్షలు ముట్టిందని సర్కారియా కమిషన్ ముందు నేడు సాక్ష్యం చెప్పారు.

వివిధ మిల్లులనుండి పనులు చేసిన డబ్బును తాను మస్తాన్ ఖానితోపాటు 15 సార్లు కరుణానిధికి అందజేశానని అరుణాచలం చెప్పాడు. కాంగ్రెస్ పార్టీ సి. పూడురి పిళ్లై (దక్షిణ భారత చక్కెరమిల్లుల సంఘం తమిళనాడు శాఖకు నాటి అధ్యక్షుడు) సాక్ష్యమిచ్చాడు. ఒక్కసారి మాత్రమే ముఖ్యమంత్రి ప్రైవేటు సెక్రటరీ ద్వారా అందజేశానన్నాడు.

తర్వాత ప్రతిసారీ ముఖ్యమంత్రి తనను అభినందించారని శ్రీ పిళ్లై తెలిపాడు.

ఈ చెల్లింపులకు సంబంధించిన చీటీలను ఎప్పటికప్పుడు నాశనం చేశానన్నాడు.

సవరణ 1 సాక్ష్యాన్ని కోరసాగిస్తూ "చక్కెర కుంభకోణం" గురించి మరిన్ని వివరాలను ఆయన తెలిపాడు.

సౌరభక్తులా !

కరుణానిధికి తాడెప్పుడూ ఉదయం 8-30 గంటలకుముందే డబ్బు అందజేసే వాణ్ణని మాజీ పిళ్లై ఇప్పుడంలో "మీరు ఉదయం నుండి భక్తులా ?" సూర్యోదయంలోనే నిద్రలేస్తారా? ఉదయిస్తున్న సూర్యుణ్ణి లేదా అస్తమిస్తున్న సూర్యుణ్ణి మీరు ఆరాధిస్తారా? అని కమిషన్ అడగా "మీరనే దేల్కాంటాను 5-30 గంటలకు ముందే లేస్తాను" అని పిళ్లై చెప్పాడు.

రాష్ట్రంలో సోవియట్ పత్రికలకు నకిలీ ఏజెంట్లు మురా

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ హెచ్చరిక

విజయవాడ, నవంబరు 6

సోవియట్ పత్రికల ఏజెంట్లమని చెప్పుకుంటూ రాష్ట్రంలో అనేకమందిని మోసం చేసి డబ్బు కాజేసిన నలుగురు వ్యక్తుల ఉదంతం నేడక్కడ వెల్లడయింది.

సోవియట్ పత్రికలను సాధికారమైన ఏజెన్సీగల విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ ఒక ప్రకటనలో ఈ విషయం తెలిపింది. నకిలీ ఏజెంట్లనట్ల జాగ్రత్తలో వ్యవహరించాలని హెచ్చరించింది.

సోవియట్ పత్రికలకు "పీపుల్స్ లిటరేచర్ సెంటర్" (9895 నవాబ్‌గంజ్, ఢిల్లీ) వారు గతంలో ఏజెంట్లుగా ఉండేవారు. కాని ఇది యీ ఏడాది సెప్టెంబర్ 10 నుండి రద్దయింది.

హర్యానాకు చెందిన నలుగురు ఆంధ్రప్రదేశ్‌లో పర్యటిస్తూ తామంతా పీపుల్స్ లిటరేచర్ సెంటర్ ప్రతినిధులమే నని చెప్పుకుని బోగస్ రసీదులిస్తున్నారు. వీరు నరేష్ కుమార్, రాజీవ్, రాజ్‌కుమార్, రాకేష్ కుమార్.

వీరు ఆంధ్రప్రదేశ్‌లోనే కాక ఇతర రాష్ట్రాలలో కూడా పర్యటించారని తెలియవచ్చింది. ఆగస్టులో ఒరిస్సాలో పర్యటించి సెప్టెంబర్‌లో మనరాష్ట్రానికి వచ్చారు. శ్రీకాకుళం, విశాఖ, తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణా, నల్గొండ, ఖమ్మం, గుంటూరు జిల్లాలలో పర్యటిస్తున్నారు.

అర్. టి. సి. డ్రైవర్‌పై అఘాయిత్యం

కావలి, నవంబరు 2

కావలి - మొగిలివల్ల ఆర్. టి. సి. బస్ యీనెల 25 న కందుకూరు బస్సుస్టాండుకు చేరుకున్నది. బస్సునిండా జనం వున్నారు. బస్సును మెరసాని సుబ్బారావు అను డ్రయివరు డ్రయివుచేస్తున్నాడు. బస్సు ఆగక ముందే, బస్సులోని ప్రయాణికులు దిగక ముందే, బయటవున్న జనం తలుపులుతీసి ఎక్కబోవుచుండగా అలాచేసినచో ప్రాణాపాయం జరుగగలదని, బస్సుసురిపన్న చేయవలసివున్నదని. డ్రైవరుతనసీటులో నుండి వెళ్ళి ప్రయాణీకులతో చెప్పుచుండగాడ్రయివరు తన సీటువద్దగల, తలుపును తీసుకొని, బస్సులోకి దిగి తిడుతని నాయుడు అనువతను ఎక్కుచుటకు ప్రయత్నింపగా, ఆ విధంగా ఎక్కబూడదన్నందులకు, అతను, డ్రయివరును బంతబూపుకు తిట్టుతూ, "నేనెవరో మీకు తెలియదట్రా" అంటూ డ్రయివరుపైకి దౌర్జన్యముగా వచ్చి దాడి చేసి, తన చొక్కా పట్టుకొని క్రిందికిలాగి, చెప్పుతో చేతులతో బాగాకొట్టి, ఇటువలాటు తీసుకొని గుండెమీద కొట్టినాడు అంతట కండక్టరు అడ్డముపడ్డినాడు. లేనిచో డ్రయివరును ప్రాణాపాయం జరిగియుండేది.

పడిపోయిన డ్రయివరును కండక్టరు, పోలీసు స్టేషనుకు తీసుకొని పోగా, పోలీసువారు డ్రయివరును హాస్పిటల్‌లో చేర్చినారు.

మైకా ఎగుమతి వాణిజ్యం స్వాధీనానికి విజ్ఞప్తి

గూడూరు, నవంబరు 6

మైకా ఎగుమతి వాణిజ్యాన్ని పూర్తిగా ప్రభుత్వమే స్వాధీనం చేసుకోవాలని ఒక వేళ అది సాధ్యంకాకపోతే మైకా పరిశ్రమ రంగంలోని బలహీన వర్గాన్ని రక్షించడానికి ఎగుమతి వాణిజ్యాన్ని పరిమితంగానైనా స్వాధీనం చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ మైకా లేబర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ సి. సి. సుబ్బయ్య ఇటీవల ఒక ప్రకటనలో కోరారు.

40 శాతం మైకా ఎగుమతి వాణిజ్యాన్ని స్వాధీనంచేసుకోవడం జరుగుతుందని 1975 మార్చిలో ప్రభుత్వం ప్రకటించింది. అయితే ఎగుమతిదారుల తర్వాత ప్రభుత్వంపై వత్తిడి తెచ్చి పై ప్రకటనను ప్రభుత్వంతో రద్దు చేయించారు.

ఇప్పుడు మొత్తం వాణిజ్యం ప్రైవేటు ఎగుమతిదారుల చేతులలోనే జరుగుతోంది.

పరిణామం చిన్నచిన్న డీలర్లు చిన్నచిన్న మైకా యజమానులు ఎగుమతిదారుల దయాదాక్షిణ్యాలపై బతకవలసి వచ్చింది.

ఇదే పరిస్థితి ఇలాగే కొనసాగితే చిన్న గనులు మూసివేసుకోవలసి వస్తుంది. పరిణామం అనేక మంది కార్మికులు నిరుద్యోగులవుతారు. కనుక తక్షణమే ప్రభుత్వం మైకా ఎగుమతి వాణిజ్యాన్ని పరిమితంగా మైకా స్వాధీనం చేసుకోవాలని ఆయన కోరారు. (వి. వి.)

గొర్రెల పెంపకం కేంద్రాలకు రుణాలు

ఒంగోలు, నవంబర్ 7

ప్రకాశంజిల్లాగూర్జేపురలో అంధ్రప్రదేశ్‌లవ తరణదినోత్సవాల సందర్భంగాజరిగిన ఉత్సవంలో జిల్లాసహకార సెంట్రల్ బ్యాంకు అధ్యక్షులు శ్రీ పాటిబండ్ల గోపాలస్వామి రెండు గొర్రెల పెంపకం కేంద్రాలకు ఒక్కొక్క కేంద్రానికి రు 2770ల చొప్పున రుణ సదుపాయాలను అందజేశారు.

నాగార్జున సాగర్ ప్రాజెక్టుక్రింద భూమి సాగుపరుచు గాను 80 మంది వ్యవసాయ కార్మికులకు కూడా ఆయన చెక్కులను అందజేశారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు శ్రీ వి. సత్యనారాయణ (యం. యల్. ఎ.) అధ్యక్షత వహించారు. శ్రీ గొట్టిపాటి హనుమంతరావు స్వాగతం పలికారు.

వ్యవసాయ ఉత్పత్తుల వేలం

కాకినాడ, నవంబరు 7

ఇటీవల ఇక్కడ అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో వ్యవసాయదారులకు గిట్టుబాటు ధర అధికం చేసేందుకు వేలం వేయబడింది.

ప్రైవేటు వర్తకులు తులవర్తకస్థులు కొనుగోలు చేసే పద్ధతిలో వేలం కార్యక్రమం నిర్వహిస్తున్నారు. (వి.వి.)

చైనాలో "ఖండన ప్రచారోద్యమం"

బాంగ్కాక్ (హుసాన్ రాష్ట్రం), నవంబరు 6

తొలగింపబడిన నలుగురు రాడికల్స్ నాయకుల దుర్మార్గపు జీవితాన్ని బహిర్గతం చేసేందుకై చైనా పార్టీ కేంద్ర కమిటీ జారీ చేసిన పద్యాన్ని ఉత్తర్వులను సంబంధించి దేశమంతటా "ఖండన ప్రచారోద్యమం" సాగుతోంది.

దక్షిణ చైనాలో మావో జన్మించిన హునాన్ రాష్ట్రంలో ప్రచారం ఉధృతంగా సాగుతోంది. రాష్ట్ర పక్షపాత కమిటీ స్థాయి సంఘ సభ్యుడు సన్ ఇన్-యున్ తెలిపాడు.

యవ్వనంలో మావో జీవితం గడిపిన షావోషాన్ పట్టణంలోనూ బాంగ్‌షా రాజధాని జిల్లా తమిళ 4, 5 తేదీలలో పర్యటించిన ఫ్రెంచి విలేకరుల బృందానికి సన్ ఇన్-యున్ ఆ విషయం చెప్పాడు.

షాంఘై మునిసిపల్ మహిళా సంఘం చేసే ప్రచారంసందర్భంగా "కూలంకషమైన దర్యాప్తుకై" పార్టీ కేంద్ర కమిటీ ఉత్తర్వు చేసిందని, పార్టీలో వివిధస్థాయిల్లో దర్యాప్తు ముమ్మరంగా సాగుతోందని అన్నారు.

నలుగురి ముఠా తైవానీలను బహిర్గతం చేసే కార్యక్రమం చెడ్యాపితంగా సాగుతోందన్నారు.

సాయుధ పోరాటమే రొడీషియా విముక్తికి మార్గం

ఫ్రీటౌన్, నవంబరు 6

రొడీషియా స్వాతంత్ర్యాన్ని సాధించేందుకు సాయుధ పోరాటం మినహా మరో మార్గంలేదనిబిడుఅఫ్రికా అగ్రనేతలిద్దరు నేడు స్పష్టం చేశారు.

స్వల్ప సమావేశం అనంతరం విడుదల చేసిన ప్రకటనలో ఇరు రాష్ట్రాలు, ఉందా దేశాలు స్వాతంత్ర్యాన్ని సాధించడానికి సాయుధ పోరాటమే మార్గమని, శాశ్వతంగా శ్వేత వారం దాడులనుండి విముక్తి చేసేందుకు వీలవుతుందని పేర్కొన్నారు.

జింబాబ్వే ఇటీవల రొడీషియా దళాలు దాడి చేసిన విషయాన్ని రొడీషియాలో నెలకొని వున్న పరిస్థితిని సమీక్షించడానికి అగ్రనేతలిద్దరు అధ్యక్షులు జుర్కుత సమావేశమయ్యారు.

టాంజానియా స్టేట్ హౌస్‌లో జాంబియా. మొజాంబిక్. అంగోలా. టాంజానియా అధ్యక్షులు సమావేశం జరిపారు.

బోట్సువానా అధ్యక్షులు సెరెట్సె ఖామా గుండె జబ్బు కారణంగా హాజరుకాలేదు.

రాష్ట్రంలో నేడు సమావేశాలు

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ వారి ప్రకటన

విజయవాడ, నవంబరు 6

సోవియట్ పత్రికల ఏజెంట్లమని చెప్పుకుంటూ రాష్ట్రంలో అనేకమందిని మోసం చేసి డబ్బు కాజేసిన నలుగురు వ్యక్తుల ఉదంతం నేడక్కడ వెల్లడయింది.

సోవియట్ పత్రికలను సాధికారమైన ఏజెన్సీగల విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ ఒక ప్రకటనలో ఈ విషయం తెలిపింది. నకిలీ ఏజెంట్లనట్ల జాగ్రత్తలో వ్యవహరించాలని హెచ్చరించింది.

సోవియట్ పత్రికలకు "పీపుల్స్ లిటరేచర్ సెంటర్" (9895 నవాబ్‌గంజ్, ఢిల్లీ) వారు గతంలో ఏజెంట్లుగా ఉండేవారు. కాని ఇది యీ ఏడాది సెప్టెంబర్ 10 నుండి రద్దయింది.

హర్యానాకు చెందిన నలుగురు ఆంధ్రప్రదేశ్‌లో పర్యటిస్తూ తామంతా పీపుల్స్ లిటరేచర్ సెంటర్ ప్రతినిధులమే నని చెప్పుకుని బోగస్ రసీదులిస్తున్నారు. వీరు నరేష్ కుమార్, రాజీవ్, రాజ్‌కుమార్, రాకేష్ కుమార్.

వీరు ఆంధ్రప్రదేశ్‌లోనే కాక ఇతర రాష్ట్రాలలో కూడా పర్యటించారని తెలియవచ్చింది. ఆగస్టులో ఒరిస్సాలో పర్యటించి సెప్టెంబర్‌లో మనరాష్ట్రానికి వచ్చారు. శ్రీకాకుళం, విశాఖ, తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణా, నల్గొండ, ఖమ్మం, గుంటూరు జిల్లాలలో పర్యటిస్తున్నారు.

మోడరన్ కేఫ్ యజమాని మృతి

విజయవాడ, నవంబరు 6

విజయవాడలో మోడరన్ కేఫ్ హోటల్ యజమాని శ్రీ హెచ్. టి. వాసుదేవరావు నిన్న తెల్లవారు యామున గుండెపోటుతో మరణించారు.

ఆయన విజయవాడ హోటల్ యజమానుల సంఘం, కన్యక సేవా సంఘం అధ్యక్షులుగా, రోటరీక్లబ్ కార్యదర్శి సభ్యునిగా పనిచేశారు. ఆయన వయస్సు 65 సంవత్సరాలు, ఆయనకు భార్య, నలుగురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు వున్నారు.

శ్రీ వాసుదేవరావు మృతికి సంతాప సూచకంగా నిజయవాడలో నిన్న హోటళ్ళను మూసివేశారు.

పాలిచ్చే మేకపోతు

న్యూఢిల్లీ, నవంబర్ 7

రోజుకు 200 మిల్లీలీటర్ల పాలిచ్చే మేకను శాస్త్రజ్ఞులు కనుగొన్నారు.

ఉత్తర ప్రదేశ్

జెనీవా మహాసభ ఫలితాలు: జోషువా కోమో అభిప్రాయం

జెనీవా, నవంబరు 7

రొడీషియా సమస్యపై జెనీవా మహాసభ కొంత మేరకు ఫలితాన్ని సాధించిందని జాతీయ విముక్త ఉద్యమ నాయకుడు జోషువా కొమో నిన్న వెల్లడించారు. అయితే బ్రిటిష్ పాత్రను ఆయన విమర్శించారు.

బ్రిటిష్ అధ్వర్యాన జరుగుతున్న సంప్రదింపులు మొన్న నాయిదా పడిన అనంతరం మాట్లాడుతూ ఆయన పై విధంగా అన్నారు.

నిర్ణయించిన స్వాతంత్ర్య ప్రకటన తేదీకి సంబంధించిన సూత్రాన్ని తామంతా అంగీకరిస్తున్నందున కొంతమేరకు ఫలితాన్ని సాధించినట్లు తాను భావిస్తున్నానని ఆయన రాయటర్‌కు తెలిపారు.

రొడీషియాకు చట్టబద్ధమైన స్వాతంత్ర్యం త్ర్యం ఎప్పుడు అభిస్తుందన్న విషయంపై వివిధ గ్రూపులమధ్య యింకా అంగీకారం లేదని ఆయన అన్నారు.

"9 మాసాలని మేము, 15 మాసాలని బ్రిటిష్, దాదాపు 23 మాసాలని రొడీషియా పాలకులు చెప్పడం జరుగుతోంది"ని కోమో పేర్కొన్నారు.

ఈ మహాసభలో బ్రిటన్ తగినంత చురుకైన పాత్ర వహిస్తున్నట్లు భావిస్తున్నారా అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ. అదివాస్తవం కాదని ఆయన అన్నారు.

ఎటువంటి పురోగమనం లేనట్లయితే తమ ప్రతినిధివర్గం మహాసభలో పాల్గొనే సమస్యే వుండదని ఆయన వెల్లడించారు.

ముగాబే ప్రకటన

రొడీషియా భవితవ్యాన్ని నిర్ణయించేది ఆయుధాలు మాత్రమేనని, జెనీవా మహాసభ కాదని నిన్న యిక్కడి ప్రచురించిన ఒక ఇంటర్వ్యూలో జాంబియానాయకులు రాబర్ట్ ముగాబే వెల్లడించారు.

జెనీవాలో రీమంచే దినపత్రికతో మాట్లాడుతూ, జింబాబే భవిష్యత్తును ఆయుధాలు మాత్రమే నిర్ణయిస్తాయని తాను విశ్వసిస్తున్నట్లు ఆయన తెలిపారు. బ్రిటన్ తన అన్నివలస బాధ్యతలు వహించడానికి సంసిద్ధం గానట్లయితే, యిక్కడ కొంత మేరకైనా పరిష్కారం కనుగొనడం సాధ్యం కాదని తాను భావిస్తున్నానన్నారు.

రొడీషియా సమస్యకు కీలకం వాషింగ్టన్ లేక ప్రిటోరియాలో ఏమైనావుందా అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ, అమెరికా మాత్రమే వియత్నాంలో లాగా ఈ వ్యవహారాలను సంక్లిష్టం చేస్తున్నదని ముగాబే అన్నారు.

ఇయాన్ స్మిత్‌తో కిసింగర్ చర్చలు ?

రొడీషియా సమస్య పరిష్కారానికి సంబంధించి అమెరికా విదేశాంగ మంత్రి హెన్రీ కిసింగర్ రొడీషియా ప్రధాని ఇయాన్ స్మిత్‌తో కొత్తగా చర్చలు జరిపే అవకాశముందని టెడ్యూరాల్ ప్రతినిధి హార్లన్‌డేగ్స్ నిన్న యిక్కడ పేర్కొన్నారు.

రొడీషియాకు స్వాతంత్ర్యం ప్రకటించే తేదీ నిర్ణయానికి సంబంధించి మొన్న ప్రతిష్టంభనలో పడిన జెనీవా మహాసభను అత్యంత ఆసక్తితో కిసింగర్ పరిశీలిస్తున్నారని ఆయన చెప్పారు.

విదేశీ బ్లేడ్ల నాణ్యతలో అసలు రహస్యం

న్యూఢిల్లీ, నవంబరు 7

భారత బ్లేడ్ గ్లేడ్‌లు విదేశీ బ్లేడ్‌లకంటే ఎందుకు బాగా వుండవు ?

దీని వాలానికి జవాబు కనుగొనబడింది. జంషెడ్‌పూర్‌లోని నేషనల్ మెటలర్జికల్ లేబరేటరీ (యస్. యం. యల్.)కి చెందిన శాస్త్రజ్ఞులు శ్రీ పి. కె. గుహ, డాక్టర్ యస్. యస్. భట్నాగర్‌లు అరుదైన భారత బ్లేడ్లను, మూడు రకాల విదేశీ బ్లేడ్లను పరీక్షించిన అనంతరం యీ జవాబు కనుగొన్నారు. సైన్స్ రిపోర్టర్ పత్రికలో వారు కనుగొన్న అంశాలు ప్రచురించారు.

బ్లేడ్ తయారీ పద్ధతిలో తయారుచేసే స్టెయిన్‌లెస్ స్టీల్ కాఠిన్యంలో తన యోగంపై దాని పదును ఆధారపడి వుంటుందని ప్రజలు అనుకొంటారు. అయితే యిది నిజం కాదు. బ్లేడులు తయారుచేసే స్టెయిన్‌లెస్‌లో సమ్మేళనం స్వభావం నిర్ణయించబడదు. అయితే అసలు పదార్థం పదే రకటి. అదేమంటే దవి మెరుగులు దిద్దేటప్పుడు హార్డెనింగ్ అంటుకు పాటించడం కాకుండా తరిగి చర్యలు.

విచ్ఛిన్నకర శక్తుల పట్ల నిఘా అవశ్యకత

శ్రీమతి లుంబికా సోని ఉద్ఘాటన

కలకత్తా, నవంబరు 7

అత్యవసర పరిస్థితి సమీక్షించకపోతే యువజన కాంగ్రెస్ కార్యకర్తలు మరిన సమాజపు ఎదుర్కొనాల్సిన అవసరముందని యువజన కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి లుంబికా సోని నేడిక్కడ పేర్కొన్నారు

అత్యవసర పరిస్థితులు ముందులాగే పాత పద్ధతులను అనుసరిస్తున్న పక్షంలో అత్యంత బలహీనులు మెరుగవుతారని ఆమె అన్నారు.

పార్టీ కార్యకర్తలలో పాత దొరవాటు భావాలున్నాయి, దేశీ ఏకైక్యత పెంపొందించడం కన్నా అధికారం అధ్యక్షత పరిపాలనపై ఆసక్తి ఎక్కువగా వుంటుందని ఆమె హెచ్చరించారు.

న్యూఢిల్లీనుండి గౌహతి వెళుతూ ఆమె ఇక్కడి లగారు.

టాంజానియాలో మూనె బావి త్రవ్వకం

మూనె, ఖనిజ వాయువుల కమిషన్ చే

న్యూఢిల్లీ, నవంబరు 7

టాంజానియాలో భారత దేశం మరొక మూనె బావిని త్రవ్వుతుంది. టాంజానియా తీరానికి 160 కిలోమీటర్ల దూరాన సాంగో సాంగో దీవిలో ఈ బావి త్రవ్వకం వచ్చే నెలలో ప్రారంభింపవచ్చు.

ఈ సంవత్సరం జూన్ నెలలో ఈ దీవిలోనే మూనె ఖనిజ వాయువుల కమిషన్ ఒక బావిని త్రవ్వింది. 100 మీటర్లలోతున గ్యాస్ ఉత్పత్తి కావడంతో ఈ బావి త్రవ్వకాన్ని నిలిపివేశారు.

ఈ సంవత్సరం జనవరిలో టాంజానియా ప్రభుత్వంతో చేసుకొన్న ఒప్పందం ప్రకారం యిప్పుడు మరొక బావిని త్రవ్వుతున్నారు.

ఎన్నికలవాయిదాకు అంతూలే సమర్థన

గౌహతి, నవంబరు 7

ఎన్నికలు వాయిదాపేయటాన్ని ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. ఆర్. అంతూలే నేడు సమర్థించుకున్నారు.

ఎన్నికల నిర్వహణ ఆర్థిక కార్యక్రమాల అమలుకు విఘాతం కలిగిస్తుందని, పరిణామంగా పేద, పీడిత ప్రజల ప్రయోజనాలు చెప్పితీయాయని అన్నారు.

ఎ. ఐ. సి. సి. మహాసభ ప్రాంగణమైన జవహర్ నగర్‌లో పత్రికా గోష్ఠిలో ప్రసంగిస్తూ అత్యవసర పరిస్థితి ముందుగల పరిస్థితిని అవకాశంగా తీసుకుని అభివృద్ధి నిరోధక, విచ్ఛిన్నకర శక్తులు ప్రజలను రెచ్చగొట్టడం ద్వారా దేశంలో తీవ్ర పరిస్థితిని సృష్టించాయని అయనన్నారు.

దేశంలో అరాచకాన్ని సృష్టించిన వారికి ప్రస్తుతం ఎన్నికలు జరుపవలసిందిగా కోరే హక్కులేదని అన్నారు.

దేశంలో మొదటిసారిగా నిరుపేద వర్గాల సమస్యలపట్ల శాంతియుత, సౌహార్ద పూరిత వాతావరణంలో తగిన శ్రద్ధ వహించడం జరుగుతున్నదన్నారు.

మహాసభ ఏర్పాట్ల పట్ల సంతృప్తి

సవంబర్ 21 నుండి రెండురోజులపాటు జరిగే ఎ.ఐ.సి.సి మహాసభల నిర్వాహణకు అహర్నిశలూ కృషి చేసిన ఏర్పాట్లపట్ల శ్రీ అంతూలే సంతృప్తిని వ్యక్తం చేశారు.

మహాసభకు ముందు నవంబరు 20న కాంగ్రెస్ కార్యవర్గం యిక్కడ సమావేశమవుతుంది.

మహాసభ ఎజెండా, తీర్మానాలకు తుది రూపు మిచ్చేందుకు ఈ నెల 15 న ఢిల్లీలో కాంగ్రెస్ కార్యవర్గం సమావేశమవుతుంది.

దేశ ఆర్థిక,రాజకీయ పరిస్థితిని, అంతర్జాతీయ పరిస్థితిని ఎ. ఐ. సి. సి సమీక్షిస్తుందని ఆయన చెప్పారు.

లెబనాన్‌లో తిరిగి కాల్పులు

20 మంది పౌరుల మృతి

బీరుట్, నవంబర్ 7

లెబనాన్ రాజధానిలో గత రాత్రంతా భారీఎత్తున కత్తుల్ని కాల్పులు జరుగుతూనే వున్నాయి.

బీరుట్‌లో ప్రవేశించి యుద్ధాన్ని అంతం చేయడానికి లెబనాన్‌లో తన 20 వేల సైనిక దళాలు సంసిద్ధంగావున్నట్లు సిరియా హెచ్చరించింది.

అతివాద ముస్లింలు, మితవాద క్రిస్టియన్ల మధ్య గత రాత్రంతా భీకరపోరాటం సాగింది. ఇరుపక్షాలు రాకెట్లు, ఫిరంగులతో దాడులుజరిపారు. ఫలితంగా నివాసిత ప్రాంతాలలోని 20 మంది పౌరులు మరణించారు.

పరిమిత కుటుంబాల అవశ్యకత

కేంద్రమంత్రి శ్రీ ఇషాక్ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, నవంబరు 6

పరిమిత కుటుంబం అవశ్యకత ఎంతైనా వుందని ఆరోగ్య కుటుంబ నియంత్రణశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ఎ. కె. యం. ఇషాక్ నిన్న ఉద్ఘాటించారు.

భారత్‌లో కుటుంబ నియంత్రణ, మౌలిక ఆరోగ్య సర్వీసులు, మంత్రిసామంతుల పాత్ర విస్తరణపై ఏర్పాటుచేసిన కార్యశాలకు అధ్యక్షత వహిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

కుటుంబనియంత్రణ ప్రాధాన్యతను వివరిస్తూ, పరిమిత కుటుంబం అవశ్యకతను మరీ, శిశు ఆరోగ్య కిషయాలను విపులంగా మంత్రిసామంతులు పర్యుముఖపాత్ర వహించాలన్నారు.

డాక్టర్ కరణ్‌సింగ్ మాట్లాడుతూ, నిర్బంధ కుటుంబ నియంత్రణకు ప్రభుత్వం వ్యతిరేకమని పునరుద్ఘాటించారు. అయితే మత తత్వ ప్రాతిపదికపై దానికి వ్యతిరేకంగా దుష్ప్రచారం చేసే వారిని సహించేది లేదన్నారు.

'న్యూస్‌వీక్'పై మైఖేల్‌ఫుట్ విమర్శ

లండన్, నవంబరు 6

భారత దేశం తన లక్ష్య సాధనకు చేస్తున్న కృషిలో సోషలిస్టు ప్రజాతాంత్రిక విధానం అంతర్లీనంగా వున్న అంశాన్ని గుర్తించకపోవడం "మనకు అమానుషకరమే కాక మూర్ఖత్వమని" బ్రిటన్ కామన్స్ సభ నాయకులు మైఖేల్‌ఫుట్ తెలియ జేశారు.

న్యూస్‌వీక్ పత్రిక భారతదేశంపై ఇటీవల ప్రచురించిన వ్యాఖ్యానాలలో పేర్కొన్నదాన్ని గురించి విలేకరులతో మాట్లాడుతూ "పత్రిక సంపాదకునికి వ్రాసిన లేఖలో పై విధంగా తెలియజేశారు. భారత, బ్రిటన్‌ల మధ్య ముఖ్యంగా రెండు దేశాల కార్యకర్తల మధ్యలో "స్నేహ సంబంధాలను విచ్ఛిన్నం చేయరాదని" ఆయన అన్నారు.

కోడూరులో ఎక్స్‌ప్రెస్ రైళ్ళ నిలుపుదలకు విజ్ఞప్తి

పార్లమెంటు సభ్యుడు శ్రీ వై. ఈశ్వరరెడ్డిచే

న్యూఢిల్లీ, నవంబరు 7

మద్రాసు - గుంటూరు మార్గంపై గల కోడూరు స్టేషనులో నెలకు 11, 12 ఎక్స్‌ప్రెస్ రైళ్ళు ఆగే ఏర్పాటును పునరుపరిశీలించ వలసిందిగా పార్లమెంటు సభ్యుడు శ్రీ వై. ఈశ్వరరెడ్డి దక్షిణాది రైల్వే జనరల్ మేనేజరు శ్రీ ఆర్. యం. సాంబమూర్తికి ఒక లేఖలో విజ్ఞప్తి చేశారు.

పూడిచెర్ల, పుత్తూరు, అరటిపల్లి లాంటి పట్టణాలకు సంబంధించి కోడూరు ఒక వ్యాపార కేంద్రమే గాకుండా పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న కేంద్రం కూడా నని అయన పేర్కొన్నారు.

పై పట్టణాలే గాకుండా యితర ముఖ్య వ్యవసాయ ఉత్పత్తులను వివిధ ప్రాంతాలకు ప్రత్యేకించి బొంబాయి, అహమ్మదాబాద్, మద్రాసు తదితర ప్రాంతాలకు పెద్దమొత్తం కోడూరుస్టేషనుకే వచ్చుకంగుపోతుంది.

కాగా, ఈ పరిస్థితిని సత్వరం గా రవాణా చేయాల్సిన అవసరముంది. అలా చేయడానికి 11, 12 ఎక్స్‌ప్రెస్ రైళ్ళు, అత్యంత అనుకూలంగా వుంటాయి. అయితే వీటికి కోడూరులో నిలుపుదల లేదు. ఫలితంగా రైతులు, వ్యాపారులు అనేక ఇబ్బందులకు గురౌతున్నారు

ఇంతకు ముందు 11, 12 మద్రాసు-దాదర్ ఎక్స్‌ప్రెస్‌లు ఈ స్టేషనులో ఆగి వెళ్ళడం జరుగుతుండేది.

అనంతరకాలంలో నిలుపుచేయడం మానివేశారు. అది పొరబాటని తాను భావిస్తున్నట్లు ఆయన ఆ లేఖలో వివరించారు.

అందువల్ల ఈ విషయాన్ని వెంటనే పునః పరిశీలించి పై రైళ్ళను నిలుపుచేసే ఏర్పాటు చేయవలసిందిగా ఆయన కోరారు.

కోడూరులోని వినిమయవాణిజ్య, పారిశ్రామిక సంస్థలు, ప్రయాణీకుల సంఘాలు, విద్యా సంస్థలు, సంతకాలు చేసిన ఒక మెమొరాండాన్ని కూడా ఆయనకు పంపారు.

నగదు, నగలు స్వాధీనం

పాట్నా, నవంబర్ 7

సమస్తిపూర్‌జిల్లా మొహిద్దీన్ నగర్‌లో ఒక నగల వ్యాపారి ఇంటిమీద డి. 13 లక్షలకు పైగా విలువచేసే 43 కిలోల బంగారం, నగలు, 5 క్వింటాళ్ళకు పైగా వెండి, దాదాపు డి. 2 లక్షల నగదును స్పెషల్ ఎక్స్‌ప్రెస్ నిఘాశాఖ అధికారులు నేడు స్వాధీనం చేసుకొన్నారు.

ప్రధాన రేవులలో వస్తు నిర్వహణపై ఏకీకృత అజమాయిషీ

ప్రభుత్వ పరిశీలన

న్యూఢిల్లీ, నవంబరు 7

ప్రధాన రేవులలో ఏవిధ దశలలో వస్తు నిర్వహణ అజమాయిషీని ఏకీకృతం చేసేందుకు ఒకే పద్ధతిని వర్తింప ప్రవేశ పెట్టే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

రేవుల నిర్వహణా పాలకవర్గాలకు సంబంధించిన వివిధ అంశాలను పరిశీలించిన ఉప్పల్ కమిటీ ఈ పద్ధతిని ప్రవేశ పెట్టవలసిందిగా సిఫార్సు చేసింది.

ప్రధాన రేవులలో వస్తు నిర్వహణకు సంబంధించి ప్రస్తుతమున్న దిశోటమినుపట్ల అనేక ఇబ్బందులు కలగకుండేలా లోడింగ్, అన్‌లోడింగ్‌లలో జాప్యం జరుగుతున్నది.

ఇదిలావుండగా విశాఖపట్నం సంబంధించి ప్రధాన రేవుల కార్యక్రమం రూపొందించడం, నిర్వహణలో సహకారముతో నిర్వహించవలసి వుంటుంది.

ఈశ్వర మందారంలో కుటుంబనియంత్రణ అవరేషన్లు

మధిర, నవంబరు 6

మధిర సమితిలో మధిర ఆస్పత్రిలో గత నెలలో 170 ట్యూబెక్టమీ. 47 వేసెక్టమీలు. వైరా పి. హెచ్. సి. ఆధ్వర్యాన 250 వేసెక్టమీలు. 54 ట్యూబెక్టమీలు ఒకగంట్ల పాడు పి.హెచ్.సి. లో 48 ట్యూబెక్టమీలు 22 వేసెక్టమీలుమొత్తం 600 శస్త్రచికిత్సలు జరిగాయి. ఈ నెల 1 నుండి 3 వ తేదీ వరకు 332 అవరేషన్లు నిర్వహించడమైనవి. యిందులో ట్యూబెక్టమీలు 47 వున్నాయి.

బోనకల్లులో

మధిర పంచాయతీసమితిలోని బోనకల్లులో యీనెల 2, 3 తేదీలలో నిర్వహించబడిన వేసెక్టమీ శిబిరానికి శ్రీ దామోదరంచి సత్యనారాయణరావు ప్రారంభోత్సవం చేశారు. మొదటిరోజున 188 వేసెక్టమీలు, రెండవ రోజున 86 అవరేషన్లు చేయడమైనవి, మధుసూదన్ సింగ్‌లు నిర్వహించారు.

ఈ శిబిరం మధిర సమితిపరిధిలో విస్తృత ప్రాచారం శ్రీ పాలిబుడ్డీ, శ్రీ సూర్యతేజా చేయగా అధ్వర్యాన నిర్వహించబడింది.

తల్లాడలో

గత నెల 30 నుండి ఈ నెల 1 వరకు మధిర తాలూకా కల్లూరు సమితిలోని తల్లాడ గ్రామంలో వేసెక్టమీ శిబిరం నిర్వహించబడింది. మొదటిరోజున 156, రెండవరోజున 103, మూడవ రోజున 78 అవరేషన్లు నిర్వహించబడ్డాయి. శిబిరం శ్రీ టి. వి. యస్. సుబ్బారావు కల్లూరు పి. హెచ్. సి. డాక్టర్ బి. డి. ఒ. రెడ్డియా ఆధ్వర్యాలలో ఆరోగ్య సిబ్బంది యువజన కార్యకర్తలు సహకారంతో సహకారముతో నిర్వహించబడింది.

ఈశ్వర మందారంలో

ఎర్రుపాలెం తాలూకా చిన్నవుర్లపాడులో నర్సింహ శ్రీ కె. నరసింహారెడ్డి, అనుకూల మహిళాసంఘపు అధ్యక్షురాలు శ్రీమతి కె. మోహనదేవి అధ్వర్యాన ఒకే రోజులో 100 కుటుంబనియంత్రణ శస్త్రచికిత్సలు జరిగాయి.

ముత్తగూడెంలో నేరాడి యువజన సంఘం, సమధారత మహిళాసంఘం, దాసాడి బాలానందం వారి సహకారంతో విస్తృత ప్రచారం చేసిన కారణంగా 150 అవరేషన్లు నిర్వహించబడ్డాయి.

తుమ్మలపల్లిలో

ఈనెల 2వ తేదీన ఈమని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు జరిగింది. ఈమని యిటి.టి. శ్రీ కె. అప్పారావు సభకు అధ్యక్షత వహించారు. సభకు గా రవీంద్రబాబు కుటుంబనియంత్రణ పద్ధతులను గురించి వివరించారు.

గరనెలలో ఈమని హైస్కూలు ఆరోగ్య కేంద్రంలో మొత్తం 105 శస్త్రచికిత్సలు జరిగాయన్నారు.

కొల్లూరు గ్రామంలో ప్రత్యేకముగా కుటుంబనియంత్రణ శిబిరము నెలరోల్లు బుధవారము 120 శస్త్రచికిత్సలు నిర్వహించారు.

కొల్లూరు గ్రామములో గతనెల 140 కుటుంబనియంత్రణ అవరేషనులు జరుపబడ్డాయి.

కోనిగిరిలో

గత నెల 29 వ కుటుంబనియంత్రణ కార్యక్రమంలో ఆర్. డి. ఓ. శ్రీ వి. వి. సుబ్బారెడ్డి అధ్యక్షతన యిక్కడ సమావేశం జరిగింది.

ఈ సమావేశానికి కనిగిరి, పటిగుంట్ల సమితి పరిధిలోని ప్రాథమిక వైద్యశాలల వైద్యాధికారులు, విస్తరణాధికారులు, వైద్య, ఆరోగ్యశాఖ సిబ్బంది, గ్రామాధికారులు, పంచాయితీ సర్పంచులు, రచితర ప్రముఖులు పాల్గొన్నారు.

మధిర సమితిలో కుటుంబనియంత్రణ అవరేషన్లు

మధిర, నవంబరు 6

మధిర సమితిలో మధిర ఆస్పత్రిలో గత నెలలో 170 ట్యూబెక్టమీ. 47 వేసెక్టమీలు. వైరా పి. హెచ్. సి. అధ్వర్యాన 250 వేసెక్టమీలు. 54 ట్యూబెక్టమీలు ఒకగంట్ల పాడు పి.హెచ్.సి. లో 48 ట్యూబెక్టమీలు 22 వేసెక్టమీలుమొత్తం 600 శస్త్రచికిత్సలు జరిగాయి. ఈ నెల 1 నుండి 3 వ తేదీ వరకు 332 అవరేషన్లు నిర్వహించడమైనవి. యిందులో ట్యూబెక్టమీలు 47 వున్నాయి.

బోనకల్లులో

మధిర పంచాయతీసమితిలోని బోనకల్లులో యీనెల 2, 3 తేదీలలో నిర్వహించబడిన వేసెక్టమీ శిబిరానికి శ్రీ దామోదరంచి సత్యనారాయణరావు ప్రారంభోత్సవం చేశారు. మొదటిరోజున 188 వేసెక్టమీలు, రెండవ రోజున 86 అవరేషన్లు చేయడమైనవి, మధుసూదన్ సింగ్‌లు నిర్వహించారు.

ఈ శిబిరం మధిర సమితిపరిధిలో విస్తృత ప్రాచారం శ్రీ పాలిబుడ్డీ, శ్రీ సూర్యతేజా చేయగా అధ్వర్యాన నిర్వహించబడింది.

తల్లాడలో

గత నెల 30 నుండి ఈ నెల 1 వరకు మధిర తాలూకా కల్లూరు సమితిలోని తల్లాడ గ్రామంలో వేసెక్టమీ శిబిరం నిర్వహించబడింది. మొదటిరోజున 156, రెండవరోజున 103, మూడవ రోజున 78 అవరేషన్లు నిర్వహించబడ్డాయి. శిబిరం శ్రీ టి. వి. యస్. సుబ్బారావు కల్లూరు పి. హెచ్. సి. డాక్టర్ బి. డి. ఒ. రెడ్డియా ఆధ్వర్యాలలో ఆరోగ్య సిబ్బంది యువజన కార్యకర్తలు సహకారంతో సహకారముతో నిర్వహించబడింది.

ఈశ్వర మందారంలో

ఎర్రుపాలెం తాలూకా చిన్నవుర్లపాడులో నర్సింహ శ్రీ కె. నరసింహారెడ్డి, అనుకూల మహిళాసంఘపు అధ్యక్షురాలు శ్రీమతి కె.

భూసమస్యల మహాసభలో ప్రసంగిస్తున్న ప్రదేశ్ కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ

ప్రజాసంఘాల సహకారంతోనే జయప్రదంగా భూసమస్య పరిష్కారం సాధ్యం

విజయవాడ మహాసభలో పక్షాల స్పష్టీకరణ

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, నవంబరు 7

20 అంశాల కార్యక్రమం ముఖ్యంగా భూ సమస్యం అమలుకు వ్యవసాయ కార్మికులంతా ఎలాంటి రాజకీయ భేదాలు లేకుండా కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ భూ సమస్యల సదస్సులో పాల్గొన్న కమ్యూనిస్టు కాంగ్రెస్ నాయకులు విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యాన ఈ నెల 5 న ఇక్కడ భూ సమస్యల సదస్సు జరిగింది.

20 అంశాల కార్యక్రమం, భూసమస్యల అమలుకు వ్యతిరేకంగా భూస్వాములు,యితర అభివృద్ధి నిరోధకులు అనేక అడ్డంకులు కల్గిస్తున్నారని, వారి కుట్రలను సమ్మె చేయాలని పక్షాలు విజ్ఞప్తి చేశారు.

భూసమస్యల అమలుకు కేవలం అధికార యంత్రాంగంపై ఆధారపడి ప్రయోజనం లేదని, ప్రజా సంఘాల సహకారం తీసుకొనాలని వారు విజ్ఞప్తి చేశారు.

ఆర్థిక కార్యక్రమం ప్రకటించబడి దాదాపు సంవత్సరాన్నర అయిందన్నారు. ఏ మేరకు అమలు జరిగిందో, జరగలేదో చర్చించి చేయవలసిన సమయం ఆసన్నమయిందన్నారు.

20 అంశాల అమలును అడ్డుకొన్నట్లయితే భూస్వాముల కుట్రలను భగ్నం చేయాలని కోరారు.

రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ తమ్మారెడ్డి సత్యనారాణ ప్రసంగిస్తూ ఆర్థిక కార్యక్రమం అమలు కు ఒక ఐక్య ఉద్యమాన్ని ప్రారంభించవలసిన సమయం ఆసన్నమయిందన్నారు.

ఆంధ్రప్రదేశ్ బంగారుపట్టాల కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ సూర్యనారాయణ బాబు ప్రసంగిస్తూ ఆర్థిక కార్యక్రమం అమలుకు వ్యవసాయ కార్మికులు ఐక్యంగా కృషి చేయాలన్నారు.

అభివృద్ధి నిరోధక శక్తులు చేస్తున్న కుట్రలపట్ల జాగరూకతతో వ్యవహరించాలని కోరారు. ఈ శక్తులు కుట్రలను సమ్మె చేయడంలో కమ్యూనిస్టుపార్టీ నిర్వహిస్తున్న కృషిని అభినందించారు.

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాధ్యక్షులు శ్రీ వై. వి. కృష్ణారావు ప్రసంగిస్తూ భూసంస్కరణల చట్టం లక్ష్యాలు దెబ్బతినకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

డిసెంబరు తర్వాత కూలీలు, యితర పంటలు వేసుకొనవారికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయాలని విజ్ఞప్తి చేశారు. మిగులు భూములను ఎలాంటి జాప్యం లేకుండా పేదలకు యివ్వాలని కోరారు.

శ్రీ లర్రాపి రత్నకవి ప్రసంగిస్తూ కాంగ్రెసు, కమ్యూనిస్టుపార్టీలు ఆర్థిక కార్యక్రమం అమలుకు సంయుక్తంగా కృషి చేయాలని కోరారు.

ఎ. పి. టి. యు. సి. కార్యదర్శి తాడేపల్లి సభ్యుడు శ్రీ కె. ఎల్. నరేంద్ర ప్రసంగిస్తూ భూములు స్వాధీనంలో పట్టపరిహారాన్ని భూస్వాములకు తర్వాత పర్చి పరిశీలించి పద్ధతిని ప్రవేశ పెట్టాలని సూచించారు. దీని పరిష్కారం సమస్య ఎదురుకాదన్నారు.

మితవాద శక్తుల ప్రచారం రోలిపోవాలంటే భూసంస్కరణలు సత్వరం అమలు కావాలన్నారు. 20 అంశాలు పూర్తిగా అమలు జరిగినపుడే ప్రజాస్వామ్యానికి పూర్తి రక్షణ కలుగుతుందన్నారు.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయకూలీ కాంగ్రెస్ నాయకులు శ్రీ కోనాల సూర్య ప్రకాశరావు ప్రసంగిస్తూ వ్యవసాయ కార్మికులు ఏ పార్టీకి చెందిన సమైక్యంగా వుండాలన్నారు. భూ సంస్కరణల అమలుకు ఒక కార్యక్రమాన్ని రూపొందించాలని కోరారు.

రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీ దాసరి నాగభూషణరావు ప్రసంగిస్తూ అదనపులకు పనికిరాని అటవీ భూములను పేదలకు పంచుతూ సాగుకై మంజూరు చేయాలని కోరారు.

15 సంవత్సరాలుగా సాగుచేస్తున్న వాటిని తిరిగి అడవులుగా నమోదు చేయటాన్ని నిరసించాలని కోరారు. ఎన్నో సంవత్సరాల పోరాట ఫలితంగా లభించిన ఆర్థిక కార్యక్రమం, భూ సంస్కరణల చట్టాల పరిధిలో దళితులు కృషి చేయాలన్నారు.

రాష్ట్ర నిర్మాణపరిషత్ సంఘం అధ్యక్షులు శ్రీ దర్శిక్షిణం ప్రసంగిస్తూ గీతకార్మికులు, వ్యవసాయ కార్మికులు పరస్పరం సహకరించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘ కోశాధికారి శ్రీ సి. హెచ్. వెంకట్రావు రావు ప్రసంగిస్తూ మితవాదులు ప్రచారాన్ని గురించి హెచ్చరించారు.

శాసనసభ్యులు శ్రీ చేముల పల్లి శ్రీకృష్ణ సంకేతం పంపారు. భూ సమస్యల అమలుకు శాసనసభ లోపల కృషి చేస్తామన్నారు.

సభాధ్యక్షులు శ్రీ యల్లమందా రెడ్డి ప్రసంగిస్తూ 42 వ రాజ్యాంగ సవరణ పట్ల హర్షం ప్రకటించారు. డిసెంబరులో జాలియస్థాయిలో భూసమస్యల సదస్సుజరగను న్నట్లుప్రకటించారు.

రాష్ట్ర వ్యవసాయ కార్మికసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ కొండ్రు సుబ్బారావు ప్రసంగిస్తూ చెరువు లోతట్టుభూముల పంపిణీ చేయాలని కోరారు.

ఇళ్ళస్థలాల పంపిణీలో పేదలకున్యాయం చేకూర్చాలని విజ్ఞప్తిచేశారు.

భారత్‌లో ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేసేందుకు రాజ్యాంగ సవరణలు

— ప్రావ్దా ప్రకటన

మాస్కో, నవంబర్ 7

దేశ ఆర్థిక సామాజిక రాజకీయ జీవనంలో వచ్చిన మార్పుల కనుగుణంగా ప్రభుత్వ మౌలిక చట్టాన్ని మార్చేందుకు భారత రాజ్యాంగ 44 వ సవరణ బిల్లు ప్రవేశపెట్టిందని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక ప్రావ్దా మేము తెలిపింది.

దేశ ప్రజాస్వామిక సంస్థలను పటిష్టపరచేందుకు రాజ్యాంగాన్ని సమగ్రపరంతమైన సాధనంగా రూపొందించాలని భారతలోని ప్రగతిశీల శక్తులు కోరుతున్నాయని ఢిల్లీనుండి తమ విలేకరి పంపిన వార్తను ప్రావ్దా ప్రచురించింది.

పార్లమెంటు ఆమోదించబడిన ఈ బిల్లు ప్రకారం భారత్ "సార్వభౌమాధికార, సోషలిస్టు, సెక్యులర్, డెమొక్రాటిక్ రిపబ్లిక్" అని పేరుపెట్టబడుతుందని ప్రావ్దా తెలిపింది.

ఇటీవలి సంవత్సరాలలో రాజ్యాంగంలోని కొన్ని ప్రొవిజన్లను మితవాదశక్తులు ఇందిరాగాంధీ రాజీనామా పర్యవసాన పర్యవసానంగా పోరాటానికి వినియోగించుకున్నాయని ప్రావ్దా పేర్కొంది.

అధికార పక్షజనాభిప్రాయం ఈ బిల్లులోని మౌలిక అంశాలపట్ల భారత కమ్యూనిస్టుపార్టీతోసహా ప్రగతిశీల ప్రజాతంత్ర శక్తులు తమ మద్దతు ప్రకటించాయనిప్రావ్దా పేర్కొంది.

తుఫానువల్ల బందరు తాలూకాలో 17 మంది మృతి

మచిలీపట్నం, నవంబరు 7

గత గురువారం రాత్రి సంభవించిన తుఫాను ప్రభావంతో బందరు తాలూకాలో సలగుడు డాంబరిలో సహా 17 మంది మృతి చెందినట్లు ఇప్పుడి అధికారుల సమాచారం బట్టి తెలుస్తున్నది.

వీరిలో సముద్రంలో చేపలుపట్టడానికివెళ్ళి మృతిచెందిన సలగుడు జాలర్లుకూడావున్నారు. వారి శవాలు బందరు సముద్ర తీరంలో నిన్న అధికారులకు లభించాయి.

బందరు ఫిష్కాలో 7 గురు, కృష్ణాపెన్న ఫిష్కాలో ఒకరు, ముంజులూరు ఫిష్కాలో ఇద్దరు, గూడూరు ఫిష్కాలో ముగ్గురు మరణించినట్లు అధికారులు వెల్లడించారు.దాదాపు 10 వేల మంది నిరాశ్రయులయ్యారు.

గత బుధవారంనాడు సముద్ర తీరంలో చేపల వేటకు వెళ్ళిన మొత్తం 13 మంది జాలరులు జాడ తెలుసుకునే నిమిత్తం మత్స్య శాఖ అన్వేషణ కార్యక్రమం ప్రారంభించింది. ఈ 13 మందిలో మృతి చెందిన సలగురి శవాలు బందరు సముద్రతీరంలోని గిలకదిండి వద్ద, పంగినపూడితీరప్రాంతాల్లో లభించినట్లు అర్. డి. వో. శ్రీ వై. చక్రధర రావు పేర్కొన్నారు.

తాకిడికి తుఫానుకు గురైన జాలర్లు కొందరు బందరు రేవుకు వచ్చినట్లు

ఆకర్షణీయమైన బహుమతులు గెలవండి. ఎంట్రీవిధి

సహాయం కొరకు బహుమతులు: వాచీలు, కెమేరాలు, టెపు రికార్డర్లు, మొత్తం 42 గల నమూనా రికార్డు ప్లేయర్స్, జనాన్ మోపెడ్ ట్రాన్సిస్టర్, కన్సాలేషన్ బహుమతి: అమ్యుకపు రకపు అమెరికన్ డిజైన్ టీకెలు, ఒక సేల్స్ ప్రమోషన్ ప్లాను. ప్రమోటర్ల నిర్ణయమే చివరిది. ముగింపుతేదీ 22-11-1976. నమూనాలో ఇచ్చినవిధంగా సాదాకాగితంపై 16 బాణీగళ్ళను తయారు చేయండి. 5 (అయిదు)నుండి 20 (ఇరవై) వరకుగల అంకెలను ఒక అంకె ఒకసారి మాత్రమే ఉపయోగించి నిలువుగా, మూలగా, అడ్డంగా ఎటు కూడినా మొత్తం 50 (ఏబది) వచ్చునట్లు పూర్తిచేయాలి. ఫలితాలు తెలిసిన తరువాత గెలిచినవారికి పోస్టేజి, ప్యాకింగ్ ఫీజులు చెల్లించుటకు తెలియజేయబడుతుంది. ఇంటిమేషన్ లెటరులో తెలియజేయబడినదానికి అనుగుణంగా బహుమతులుపంపబడతాయి. ఒకకుటుంబంనుండి ఒకఎంట్రీమాత్రమే అనుమతింపబడును. మొట్టమొదట యిచ్చిన ఎంట్రీకు రు. 101 నగదు బహుమతి ఇవ్వబడును.

3	18	15	6
13	8	9	12
10	11	14	7
16	5	4	17

SHEETAL & Co. (VA-50)
8834 Multani Dhanda, NEW DELHI-110055.

దక్షిణ మధ్య రైల్వే

విజయవాడ - గూడూరు రైల్వే ఎలక్ట్రిఫికేషన్

టెండరు నోటీసు నెం. VGRE/CIVIL/I కు

సవరణ

పనిపేరు : దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ ఎలక్ట్రిక్ లోకోషెడ్ కొరకు రి-ఇన్‌ఫోర్స్‌డ్ సిమెంట్ కాంక్రీట్ కాస్టు ఇన్-సైటు పిక్షన్ పైల్స్ అండ్ అండర్ రీడ్డు పైల్స్ ఏర్పాటు చేయుట.

పై పనికి టెండర్లు స్వీకరించు తేదీ 10-11-1976 నుండి 17-11-76న 15-00 గంటల వరకు పొడిగింపబడినది. టెండరు పేపర్లు 15-11-76 17-00 గంటల వరకు స్వయంగా వచ్చి తీసుకొనవచ్చును. టెండరు పేపర్ల ఖరీదు: రు. 30/- ఎక్సైజుసుంకం డిపాజిట్ 1-11-76 న 14-00 గంటల వరకు చెల్లింపవచ్చును. టెండర్లు 17-11-76 న 15-30 గంటలకు తెరువబడును. మిగిలిన షరతులలో మార్పు లేదు.

చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్,
రైల్వే ఎలక్ట్రిఫికేషన్,
విజయవాడ.

PUB 323/76-77.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

జనరల్ మేనేజరువారి కార్యాలయము
ముషీరాబాద్, హైదరాబాదు-20

నెం. Hc/100 (18)/76. OPD తేది 5-11-76

టెండరు నోటీసు

ఒంగోలు డివిజన్‌లోని నెల్లూరులో కొత్తగా నిర్మించబడిన బస్ స్టేషన్‌లో క్యాంటీన్‌ను ప్రారంభించిన తేదీనుండి 31-3-78 వరకు నడుపుటకు ప్రసిద్ధి చెందిన రెస్టారెంట్ / హోటల్ యజమానులనుండి ఈ క్రింద తెలియజేయబడిన విధంగా సీలుచేసిన టెండర్లు నిర్ణీత ఫారములో కోరబడుచున్నవి.

స్టాలు నమూనా	స్థలం	ఇ. ఎం. డి రు.
డైనింగు హాలుతోవున్న క్యాంటీను	నెల్లూరు	500/-

టెండరు ఫారములు కొరకు ఒక్కొక్కదానికి రు. 5/-లు చొప్పున చెల్లించి డివిజనల్ మేనేజర్, ఎ. పి. ఎస్. ఆర్. టి. సి, ఒంగోలువారి నుండి పొందవచ్చును. పూర్తిచేసిన టెండర్లు 16-11-76న మధ్యాహ్నం 12 గంటలకు దాని ఆలోపునాని డివిజనల్ మేనేజరు, ఒంగోలు డివిజన్, ఒంగోలు వారికి చేరునట్లు పంపాలి. టెండర్లు అదేరోజున 14-00 గంటలకు తెరువబడును. అర్హత టెండరుదార్లు లేక వారి ఏజెంట్లు హాజరు కావచ్చును.

ఫర్ డిప్యూటీ జనరల్ మేనేజర్.

A. P. S. R. T. C / 311/76.

ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్

ధరఖాస్తులు కోరబడుచున్నవి

సింగరేణి కాలరీస్ అనుసంస్థలలో ఎక్స్-రే అసిస్టెంట్ పోస్టుకు దరఖాస్తులు: ఈ ఉద్యోగానికి రు. 378-18-522-23-614 గ్రేడ్ యిస్తారు. దీనితోపాటు నెలకు రు. 30 నిర్ణీత కనుపుభత్యం, జీవనవ్యయ సూచి కనుగుణ్యంగా వి. డి. ఎ (ప్రస్తుతం నెలకు రు. 57.20 పైసలు), బొగ్గుగనుల బోనస్ పథకం క్రింద మూల వేతనంలో నాలుగు నెలల కోకసారి 10 శాతం బోనస్ యిస్తారు. అర్హత పొందినట్లయితే ఉచితంగా నివాసగృహము కూడా కలుగచేయబడతాయి.

విద్యార్హతలు, అనుభవం

కనీస విద్యార్హత మెట్రిక్యులేషన్ లేక దానితో సమానమైనది (ఆప్షనల్ సబ్జెక్టు సైన్సు, కెమిస్ట్రీ అయితే ప్రాధాన్యత) తప్పనిసరిగా గుర్తింపబడిన సంస్థలో రేడియోగ్రాఫర్ డిప్లొమా పొంది వుండాలి. రేడియోగ్రాఫర్ డిప్లొమా పొందిన నైస్సు గ్రాడ్యుయేట్లకు ఒక సంవత్సరం పైగా అనుభవమున్న అభ్యర్థులకు ప్రాధాన్యత యివ్వబడుతుంది.

వయస్సు: 1-10-1976 నాటికి అభ్యర్థులు 35 సంవత్సరాల వయస్సు మించి ఉండరాదు. దరఖాస్తులు పంపదలచిన అభ్యర్థులు వారి దరఖాస్తు ఆను చీఫ్ సర్జన్ మెడికల్ ఆఫీసర్, వెంకట్ హాస్పటల్, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, కొత్తగూడెం కాలరీస్ పోస్టు 507101, ఖమ్మంజిల్లా, ఆంధ్రప్రదేశ్ అనే చిరునామాకు యీ క్రింది వివరాలతో పంపవలసివుంది.

(1) పేరు (పెద్దపెద్ద అక్షరాలలో) (2) తండ్రి పేరు (3) పుట్టిన తేది (4) జాతీయత (5) విద్యార్హతలు (6) సాంకేతిక పరమైన అర్హతలు (రేడియోగ్రఫీ డిప్లొమా పట్టా) (7) అనుభవం (వివరాలతో) (8) షెడ్యూలు కులానికి, షెడ్యూలు తెగకు, వెనకబడిన తరగతికి చెందినవారా (9) పాత్యాంశేతర కార్యకలాపాలు.

వయస్సు, విద్యార్హతలు, కులం, అనుభవము సంబంధించి ధృవీకరించబడిన సర్టిఫికెట్ల నకలు ప్రతులు దరఖాస్తుకు జతపరచవలెను. దరఖాస్తులు అందవలసిన ఆఖరు తేది 1976 నవంబరు 20 వ తేదీ.

85 Advt/76-77 Of 1-11-76

రొడీషియా దురాక్రమణ

జాంబియా అధ్యక్షులు కౌండా ఖండన

లుసాకా, నవంబరు 7

మొజాంబిక్‌పై రొడీషియా మైనారిటీ శ్వేత జాతి పాలకుత్వ సైన్యాలు అనాగరికంగా అక్రమంగా దాడి చేయడాన్ని జాంబియా అధ్యక్షులు కెన్నెత్ కౌండా నిశితంగా విమర్శించారు.

జింబాబ్వేలో నల్లజాతి మెజారిటీ పాలన నెలకొల్పేందుకు జరిగే పోరాటంలో తమ మద్దతు, సంపీ ధానాలను కొనసాగించడం జరుగుతుందని ఆయన చెప్పారు.

శ్వేత జాతీయులలోని అహాయకులు బలికాక ముందే, నిచ్చిన్నం జరగక ముందే అతికొద్దాన్ని మెజారిటీ ప్రజలకు అప్పగించాలని జాత్యహంకార ప్రభుత్వ నాయకులు ఇయాన్ స్మిత్‌ను, ఆయన రాష్ట్రమును కౌండా హెచ్చరించారు.

జాంబియాతో సరిహద్దులు కలిగివున్న అయిదు ఆఫ్రికా దేశాలలో ఒకదేశ అధ్యక్షుడైన కౌండా మొజాంబిక్ అధ్యక్షునికి ఒక సందేశం పంపుతూ రొడీషియా జాత్యహంకార సైన్యాల దురాక్రమణను తిప్పికొట్టడంలో సాహసాన్ని ప్రదర్శిస్తున్న ఫెలిమో, ప్రజా సైన్యాలకు కౌండా జేజేలు పలికారు.

ఇది యిలా వుండగా మొజాంబిక్‌పై రొడీషియా సైన్యాల నీతి బాహ్యమైన దాడి అన్ని స్వతంత్ర ఆఫ్రికాదేశాలపై దాడి అనియిక్కడి ఎదేశంగ మంత్రిత్వశాఖ ప్రకటించింది.

శాంతి, న్యాయం, దక్షిణాఫ్రికాలో స్వాతంత్ర్య సమస్య పరిష్కారం అత్యంత తీవ్రతరమైన దశకు చేరుకున్నందున జాంబియా, మొజాంబిక్ ప్రజలు అత్యంత అప్రమత్తతతో మెలగాలని ఆ ప్రకటన హెచ్చరించింది.

అవహాస్యంపాలైన దఫ్తారీ

న్యూఢిల్లీ, నవంబరు 6

రాజ్యాంగ సవరణ బిల్లును, అత్యవసర పరిస్థితిని కొనసాగించడాన్ని విమర్శించిన మాజీ అటార్నీ జనరల్ శ్రీ ఎస్. టి. దఫ్తారీని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ డి. కె. బారువా అవహాస్యంపాలు చేశారు.

నిన్న రాజ్యసభలో 44 వ రాజ్యాంగ సవరణ బిల్లుపై చర్చసందర్భంగా ఈఘటన జరిగింది.

స్వాతంత్ర్యం కోసం జరిగిన జాతీయ పోరాటానికి ప్రోత్సాహమిచ్చిన ఉన్నత ఆశయాలను పాటించాలనికోరే వారుల ప్రజాస్వామిక విధులను శ్రీ దఫ్తారీ ఎండుకు వ్యతిరేకిస్తున్నారని శ్రీ బారువా ప్రశ్నించారు.

స్వాతంత్ర్య పోరాటమే లేకపోతే తాని కడ్డ వుండేవాడినికాదని శ్రీ బారువా అన్నారు.

తరువాత సుప్రీంకోర్టుపై పార్లమెంటు ఆధిక్యతను బలపరుస్తూ శ్రీ బారువా ప్రసంగించడం ప్రారంభించగానే "దీనేం చెప్పారో నాకర్థంకాలేదు" అంటూ శ్రీ దఫ్తారీ సభనుండి బయటికి వెళ్ళారు.

ఈ విషయాన్ని కాంగ్రెసు సభ్యులు శ్రీ బారువా దృష్టికి తీసుకురాగా "బహుశా ఆయన అలసిపోయి వుండవచ్చు. ఏమైనా ఆ విషయాన్ని ఆయనకే వదిలివేస్తున్నాను" శ్రీ బారువా అన్నారు.

అత్యవసర పరిస్థితి కాలంలో చివరకు మంత్రులు, న్యాయమూర్తులుకూడా సకాలంలో తమతమ కార్యాలయాలకు హాజరవుతున్నారని అన్నారు.

గంగానదిలో 10 లక్షల మంది స్నానాలు

టాపూర్, నవంబర్ 7

కార్తీక పూర్ణిమ సందర్భంగా గఢ్ముక్తేశ్వరవద్ద గంగానదిలో నిన్న ఉదయం 10 లక్షల మంది యాత్రికులు స్నానం చేశారు.

అజ్మీర్‌కు 10 కిలోమీటర్ల దూరంలోగల పుష్కర్‌జీలో అక్షన్నర మంది యాత్రికులు స్నానాలు చేశారు.

బుడాపెస్ట్‌లో భారత రెస్టారెంట్

న్యూఢిల్లీ, నవంబరు 6

హంగరీ రాజధాని బుడాపెస్టులో భారత రెస్టారెంట్ తెరవనున్నారు.

1977 సంవత్సరంలో చౌక హోటల్స్ తెరవడంలో భాగంగా ఈ హోటల్‌ఏర్పాటు చేయబడుతుంది.

ఒక భారత పారిశ్రామికవేత్త సహకారంతో ఈ హోటల్ తెరవబడుతున్నది. ఇప్పటికే ఇలాంటి హోటళ్ళు బొంబాయి, న్యూఢిల్లీలలో హోటల్స్ వున్నాయి.

భారతదేశంలో పర్యటిస్తున్న 4 గురు సభ్యులగల హంగరీ ప్రతినిధివర్గం నాయకుడు పి. హోర్‌వత్ ఈ విషయాన్ని తెలుపుతూ ఇల్లాంటి హోటల్ తెరవడం హంగరీలోనే గాకుండా తూర్పు యూరోపియన్ దేశాల్లోనే ఇది ప్రథమం అని అన్నారు.

రాజమండ్రి మురికి వాడల్లో వైద్యసేవ

రాజమండ్రి, నవంబరు 6

స్థానిక పరిపాలన అనుపత్రి వైద్య నిపుణులచే పట్టణంలో మురికి వాడలలో డిప్రీరియా, కొరింతదగ్గు, దనుర్వాతం, క్షయ వ్యాధులు సోకకుండా వ్యాధినిరోధక ఇంజక్షన్లు యిచ్చే కార్యక్రమంలో భాగంగా నిన్న స్థానిక డిటిబంక, కోటిలింగాల పేటలలో ప్రారంభించిన వైద్య సేవా కార్యక్రమానికి పరిపాలన అనుపత్రి సూపరింటెండెంట్ డా॥ పి. నాగభూషణరావు ప్రారంభోత్సవం చేశారు.

ఈ వ్యాధి నిరోధక ఇంజక్షన్లు 10 సంవత్సరాల లోపువారికి ఇవ్వబడతాయి, పై పేటల్లో 3500 బాలబాలికలకు నిన్న ఈ ఇంజక్షన్లు ఇవ్వబడ్డాయి.

పరిపాలన అనుపత్రి పిల్లల వైద్య నిపుణులు డా॥ సి. వి. నరసింహారావు డా॥ ఆనంద్‌లు ఈ కార్యక్రమం నిర్వహించారు.

మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ డా. పి. సుందరాపురప్రత్యేక్షణాధికారి మునిసిపల్ ఆరోగ్యశాఖ ఉద్యోగులు శ్రీయుతులు జి. జగదీశ్వరరావు, ఎ. డాన్, సర్వెంట్, ఎన్. వెంకన్నఈ కార్యక్రమంలోసహకరించారు.

ఈ నూరి మండల కార్యక్రమం ఈనెల 13 వ తేదీవరకు పుష్కరాలపేట, అరకట్ పేట, సకువుల అనుపత్రి ప్రాంతాలలో కొనసాగిస్తారు.

పేర్ని మిట్టలో పట్టాల పంపిణీ

ఒంగోలు, నవంబరు 6

పేర్ని మిట్ట గ్రామంలో పటుంబ నియంత్రణశస్త్ర చికిత్సలుచేయించుకున్న 20 మందికి జిల్లా కలెక్టర్ శ్రీ కె. స్వామినాథన్ నేడు భూమి పట్టాలను పంపిణీ చేశారు.

అలానే హరిజనులకు 80 ఇళ్ళ స్థలాల పట్టాలకూడాపంచి పెట్టారు.

ఏడుగురు హరిజనులకు ఒక్కొక్కటి రు. 1200 విలువచేసే సైకిల్ రిక్షాలను పంపిణీ చేశారు. ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు ఈ పెట్టుబడిని సమకూర్చింది.

అంతకుముందు కాలనీలో కమ్యూనిటీ బాలికి కలెక్టర్ ప్రారంభోత్సవం చేశారు.

సాంఘిక సంక్షేమశాఖ సంవత్సరం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి అధ్యక్షత వహిస్తూ, స్వయంసేవా కార్యక్రమంక్రింద బావి, రోడ్లు తదితరపనులను చేపట్టినందుకు, కాలనీకి "శాంతినగర్" నామకరణంఅని చేసినందుకు కలెక్టర్ హరిజనులను అభినందించారు.

అనంతరం జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి శ్రీ మిడసల వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ అత్యవసర పరిస్థితి ప్రకటించి 20 అంశాల కార్యక్రమం ప్రారంభించిన అనంతరం బలహీన వర్గాలకు కొంత భూమి కలిగిందన్నారు.

కాలని నిర్మాణానికై నిధుల సౌకర్యం కల్పించాలనిఒంగోలుపట్టణకమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ గంగిశెట్టి కోటయ్య విజ్ఞప్తి చేశారు.

డాక్టర్ అంజయ్యగూడా మాట్లాడారు.

అంతకుముందు బి. డి. వో శ్రీ బి. కోటేశ్వరరావు స్వాగతం పలికారు. జిల్లా పరిషత్ కార్యదర్శి శ్రీజి, రాయపరాజు రోడ్డు పనికి ప్రారంభోత్సవం చేశారు.

ఒంగోలు తహశీల్దారు శ్రీ యస్. కాళిదాసు పట్టాల పంపిణీకి ఏర్పాట్లు చేశారు. సర్పంచ్ శ్రీ బి. కోటిరెడ్డి వందన సమర్పణ చేశారు.

ప్రజానాట్యమండలికి చెందిన శ్రీయుతులు టి. రాములు, సత్యం "వందేమాతరం" "మా తెలుగుతల్లికి మల్లెపూదండ" గీతాలను ఆలాపించారు.

స్కావెంజర్ల కాలనీ

రాజమండ్రి, నవంబరు 6

సుప్రసిద్ధ సినీ హాస్యనటుడు శ్రీ రాజబాబు ఇటీవల స్థానిక స్కావెంజర్ల కాలనీలో నిర్మించిన మొదటి బ్లాకును ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు కానన మండలి సభ్యుడు శ్రీ తన్నీరు బుల్లయ్య అధ్యక్షత వహించారు. మునిసిపల్‌కమీషనర్ ఎ. సుబ్బారావు స్వాగతం పలికారు. మాజీ కౌన్సిలర్ టి.పి.రత్నం పర్యవేక్షించారు.

రాజబాబు ఇచ్చిన విరాళంతో మొదటి బ్లాకులో నాలుగు ఇళ్లు నిర్మించారు. (వి.వి.)

సంవత్సరానికి 220 బడి దినాలు

సత్తెనపల్లి విద్యా సదస్సు తీర్మానం

సత్తెనపల్లి, నవంబరు 6

బడిదినాలు గతంలో లాగే సంవత్సరానికి 220 మాత్రమే వుండాలని, ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి 1:20 వుండాలని పనివేళలు 6 గంటలుగా నిర్ణయించాలని, ప్రాథమిక పాఠశాలలో, అప్పర్ ప్రైమరీ స్కూళ్ళలో హిందీ టీచర్లను నియమించాలని ఇటీవల జరిగిన సత్తెనపల్లి తాలూకా ఆంధ్ర ప్రదేశ్ ప్రాథమిక ఉపాధ్యాయ ఫెడరేషన్ విద్యా సదస్సు తీర్మానించింది.

సదస్సులో యింకా యీ క్రింది తీర్మానాలు ఆమోదించారు.

5, 7 తరగతులకు కామన్ పరీక్షలు నిర్వహించరాదు. ఉపాధ్యాయుల పిల్లలకు ఉచిత విద్యా సౌకర్యాలు కల్పించాలి. విద్యార్థులకు నిర్బంధ యూనిఫారం ఖర్చు ప్రభుత్వమే భరించాలి. కండక్టర్లకు పెట్రోలు స్కీము అమలు పరచాలి. సీనియారిటీ మేరకు సెలెక్షన్ గ్రేడ్ నిర్ణయించాలి.



బ్రిటన్ పార్లమెంట్‌లో లేబర్‌పార్టీ మెజారిటీ తగ్గుదల

లండన్, నవంబర్ 7

బ్రిటన్ పార్లమెంటు ఉప ఎన్నికలలో లేబర్ పార్టీ మొత్తం మూడు స్థానాలకుగాను రెండు స్థానాలలో ఓటిపోవటంతో పార్లమెంట్‌లో ఆపార్టీ బలం ఒకటికి పడిపోయింది.

కార్మికులుఅధికసంఖ్యలోవున్నతఃమూడు నియోజకవర్గాలు లేబర్‌పార్టీకి బలమైన కేంద్రాలుగా పరిగణింపబడినప్పటికీరెండు స్థానాలలో కన్సర్వేటివ్‌పార్టీ అభ్యర్థులు గెలుపొందారు.

ప్రధాని ప్రకటన

మొన్నరాత్రి ప్రకటించినఈఎన్నికలలో తమపార్టీ ఓటమి చెందినప్పటికీ ప్రభుత్వం కొనసాగగలదని బ్రిటన్ ప్రధాని జేమ్స్ కాలఘాన్ ప్రకటించారు.

ఫలితాలు అసంతృప్తికరంగా వున్నాయని, అయితే దేశ పునర్నిర్మాణ కృషి విషయంలో ప్రభుత్వ దృఢ సంకల్పాన్ని ఇవి ఏమాత్రం దెబ్బతీయలేవని అన్నారు.



విరేన్ షా బెయిల్ దరఖాస్తుపై తీర్పు నవంబరు 11 కు వాయిదా

బరోడా డైనమైట్ కేసులో

న్యూఢిల్లీ, నవంబరు 7

బరోడా డైనమైట్ కేసులోని 25 మంది ముద్దాయిలలో ఒకరు, రాజ్యసభలో నిండికేట్ సభ్యులైన విరేన్ జె. షా బెయిల్‌దరఖాస్తుపై తీర్పును ఢిల్లీ చీఫ్ మెట్రో పాలిటన్ మేజిస్ట్రేట్ వాయిదావేశారు.

బెయిల్ కోరుతూ విరేన్ షా న్యాయవాది వాదనను, బెయిల్ దరఖాస్తును వ్యతిరేకించిన సి. బి. ఐ. న్యాయవాది వాదనలు అనంతరం తన నిర్ణయాన్ని మేజిస్ట్రేట్ శ్రీ మహమ్మద్ షమీమ్ నవంబరు 11వరకు వాయిదావేశారు.

అరోగ్యకారణాలవల్ల బెయిల్ మంజూరు చేయవలసిందిగా శ్రీ విరేన్‌షా తన దరఖాస్తులో కోరారు.

ఈ కోర్టులో వినియోగించుకొనేందుకు కిరాండ్ యిచ్చివున్న పోలీసుల కోర్కెపై కలకత్తా, బొంబాయి, బరోడా, అహ్మదాబాద్ కోర్టులు సంజాయిచేసిన బెయిల్ పత్రాలను మొదలైన రికార్డులు తెప్పించాలని 1976 అక్టోబర్ 12 వ తేదీన జార్జి ఫెర్నాండెజ్ దాఖలు చేసిన దరఖాస్తుపై విచారణను పరో రెండు వారాలు వాయిదా వేయాలన్న ఫెర్నాండెజ్ న్యాయవాది శ్రీ కె. కె. బుర విజ్ఞప్తిని అంతకుముందు మేజిస్ట్రేట్ షమీమ్ అంగీకరించారు. ఫెర్నాండెజ్ దరఖాస్తు విచారణను వాయిదా వేయాలన్న సి. బి. ఐ. న్యాయవాది శ్రీ ఆర్. ఎస్. చెహాటా వ్యతిరేకించారు.

తన దరఖాస్తును హైకోర్టుకు పంపించాలన్న మరో ముద్దాయి పి. జి. కె. రెడ్డి దరఖాస్తును కోర్టు తిరస్కరించింది. దీనికి న్యూఢిల్లీ తమ దరఖాస్తులను జైలు సూపరింటెండెంట్ ద్వారా మాత్రమే పంపాలని మేజిస్ట్రేట్ చెప్పారు. తన కేసులో ముద్దాయి దరఖాస్తును వెంటనే కోర్టులకు పంపించాలని తిహార్ జైలు సూపరింటెండెంట్‌ను మేజిస్ట్రేట్ ఆదేశించారు.

ఈ కేసులోని మొత్తం 25 మంది ముద్దాయిలలో 22 మంది మీసా క్రింద అరెస్టు చేయబడ్డారు. ఒక ముద్దాయి సెలవుపై విడుదల చేయబడ్డారు. మరో యిద్దరు ముద్దాయిలు పరారీలో వున్నారు. వారిద్దరూ తన కేసులో అప్రూవర్‌లు.

సెవెన్‌హిల్స్ ఇంటర్‌నేషనల్ ఫిల్టర్ కింగ్స్

ఏండ్లతరబడి అంతర్జాతీయంగా విజయభేరిమ్రోగించింది

ఏడేళ్లలో లక్షలాది మందిని ముగ్ధుల్ని చేసిన ఆ దుని మీరా చవిచూడండి— సెవెన్‌హిల్స్ ఇంటర్‌నేషనల్ ఫిల్టర్‌కింగ్స్ పెగరెట్లలో.

ఇవి ఉన్నత శిఖరాలందుకొన్నవి—పరిపూర్ణమైనవి. రంగారు పన్నెకలిగి. పదునుచేసిన అత్యుత్తమ పొగాకులతో అత్యంత రుచికరంగా తయారుచేయబడినవి. వీటి ప్రత్యేకమైన సువాసనను ఆస్వాదించాలని అందరికీ అనిపిస్తూనే వుంటుంది.....

సెవెన్‌హిల్స్ ఇంటర్‌నేషనల్ ఫిల్టర్‌కింగ్స్, తిరుగులేని తృప్తినిస్తాయి... పోటీలేని సంతోషాన్ని కల్గిస్తాయి... ఎందుకంటే పొగాకు విషయం శ్రద్ధగా తెలిసిన నవభారత్ వారు వీటిని తయారు చేస్తున్నారు గనుక...



నవభారత్ టొబాకో కంపెనీ లిమిటెడ్

భారతీయ సిగరెట్లను విరివిగా విదేశాలలో అమ్మేవారిచే తయారి

STATUTORY WARNING: CIGARETTE SMOKING IS INJURIOUS TO HEALTH

ఆంధ్రప్రదేశ్‌లోని ముఖ్య పట్టణాలలోను, మద్రాసులోను లభిస్తున్నాయి.

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్: టి. వెంకటేశ్వరరావు. ఎడిటర్: ప. రాఘవాచారి.
ముద్రణ: విశాలాంధ్ర ప్రెస్, విజయవాడ 520004. R. No. 1138/57